

నెయ్యి కల్తీ వ్యవహారంలో రూ.350 కోట్ల అవినీతి.


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక





అలాంటి సైకోలకు సజ్జనారే కరెక్ట్.. ఎన్‌కౌంటర్లపై జగ్గారెడ్డి హాట్ కామెంట్స్


ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 345 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 31-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




## అమ్మ పుట్టినరోజునాడు రెండు జిరాఫీలను


# దత్తత తీసుకున్నా

## జంతు సంరక్షణకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలి

విశాఖపట్నం: ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు. తన తల్లి అంజనా దేవి జన్మదినం సందర్భంగా జూపార్క్‌లోని రెండు జిరాఫీలను ఏడాదిపాటు దత్తత తీసుకుంటున్నట్లు పవన్ ప్రకటించారు. రెండు జిరాఫీలకు ఏడాదిపాటు అయ్యే ఖర్చు మొత్తం భరించనున్నట్లు తెలిపారు. జంతు సంరక్షణకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జూ పార్కులో నూతనంగా నిర్మించిన ఎలుగుబంట్ల ఎన్‌క్లోజర్‌ను పవన్ ప్రారంభించారు. జూపార్కులోని నీటి ఏనుగులు, నల్ల ఎలుగుబంట్లు, పులులు, సింహాల ఎన్‌క్లోజర్ల వద్దకు వెళ్లి వాటికి ఆహారం అందించారు. వాటి పేర్లను జూ క్యురేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఏనుగులు, జిరాఫీల శాలలను పరిశీలించారు. కంబాలకొండ ఎకో పార్కులో నగరవనాన్ని ప్రారంభించారు. ఎకో పార్కులోని చెక్క వంతెనపై వాక్ చేశారు. అక్కడ పెరుగుతున్న మొక్కల వివరాలను అధికారులను అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

## ఆర్థిక సర్వేలో తెలుగు రాష్ట్రాల ప్రస్తావన..

- ఏపీలో ఏటా
- ద్రవ్యోల్బణం తగ్గుతూ వస్తోంది




- తెలంగాణలో సాగు యోగ్య భూ విస్తీర్ణం పెరిగినట్లు ఆర్థిక సర్వే

ఢిల్లీ: పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టిన ఆర్థికసర్వేలో తెలుగు రాష్ట్రాల్లోని అభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. ఏపీ, తెలంగాణకు చెందిన పలు విషయాలను పేర్కొంది. ఏపీలో ఏటా ద్రవ్యోల్బణం తగ్గుతూ వస్తోందని తెలిపింది.

# ఎన్నికల నేపథ్యంలోనే కేసీఆర్‌కు నోటీసులు: కవిత

### ఎన్నికలు జరుగుతున్నాయనే కేసీఆర్‌కు సిట్ నోటీసుల్చింది

- ఫోన్ ట్యాపింగ్ బాధాకరమన్న ఆమె.. సిట్ విచారణ సీరియస్‌గా జరగట్లేదు
- ఈ కేసులో విచారణ ఎక్కడో ఒక దగ్గర పూర్తికావాలి



ఎన్నికలు జరుగుతున్నాయనే కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ బాధాకరమన్న ఆమె.. సిట్ విచారణ సీరియస్‌గా జరగట్లేదని ఆక్షేపించారు. ఈ కేసులో విచారణ ఎక్కడో ఒక దగ్గర పూర్తికావాలని మిగతా..2లో

## జగన్‌కు అధికారం

# సూట్ కాలేదు

- 2027లో జగన్ పాదయాత్ర చేస్తుండడంపై షర్మిల స్పందన
- ఈ యాత్ర ప్రజల కోసం కాదు అధికారం కోసమేనన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్
- జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని హితవు
- అప్పటివరకు దేవుడు కరుణించడని వ్యాఖ్యలు



అమరావతి: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "జగన్‌కు అధికారం సూట్ కాలేదు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు ఆయన అసలు నైజం బయటపడిందని, మిగతా..2లో

## కేసీఆర్ కు నోటీసులు అందించిన సిట్.. నేడు విచారణ

- నంది నగర్ లోని నివాసంలో నోటీసులు అందించిన సిట్



- విచారణకు పీఎస్ కు రావాల్సిన అవసరం లేదన్న సిట్ అధికారులు

## మేడారంలో మొక్కులు చెల్లించుకున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువల్ ఓరం

### మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను సందర్శించిన కేంద్ర మంత్రులు

### గద్దెలపై నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్న ఓరం, కిషన్ రెడ్డి



గిరిజనుల మహా కుంభమేళా ఈ జాతర అని అభివర్ణించిన జువల్ ఓరం

రూ.890 కోట్లతో సమ్మక్క-సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు

## చిన్నారులను సామాజిక మాధ్యమాలకు

# దూరంగా ఉంచాల్సిందే

### తరచూ ఫేక్ పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు

- కులం, మతం, ప్రాంతం అంటూ విద్వేషం చిమ్మితే కఠిన చర్యలు
- మంత్రి లోకేశ్ నేతృత్వంలో మంత్రుల బృందం సమావేశం
- మలేసియాలో మై డిజిటల్ ఐడీ, పాస్‌పోర్ట్ వివరాలతో ఈ-కేవైసీ అనుసంధానం ద్వారా 16 సంవత్సరాల పైబడిన వారికి మాత్రమే సోషల్ మీడియా యాక్సెస్ ఉంది



అమరావతి: నిర్ణీత వయసుకు లోబడిన మైనర్లను సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచే విషయమై విధివిధానాలను రూపొందించాలని మంత్రి నారా లోకేశ్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. సామాజిక మాధ్యమ జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడంపై మంత్రి లోకేశ్ అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సమాచార, పౌరసంబంధాలశాఖ మిగతా..2లో




## కేసీఆర్‌ను టచ్ చేస్తే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేసినట్టే

- సిట్ నోటీసులపై హరీశ్ రావు ఫైర్
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కు సిట్ నోటీసులు
- సిట్ నోటీసులు రాజకీయ కక్ష సాధింపు చర్యేనని హరీశ్ రావు ఆగ్రహం
- సింగరేణి కుంభకోణం నుంచి దృష్టి మరల్చేందుకే ప్రభుత్వ కుట్ర అని విమర్శలు

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ మిగతా..2లో

# వైభవంగా మేడారం మహా జాతర..




## భారీ సంఖ్యలో పోటెత్తిన భక్తులు

ఘనంగా ప్రారంభమైన మేడారం మహాజాతర

ఆచారాల నడుమ ఆగమనం.. ఎదురేగిన భక్తజనం..

- దారిపొడవునా భక్తుల పొర్లుదండాలు..శివసత్తుల పూనకాలు
- జయజయధ్వానాలతో ఉప్పొంగిన భక్తిపారవశ్యం
- సారలమ్మతో పాటు గద్దెలకు చేరిన పగిడిద్దరాజు, గోవిందరాజు



మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర రెండో రోజు వైభవంగా జరుగుతోంది. ఇప్పటికే భక్తుల జయజయధ్వానాల నడుమ సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపైకి విచ్చేశారు. జాతర సందర్భంగా మేడారం భక్తులతో కిటకిటలాడుతోంది. జంపన్నవాగు పరిసరాలు జనసంద్రంగా మారాయి.



## ఆత్మవిశ్వాస భారత్‌కు ఈయూ ఒప్పందం నిదర్శనం

ఢిల్లీ: బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడారు. భారత్-యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం , "ఆశావహ, ఆత్మవిశ్వాస, మిగతా..2లో

# కేసీఆర్‌కు నోటీసులు.. ఇది విచారణ కాదు.. ప్రతీకారం

- కక్ష సాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్
- "సాధించిన తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్



హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. కక్ష సాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మిగతా..2లో

# యూజీసీ 2026 నిబంధనలపై సుప్రీంకోర్టు స్టే

ఢిల్లీ: ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహం కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తీసుకొచ్చిన 2026 నిబంధనల అమలుపై సుప్రీంకోర్టు ఇవాళ మధ్యంతర స్టే విధించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు 2012 నాటి పాత నిబంధనలే అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వానికి, యూజీసీకి నోటీసులు జారీ చేసింది. యూజీసీ కొత్త నిబంధనలు జనరల్ కేటగిరీ విద్యార్థుల పట్ల వివక్ష చూపించేలా ఉన్నాయని, వారికి ఫిర్యాదు చేసే యంత్రాంగాన్ని నిరాకరిస్తున్నాయని ఆరోపిస్తూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ చేపట్టిన సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. “మేము జోక్యం చేసుకోకపోతే, ఇది ప్రమాదకరమైన ప్రభావాన్ని చూపుతుంది. సమాజాన్ని విభజిస్తుంది, తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది“ అని ధర్మాసనం ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం ‘కుల ఆధారిత వివక్ష’ అనే పదాన్ని కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకే పరిమితం చేశారని పిటిషనర్లు ఆరోపించారు. దీనివల్ల జనరల్ కేటగిరీకి చెందిన వారికి ఎలాంటి వివక్ష ఎదురైనా ఫిర్యాదు చేసే అవకాశం లేకుండా పోతుందని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15(1), 21లను ఉల్లంఘించడమేనని వాదించారు. పిటిషనర్ల వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ‘సంపూర్ణ న్యాయం’ కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తమకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించి ఈ నిబంధనలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది. అనంతరం తదుపరి విచారణను మార్చి 19వ తేదీకి వాయిదా వేసింది.

# రాహుల్ గాంధీ, ఖర్గేలతో సమావేశమైన శశిథరూర్

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో ఆ పార్టీ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని మోదీని ప్రశంసిస్తూ శశిథరూర్ పలుమార్లు స్పందించారు. దీంతో, కాంగ్రెస్ తో ఆయన సంబంధాలు మరింత బలహీనపడ్డాయి. ఆయన బీజేపీలో చేరబోతున్నారనే ప్రచారం కూడా ఇటీవలి కాలంలో ఎక్కువైంది. మరోవైపు పార్టీ కీలక సమావేశాలకు కూడా థరూర్ వరుసగా గైర్హాజరు అవుతుండటంతో... ఈ ప్రచారానికి రెక్కలొచ్చినట్టయింది. ఈ క్రమంలో ఆసక్తకర పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలతో శశిథరూర్ భేటీ అయ్యారు. పార్లమెంటు ప్రాంగణంలో దాదాపు 30 నిమిషాల పాటు వీరి సమావేశం కొనసాగింది. డ్యామేజ్ కంట్రోల్ లో భాగంగా ఈ సమావేశం జరిగినట్టు తెలుస్తోంది. తనవైపు నుంచి వివరణ ఇచ్చేందుకు కాంగ్రెస్ హైకమాండ్ తో సమావేశానికి థరూర్ సమయం కోరినట్టు చెబుతున్నారు. ఈ క్రమంలోనే వీరి సమావేశం చోటుచేసుకుంది.

### మౌలిక సదుపాయాల్లో దూసుకెళుతున్న భారత్..

# ఆర్థిక సర్వే 2026లో కీలక విషయాలు

ఢిల్లీ: భారతదేశ వృద్ధి వ్యూహంలో మౌలిక సదుపాయాల రంగం కేంద్ర స్థానంలో ఉందని, ఈ రంగంలో ప్రభుత్వ మూలధన వ్యయం స్థిరంగా పెరుగుతోందని ఆర్థిక సర్వే 2025-26 స్పష్టం చేసింది. ఇవాళ విడుదల చేసిన ఈ సర్వే ప్రకారం, ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలిచింది. తక్కువ, మధ్య ఆదాయ ఆర్థిక వ్యవస్థలలో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రైవేట్ పెట్టుబడుల విషయంలో ప్రపంచ బ్యాంకు ర్యాంకింగ్స్‌లో భారత్ టాప్-5 దేశాల్లో ఒకటిగా నిలిచింది. పీఎం గతిశక్తి, జాతీయ లాజిస్టిక్స్ పాలసీ వంటివి ఈ వృద్ధికి దోహదపడ్డాయని సర్వే పేర్కొంది. దీనివల్ల లావాదేవీల ఖర్చులు, ప్రాజెక్టుల అమలులో రిస్కులు తగ్గాయి. ప్రభుత్వ మూలధన వ్యయం ఎఫ్‌వై18లో రూ. 2.63 లక్షల కోట్ల నుంచి ఎఫ్‌వై26 నాటికి రూ. 11.21 లక్షల కోట్లకు, అంటే దాదాపు 4.2 రెట్లు పెరిగింది. జాతీయ రహదారుల నెట్‌వర్క్ 2014లో 91,287 కిలోమీటర్ల నుంచి 2026 డిసెంబర్ నాటికి 1,46,572 కిలోమీటర్లకు విస్తరించింది. విమానయాన రంగంలో విమానాశ్రయాల సంఖ్య 2014లో 74 నుంచి 2025 నాటికి 164కు పెరిగింది. రైల్వే నెట్‌వర్క్‌లో 99.1 శాతం విద్యుదీకరణ పూర్తయింది. ‘మారిటైమ్ ఇండియా విజన్‘ వంటి పథకాలతో భారత పోర్టుల పనితీరు మెరుగుపడి, 7 పోర్టులు ప్రపంచ బ్యాంకు టాప్ 100 జాబితాలో స్థానం దక్కించుకున్నాయి. విద్యుత్ రంగంలోనూ భారీ విస్తరణ జరిగింది. మొత్తం స్థాపిత సామర్థ్యం 509.74 గిగావాట్లకు చేరగా, ఇందులో పునరుత్పాదక ఇంధన వాటా దాదాపు 49.83 శాతంగా ఉంది. గత దశాబ్ద కాలంలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యం మూడు రెట్లకు పైగా పెరిగి 253.96 గిగావాట్లకు చేరుకుందని సర్వే తెలిపింది. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది.

# కేసీఆర్ కు నోటీసులు అందించిన సిట్.. నేడు విచారణ

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు అందాయి. హైదరాబాద్ లోని నందినగర్ లో ఉన్న కేసీఆర్ నివాసానికి వెళ్లిన సిట్ అధికారులు నోటీసులు అందించారు. నేడు మధ్యాహ్నం 3 గంటలకు విచారణ జరుపుతామని నోటీసుల్లో సిట్ అధికారులు పేర్కొన్నారు. కేసీఆర్ వయసు దృష్ట్యా విచారణ కోసం పోలీస్ స్టేషన్ కు రావాల్సిన అవసరం లేదని సిట్ తెలిపింది. హైదరాబాద్ నగర పరిధిలోని ఏదైనా ప్రాంతం వివరాలను తెలిపితే... అక్కడకే వచ్చి విచారణ జరుపుతామని పేర్కొంది. ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్, హరీశ్ రావు, సంతోష్ కుమార్ లను సిట్ విచారించింది. మళ్లీ అవసరమైతే విచారణకు పిలుస్తామని వారికి తెలియజేసింది. ఇప్పుడు గులాబీ బాస్ ను విచారణకు పిలవడంతో ఆ పార్టీలో ఉత్కంఠ నెలకొంది. రాబోయే రోజుల్లో ఈ కేసులో మరెన్ని మలుపులు చోటుచేసుకుంటాయో అనే ఆసక్తి సర్వత్ర నెలకొంది.

### కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం..

# ప్రముఖ నేత సహా 15 మంది మృతి

ఢిల్లీ: కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. దేశ ఈశాన్య ప్రాంతంలోని నార్టే డి సెంటాండర్ ప్రావిన్స్‌లో ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ సటేనాకు చెందిన ఒక చిన్న విమానం బుధవారం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న ఇద్దరు సిబ్బంది, 13 మంది ప్రయాణికులతో సహా మొత్తం 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ప్రముఖ రాజకీయ నాయకుడు, మానవ హక్కుల కార్యకర్త డియోజెనెస్ క్వింటెరో కూడా ఉండటంతో దేశవ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎన్‌4709 రిజిస్ట్రేషన్ నంబర్ గల ఈ విమానం, స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:42 గంటలకు కుకుటా విమానాశ్రయం నుంచి ఒకానాకు బయలుదేరింది. 40 నిమిషాల ఈ ప్రయాణం ప్రారంభమైన కొద్దిసేపటికే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో విమానానికి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. అప్రమత్తమైన అధికారులు కురాసికా అనే మారుమూల గ్రామీణ ప్రాంతంలో విమానం కూలిపోయినట్లు గుర్తించారు. వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. విమానం ఉన్న ప్రదేశాన్ని గుర్తించిన తర్వాత అందులో ఎవరూ ప్రాణాలతో మిగిలిలేరని అధికారులు ధ్రువీకరించారని కొలంబియా రవాణా మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ విషాద ఘటనపై కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. “ఈ మరణాలు నన్ను తీవ్రంగా కలచివేశాయి. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను” అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం అధికారులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# ఆత్మవిశ్వాస భారత్‌కు ఈయూ ఒప్పందం నిదర్శనం

మొదటి పేజీ తరువాయి

“ఆశావహ, ఆత్మవిశ్వాస, ఆత్మనిర్భర్ భారత్” స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు. 21వ శతాబ్దపు ఈ త్రైమాసికంలో భారతదేశం ప్రపంచానికి ఒక ఆశాకిరణంగా, ఆకర్షణ కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. దేశ ఆర్థిక, ప్రజాస్వామ్య బలంపై ప్రపంచానికి పెరుగుతున్న విశ్వాసానికి ఇదే నిదర్శనమని తెలిపారు. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా భారతదేశానికి, ముఖ్యంగా యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. “భారత్, యూరప్ మధ్య ఈ చారిత్రాత్మక ఒప్పందం కుదిరినప్పుడు మన పారిశ్రామికవేత్తలు, తయారీదారులు కేవలం ఎక్కువ తగ్గింపు గురించే ఆలోచించకూడదు. ఇది నాణ్యతను చాటుకోవాల్సిన గొప్ప అవకాశం. ఇప్పుడు మార్కెట్ మన కోసం తెరుచుకుంది. అత్యుత్తమ నాణ్యతతో యూరప్‌లోని 27 దేశాల హృదయాలను మనం గెలుచుకోవాలి. ఇది దీర్ఘకాలంలో మనకు ఎంతో మేలు చేస్తుంది” అని ప్రధాని వివరించారు. ఈ ఒప్పందం ద్వారా భారత రైతులు, యువత, సేవల రంగంలోని నిపుణులకు ప్రపంచ మార్కెట్లలో గణనీయమైన అవకాశాలు లభిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

### వికసిత్ భారత్ లక్ష్య సాధనలో బడ్జెట్ సమావేశాలు కీలకం: ప్రధాని

2047 నాటికి ‘వికసిత్ భారత్’ సాధించాలనే సంకల్పంలో ఈ బడ్జెట్ సమావేశాలు ఒక ముఖ్యమైన అడుగు అని ప్రధాని పేర్కొన్నారు. ‘రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్’పై దేశం వేగంగా ముందుకు సాగుతోందని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారాలు చూపుతోందని తెలిపారు. తమ ప్రభుత్వ పనితీరు “సంస్కరణ, పనితీరు, పరివర్తన” అనే సూత్రంపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. బిల్లులను అడ్డుకోవడం కాకుండా, మనసు పెట్టి దృఢ నిశ్చయంతో విస్తృతంగా చర్చించాలని, చిట్టచివరి వ్యక్తి వరకు లబ్ధి చేకూరేలా చూస్తామని హామీ ఇచ్చారు.

### వరుసగా 9వ బడ్జెట్.. నిర్మలా సీతారామన్‌పై మోదీ ప్రశంసలు

అలాగే, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టడం దేశ పార్లమెంటరీ చరిత్రలో ఒక గర్వకారణమైన క్షణమని అభివర్ణించారు. అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్‌లో చేసిన ప్రసంగం 140 కోట్ల మంది భారతీయుల ఆత్మవిశ్వాసానికి, ఆకాంక్షలకు ప్రతిబింబించిందని కొనియాడారు. దేశాభివృద్ధిని వేగవంతం చేసేందుకు ఎంపీలందరూ నిర్మాణాత్మక చర్చల్లో పాల్గొనాలని ప్రధాని కోరారు.

### వైభవంగా మేడారం మహా జాతర..

# భారీ సంఖ్యలో పోటెత్తిన భక్తులు

మేడారం: కోట్లాది భక్తుల కొంగుబంగారం.. కోరిన కోర్కెలు తీర్చే వన దేవతలు..సబ్బండ జనాల ఆరాధ్యదైవాలు..సమ్మక్కసారలమ్మల మహాజాతర అంగరంగవైభవంగా ప్రారంభమైంది. అశేష భక్తజన సందోహం నడుమ ములుగు జిల్లా మేడారంలో జయజయధ్వానాల భక్తినినాద హోరులో ఆధ్మాత్మిక ఘనసంరంభం మొదలైంది. సారలమ్మ ఆగమనం క్షణక్షణం అత్యంత ఉద్విగ్నభరితంగా సాగింది. భక్తుల పొర్లుదండాలు..శివసత్తుల పూనకాలు..కొమ్ము, బూర, డోలు వాయిద్యాల మధ్య సారలమ్మ తల్లి గద్దెను చేరడంతో భక్తజనం పులకించిపోయారు. కన్నెపల్లిలోని సారలమ్మ గుడి వద్ద ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం పూజారులు సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడి నుంచి మొంటె (వెదురు బుట్ట)లో అమ్మవారి ప్రతిరూపమైన పసుపు, కుంకుమలు తీసుకుని మేడారానికి బయలుదేరారు. జంపన్నవాగులో నీటితో కాళ్లు కడుక్కుని అక్కడి నుంచి సమ్మక్క గుడికి చేరుకున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న పగిడిద్దరాజు, గోవిందరాజులతో కలిసి పూజారులు ముగ్గురి రూపాలను రాత్రి మేడారం గద్దెలపై చేర్చారు. కన్నెపల్లి నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలోని మేడారం గద్దెల వద్దకు సారలమ్మ వస్తున్న వేడుకను చూసేందుకు లక్షలాది మంది భక్తులు పోటీపడ్డారు. కోరిన కోరికలు నెరవేర్చే వనదేవత సారలమ్మ మేడారం గద్దెపై కొలువుదీరారు. పగిడిద్దరాజు, గోవిందరాజులు సారలమ్మతోనే గద్దెలపైకి చేరారు. జాతర తొలిరోజు ఆచారాల ప్రకారం కన్నెపల్లి నుంచి సారలమ్మ దేవత గద్దెపైకి రాకతో మహాజాతర అంకురార్పణ జరిగింది.

ఆచారాల నడుమ ఆగమనం.. ఎదురేగిన భక్తజనం..

ఆదివాసీ ఆచార సంప్రదాయాల ప్రకారం సారలమ్మ యేతేంచగా... అడుగడుగునా అశేషంగా తరలివచ్చిన భక్తజనం ఎదురేగారు. ఉదయం 11:00 నుంచి 12:00 గంటల మధ్య సమ్మక్క, సారలమ్మ పూజారులు గద్దెల వద్దకు చేరుకుని పుట్టమన్నుతో గద్దెలను అలికి శుద్ధి చేశారు. గొట్టు గోత్రాల ప్రకారం, ఆదివాసీ సంప్రదాయ పద్ధతుల్లో పీఠ ముగ్గులు వేసి అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చీర సారెలను సమర్పించి ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 5.45 గంటల సమయంలో సోలం వెంకటేశ్వర్లు పట్టిన హనుమాన్ జెండా నీడలో కన్నెపల్లి వెన్నెలమ్మగా పేరున్న సారలమ్మ మేడారంలోని సమ్మక్క గుడికి బయలుదేరారు. అప్పటికే అక్కడికి చేరుకున్న గోవిందరాజు, పగిడిద్దరాజులు సారలమ్మతో కలిసి గుడికి వెళ్లారు. సారలమ్మ పూజారులు గుడిలో సారలమ్మ పీఠం పసుపు కుంకుమలతో అలంకరించి పూజలు నిర్వహించారు. సమ్మక్క పూజారులు కూడా కట్టడి పూజలు చేశారు. అనంతరం మాఘ శుద్ధ పౌర్ణమి వెన్నెలలో సమ్మక్క అమ్మవారు, పగిడిద్దరాజులకు ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం కల్యాణ మహోత్సవం నిర్వహించారు. తదనంతరం తల్లి అనుమతి తీసుకున్న సారలమ్మతో పాటు గద్దెలకు చేరిన గోవిందరాజు, పగిడిద్దరాజులను పూజారులు గద్దెలపై ప్రతిష్టించారు. ఈ సమయంలో దేవాదాయశాఖ అధికారులు పూజా కార్యక్రమాల సమయంలో విద్యుత్ దీపాలను ఆర్పివేయడంతో పూజారులు పూజా, ప్రతిష్ట క్రతువును పూర్తి చేశారు.

వరంబట్టిన మహిళలు.. కన్నెపల్లి నుంచి హనుమంతుడి రక్షా కవచం (నీడ)లో సారలమ్మ దేవత బయలుదేరి, రాత్రి మేడారం గద్దెలకు చేరుకున్నారు. కాగా సారలమ్మ గద్దె పైకి వస్తున్న సమయంలో ఎదురెల్లి వరం పడితే సంతానభాగ్యం కలుగుతుందని, కోర్కెలు నెరవేరతాయని మహిళల నమ్మకం. ఈ సందర్భంగా సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య అమ్మవారి ప్రతిమను మొంటెలో తీసుకొస్తుండగా ఆలయం మెట్ల నుంచి వంద మీటర్ల పొడవునా భక్తులు కింద పడుకుని వరం పట్టారు. కాగా, సారలమ్మను తీసుకొస్తున్న పూజారులు వీరిపై దాటివెళ్లారు. సారలమ్మ గద్దెలకు రాకను సూచిస్తూ ఆదివాసీ పూజారులు కొమ్ముబూరలు ఊదారు. ప్రత్యేక డోలు వాయి ద్యాలు, శివసత్తుల పూనకాలు, హిజ్రాల శివాలుతో కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయం భక్తిభావంతో ఉప్పొంగింది. కాగా ప్రభుత్వం తరఫున రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ధనసరి సీతక్క, ములుగు కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

నృత్యం చేసిన మంత్రులు.. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ధనసరి సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కన్నెపల్లి నుంచి మేడారం గద్దెల వరకు ఆద్యంతం ఊరేగింపులో పాల్గొన్నారు. మేడారం గద్దెల వద్ద మంత్రులు, అధికారులు కలిసి నృత్యం చేశారు. కాగా, రాత్రి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అమ్మ వారిని దర్శించుకున్నారు.

# ఆర్థిక సర్వేలో తెలుగు రాష్ట్రాల ప్రస్తావన..

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో సాగు యోగ్య భూ విస్తీర్ణం పెరిగినట్లు ఆర్థిక సర్వే వెల్లడించింది. మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల సాగు విస్తీర్ణం మెరుగుపడినట్లు పేర్కొంది.

ఏపీలో ఇలా.. ఏపీలో ద్రవ్యోల్బణం 2022-23లో 7.57 శాతం ఉంటే.. 2025-26 నాటికి 1.39 శాతానికి తగ్గిందని ఆర్థిక సర్వే వెల్లడించింది. తెలంగాణలో 8.61 శాతం నుంచి 0.20 శాతానికి దిగిందని పేర్కొంది. తెలుగు రాష్ట్రాల్లో జాతీయ సగటు ద్రవ్యోల్బణం 1.72 శాతం కంటే.. తక్కువగా నమోదైందని తెలిపింది. అకాల వర్షాలు, ప్రకృతి ప్రకోపాల కారణంగా వ్యవసాయ దిగుబడి తగ్గుతోందని పేర్కొంది. కొత్త నగరాల విస్తరణ, అభివృద్ధి వ్యవహారాల్లో ఏపీ రాజధాని అమరావతి గురించి ప్రస్తావించింది. అమరావతి హరిత నగర నిర్మాణాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. నగర నిర్మాణంలో అరుదైన అవకాశాలు అమరావతికి లభించాయని తెలిపింది. వాణిజ్య సంస్కరణల కార్యాచరణలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని.. దీని కారణంగా రాష్ట్రంలో వ్యాపార వాతావరణం మెరుగుపడుతోందని తెలిపింది. సింగిల్ విండో ద్వారా పారిశ్రామిక అనుమతులు మంజూరు చేయడాన్ని ఈ సందర్భంగా ఆర్థిక సర్వే పేర్కొంది. రాష్ట్రంలో 6,900 గ్రామాల్లో 81 లక్షల భూకమతాల రీ సర్వే, 86 వేల సరిహద్దు వివాదాలు పరిష్కారం అయ్యాయని తెలిపింది. ఏపీలో ప్రపంచ స్థాయి బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. పంజాబ్, ఏపీ, గుజరాత్‌కు విదేశీ విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని సర్వే వెల్లడించింది. దేశంలో జీవనయోగ్య నగరాల్లో టాప్ 10లో విజయవాడ, తిరుపతి నిలిచాయి.

తెలంగాణలో.. తెలంగాణలో సాగు యోగ్య భూ విస్తీర్ణం 2014-23 మధ్య 1.31 కోట్ల ఎకరాలు ఉందని.. అది 2.21 కోట్లకు పెరిగినట్లు ఆర్థిక సర్వే వెల్లడించింది. తయారీ రంగంలో తెలంగాణ 5 శాతం వాటా నమోదు చేసినట్లు పేర్కొంది. ఏఐ స్టార్టప్‌ల్లో తెలంగాణ వాటా 7 శాతం కాగా.. 30 శాతంతో కర్ణాటక అగ్రస్థానంలో నిలిచింది. ఐటీ, ఫైనాన్స్, ప్రొఫెషనల్ సర్వీసుల్లో కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల వాటా 40 శాతంగా ఉంది. భూభారతి పోర్టల్ ద్వారా.. రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల విభాగాలను తెలంగాణ ఏకీకృతం చేసినట్లు తెలిపింది. అత్యధిక పట్టణ జనాభాలో ముంబయి, దిల్లీ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ ఉన్నట్లు ఆర్థిక సర్వే వెల్లడించింది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ నాలుగో స్థానం, విజయవాడ 10వ స్థానంలో నిలిచాయి. 2035 నాటికి హైదరాబాద్ జీడీపీ 201.4 బిలియన్ డాలర్లు, విజయవాడ 21.3 బిలియన్ డాలర్ల స్థాయికి పెరిగే అవకాశం ఉందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. మున్సిపల్ బాండ్స్ జారీలో భాగ్యనగరం అగ్రస్థానంలో నిలిచింది.

# కేసీఆర్‌ను టచ్ చేస్తే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేసినట్టే

మొదటి పేజీ తరువాయి

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యేనని, ఈ కుతంత్రాలను తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. కేసీఆర్ తెలంగాణ జాతి పిత అని, కోట్లాది మంది ప్రజల ఆరాధ్య దైవమని, అలాంటి నాయకుడిపై బురద చల్లాలని చూడటం సూర్యుడిపై ఉమ్మి వేయడమేనని వ్యాఖ్యానించారు. పాలనలో తమ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ముఖ్యంగా సింగరేణి బొగ్గు కుంభకోణం మరకల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సిట్ పేరుతో నోటీసుల డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న చిల్లర, చౌకబారు రాజకీయాలకు పరాకాష్ఠ అని దుయ్యబట్టారు. ఇలాంటి రాజకీయ వేధింపులతో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూడటం రేవంత్ రెడ్డి రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్ద కాలంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్ అని హరీశ్ రావు కొనియాడారు. కేసీఆర్ చరిత్రను సృష్టిస్తే, ఆ చరిత్రను మలినం చేసేందుకు రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. అధికారం శాశ్వతం కాదని, అహంకారం అంతకంటే కాదని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ సమాజం మొత్తం కేసీఆర్ వెంటే ఉందని, ప్రభుత్వ రాజకీయ వేధింపులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హరీశ్ రావు హెచ్చరించారు.

# జగన్‌కు అధికారం సూట్ కాలేదు: షర్మిల

అధికారం చేతిలో ఉన్నప్పుడు ఆయన అసలు నైజం బయటపడిందని, ఆయన తన స్వభావం మార్చుకోవాలని హితవు పలికారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 2027లో జగన్ చేపట్టనున్న పాదయాత్రపై ఆమె తీవ్రంగా స్పందించారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. “ఒక మనిషి నిజమైన నైజం తెలియాలంటే అతడికి అధికారం ఇచ్చి చూడాలని అబ్రహం లింకన్ అన్నారు. మనం జగన్‌కు అధికారం ఇచ్చి చూశాం. అతడి పనితీరు ఎలా ఉందో గమనించాం. జగన్‌కు అధికారం సూట్ కాలేదని అర్థమైంది“ అని షర్మిల అన్నారు. జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని, అప్పటివరకు దేవుడు కరుణించడని, ప్రజలు కూడా ఆదరించరని ఆమె వ్యాఖ్యానించారు. 2027 జూలైలో చేపట్టే పాదయాత్ర గురించి ఇప్పుడే ఎందుకు ప్రకటించాలని షర్మిల ప్రశ్నించారు. “ఆ యాత్ర కేవలం అధికారం కోసమే తప్ప ప్రజల కోసం కాదు. మేం ఇప్పుడు ఉపాధి హామీ కూలీల కోసం యాత్ర చేస్తున్నాం. జగన్ ఎవరి కోసం, ఏ ప్రయోజనం కోసం యాత్ర చేస్తున్నారో చెప్పాలి“ అని నిలదీశారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ ప్రజలకు చేసిందేమిటని షర్మిల ప్రశ్నించారు. “మద్యపాన నిషేధం హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నకిలీ మద్యంతో ఏరులై పారించి వేల కోట్లు సంపాదించారు. వేల ఏళ్ల నాటి రుషికొండను బోడిగుండు చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజల మధ్యకు ఎప్పుడైనా వచ్చారా? కనీసం సొంత పార్టీ నాయకులకైనా అపాయింట్‌మెంట్ ఇచ్చారా? కేవలం ఎన్నికలకు ముందు ‘సిద్ధం‘ సభల పేరుతో హడావుడి చేశారు“ అని తీవ్రంగా విమర్శించారు. వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞం ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని, ఇచ్చిన హామీలను ఎందుకు పట్టించుకోలేదని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ మళ్లీ గెలవాలంటే ఆయన తన ప్రవర్తన, నైజం మార్చుకోవడమే ఏకైక మార్గమని షర్మిల స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో హైడ్రా కొరడా

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో అగ్నిమాపక భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఉక్కుపాదం మోపింది. ఇటీవల నాంపల్లిలో జరిగిన ఘోర అగ్నిప్రమాదం నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేసిన అధికారులు.. జూబ్లీహిల్స్‌లోని ప్రముఖ వస్త్ర దుకాణం ‘నీరూస్‘ తో పాటు నాంపల్లిలోని మరో ఫర్నిచర్ షోరూంను సీజ్ చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఫైర్, విద్యుత్ శాఖల అధికారులు సంయుక్తంగా ఈ తనిఖీలు చేపట్టారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లోని నీరూస్ షోరూంలో తనిఖీ చేయగా తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడ్డాయి. మూడు సెల్లార్లు, నాలుగు అంతస్తులతో పాటు, అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన రూఫ్ షెడ్‌లో కూడా భారీగా వస్త్రాలను నిల్వ ఉంచడాన్ని అధికారులు గుర్తించారు. ఫైర్ సేఫ్టీ ఎన్వోసీ లేకపోవడం, మంటలను ఆర్పే పరికరాలు సరిగా లేకపోవడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనం పై అంతస్తులను గోదాముగా, వస్త్రాల తయారీ కేంద్రంగా మార్చడంపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. వెంటనే షోరూంను సీజ్ చేయాలని ఆదేశించారు. అనంతరం అధికారులు నాంపల్లి స్టేషన్ రోడ్డులోని రహీమ్, మన్నన్ ఎస్టేట్స్ స్టాండర్డ్ ఫర్నిచర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఇటీవల ఐదుగురి మృతికి కారణమైన ప్రమాదం జరిగిన రోడ్డులోనే ఉన్నప్పటికీ ఈ షోరూంలో ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకపోవడాన్ని కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. ఆరు అంతస్తుల భవనంలో మెట్ల మార్గాన్ని కూడా మూసివేసి ఫర్నిచర్ నిల్వ ఉంచడం, కనీసం ఫైర్ ఎక్స్టింగ్విషర్లు కూడా లేకపోవడంతో ఈ షోరూంను కూడా సీజ్ చేయాలని ఆదేశించారు. ఈ రెండు షోరూంల వద్ద ‘ఫైర్ అన్ సేఫ్‘ బోర్డులను ఏర్పాటు చేసి, హైడ్రా ఫెన్సింగ్ వేశారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. నగరంలో ఎక్కడైనా ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఉల్లంఘిస్తే, తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రజలను కోరారు. హైడ్రా కంట్రోల్ రూమ్ నంబర్ 9000113667 లేదా తన వాట్సాప్ నంబర్ 7207923085కు ఫొటోలు, వీడియోలతో సహా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

### మేడారంలో కేంద్రమంత్రుల పూజలు..

# రాష్ట్ర మంత్రుల వినతి ఇదే..

మేడారం: మేడారం మహాజాతరలో నేడు కీలక ఘట్టం చోటు చేసుకోనుంది. సమక్క నేడు వనం నుండి జనం మధ్యకు రానుంది. తల్లి రాక సందర్భంగా నిర్వహించే పూజా కార్యక్రమాలు మరికొద్దిసేపట్లో ప్రారంభం కానున్నాయి. మరోవైపు.. మేడారానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కేంద్రమంత్రులు కూడా మేడారం జాతరలో పాల్గొన్నారు. మేడారం మహా జాతరలో కేంద్ర మంత్రులు జుయల్ ఓరమ్, కిషన్ రెడ్డి, బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సారలమ్మని దర్శించుకుని నిలువెత్తు బంగారం సమర్పించారు. మరోవైపు.. రాష్ట్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు పొంగులేటి, సీతక్క, లక్ష్మణ్ కూడా మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర మంత్రులు జుయల్ ఓరమ్, కిషన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు వినతిపత్రం సమర్పించారు. ఇదిలాఉండగా.. మేడారం జాతరలో అతి ముఖ్యమైన ఘట్టం ఈరోజు ఆవిష్కృతం కానుంది.. చిలకలగుట్ట నుంచి సమ్మక్కను గద్దెలపైకి తీసుకొచ్చి ప్రతిష్టిస్తారు. ఆదివాసీ ఆచార సాంప్రదాయాల ప్రకారం చిలకలగుట్టపై పూజలు నిర్వహించి అక్కడినుండి గద్దెల పైకి తీసుకొచ్చి ప్రతిష్టిస్తారు. సారలమ్మను కాక వంశీయుల చేతుల మీదుగా తీసుకురాగా.. సమ్మక్కను సిద్దబోయిన వంశీయుల చేతుల మీదుగా గద్దెల పైకి తీసుకొస్తారని తెలిసిందే. ఈ కార్యక్రమంలో చందా వంశీయులు, ఐదు వంశస్తులు, మేడారం గ్రామస్తులతో పాటు ఆదివాసీలు అంతా పాల్గొని డోలి వాయిద్యాలు, ఆదివాసి ఆచార సంప్రదాయాలతో సమ్మక్కను ఉత్సాహంగా, ఊరేగింపుగా తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టిస్తారు. సమ్మక్క రాక సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ 10 రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపి అధికారిక లాంచనాలతో స్వాగతం పలకడం ఇక్కడ ఆనవాయితీ. జిల్లా కలెక్టర్ ఎదురెల్లి సమ్మక్క పూజారులకు పట్టు వస్త్రాలు సమర్పించి వారికి స్వాగతం పలుకుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా డిప్యూటీ సీఎం భట్టి మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ పూజారులకు స్వాగతం పలుకుతారు. సమ్మక్క ఆగమనం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. స్థానిక మంత్రి సీతక్క అన్నీ తానై జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# కేసీఆర్‌కు నోటీసులు.. ఇది విచారణ కాదు.. ప్రతీకారం

మొదటి పేజీ తరువాయి

కక్ష సాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇది విచారణ కాదని, ప్రతీకారమని, రాజకీయ దురుద్దేశమని విమర్శించారు. సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఈ మేరకు ‘ఎక్స్’లో పోస్టు పెట్టారు. “సాధించిన తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్. వివిధ పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ.

# ఎన్నికల నేపథ్యంలోనే కేసీఆర్‌కు నోటీసులు: కవిత

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు జరుగుతున్నాయనే కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ బాధాకరమన్న ఆమె.. సిట్ విచారణ సీరియస్‌గా జరగట్లేదని ఆక్షేపించారు. ఈ కేసులో విచారణ ఎక్కడో ఒక దగ్గర పూర్తికావాలని పేర్కొన్నారు. విచారణను పూర్తి చేసే ఉద్దేశం ఉందా లేదా అనేది ఎవరికీ అర్థం కావడంలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ నేరస్థులకు శిక్షపడాల్సిందేనని స్పష్టం చేశారు.

### మేడారంలో మొక్కులు చెల్లించుకున్న

# కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువల్ ఓరం

మొదటి పేజీ తరువాయి

కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద వారికి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సాదర స్వాగతం పలికారు. గిరిజన డప్పు వాయిద్యాల మధ్య ఆలయంలోకి ప్రవేశించిన కేంద్ర మంత్రులు, గద్దెలపై ‘నిలువెత్తు బంగారం‘ సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం జువల్ ఓరం మీడియాతో మాట్లాడుతూ, సమ్మక్క - సారలమ్మ జాతర గిరిజనుల మహా కుంభమేళా అని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు, 20 ఏళ్ల తర్వాత మళ్లీ ఇక్కడికి రావడం సంతోషంగా ఉందన్నారు. గిరిజన సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందని, పీఎం జన్‌మన్ పథకం కింద రూ. 24,000 కోట్లు, తెలంగాణకు 23 ఏకలవ్య పాఠశాలలు కేటాయించినట్లు తెలిపారు.

# చిన్నారులను సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచాల్సిందే

మొదటి పేజీ తరువాయి

బలోపేతం చేయడంపై మంత్రి లోకేశ్ అధ్యక్షతన సచివాలయంలో బుధవారం మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, హోం మంత్రి అనిత, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, అధికారులు పాల్గొన్నారు. లోకేశ్ మాట్లాడుతూ... చిన్నారులకు సంబంధించి సామాజిక మాధ్యమాల వాడకాన్ని నిషేధం విధించే అంశంపై సింగపూర్, ఆస్ట్రేలియా, మలేసియా, ఫ్రాన్స్‌లలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ... మలేసియాలో మై డిజిటల్ ఐడీ, పాస్‌పోర్ట్ వివరాలతో ఈ-కేవైసీ అనుసంధానం ద్వారా 16 సంవత్సరాల పైబడిన వారికి మాత్రమే సోషల్ మీడియా యాక్సెస్ ఉందని తెలిపారు.

# నెయ్యి కల్తీ వ్యవహారంలో రూ.350 కోట్ల అవినీతి.

తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంలో రూ. 350 కోట్లు అవినీతి జరిగిందని టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆరోపించారు.లడ్డూ కల్తీ వ్యవహారంపై కోర్టు సిట్ నివేదిక సమర్పించిన నేపథ్యంలో వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కల్తీ నెయ్యిపై సీబీఐ ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. పాత్రధారుల కంటే సూత్రధారులు బయటకు రావాలని కూన రవికుమార్ డిమాండ్ చేశారు.

### అలాంటి సైకోలకు సజ్జనారే కరెక్ట్..

# ఎన్‌కౌంటర్లపై జగ్గారెడ్డి హాట్ కామెంట్స్

కొన్ని ప్రత్యేక నేరాల్లో బాధితులు పోలీసుస్టేషన్?కు వెళ్లి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకుండానే వారి ఇంటికే వెళ్లి కేసు నమోదు చేయాలని పోలీసులు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.బాధితుల ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు లాంటి నిర్ణయాలు మంచివని చెప్పారు. కొంత మంది సైకోగాళ్లు మహిళలలను ట్రాప్ చేసి వారి మహిళలు, యువతులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అలాంటి వారికి సజ్జనార్ కరెక్ట్ అన్నారు. ఇవాళ గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి... సమాజంలో ఎన్ కౌంటర్ వంటి భయం కూడా ఉండాలన్నారు.వైఎస్సార్ హయంలో వరంగల్‌లో ఓ అమ్మాయిని వేధించినందుకు ఓ ఎన్ కౌంటర్ చేశారు. బీఆర్ఎస్ హయంలో మరో ఎన్ కౌంటర్ జరిగింది. ఎన్ కౌంటర్లను రాజ్యాంగ పరంగా సమర్థించలేం. కానీ ఆడబిల్ల తండ్రిగా, కుటుంబాలు కలిగిన వారు సమర్థిస్తారని ఇది వారి వారి వ్యక్తిగత అభిప్రాయం అన్నారు. బాధిత మహిళలు, యువతులకు భరోసా ఇచ్చేలా పోలీసుల చర్య ఉండాలన్నారు.

అఖండ భూమి

శనివారం 31-01-2026

# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్,ఐ.పీ.ఎస్

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే) ఏర్పాటు....

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు"పోలీస్ సంక్షేమ దివస్"(గ్రీవెన్స్ డే)"ను నేడు..



**నందికొట్కూరు జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్,ఐ.పీ.ఎస్ నిర్వహించారు. నంద్యాల జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న సుమారు 10 మంది పోలీస్ సిబ్బంది, హోంగార్డ్స్ వారి యొక్క సమస్యల గురించి ఎస్పీకి తెలియచేసినారు.సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి,వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకున్న నంద్యాల జిల్లా ఎస్పీ వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులను నంద్యాల ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా నంద్యాల ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ,పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నామన్నారు.విధులలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేసినారు.

# గ్రూప్ 2లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వలసంపేట అనే దార గంగవరం గ్రామ నివాసి

పవన్ కుమార్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల వలసంపేట అనే దార గంగవరం గ్రామ నివాసి గొర్లి పవన్ కుమార్ ఇటీవలే గ్రూప్ టు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అటవీ శాఖలో ఫారెస్ట్ ఆఫీసర్ గా అమరావతి లో ఉద్యోగం పొందారు పవన్ కుమార్ నాతవరం ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఇంటర్మీడియట్ తుని గాయత్రి స్కూల్లో చదువుకొని డిగ్రీ శ్రీ ప్రకాష్ లో చదువుకొని ఎమ్మెస్సీ ఆంధ్ర యూనివర్సిటీ లో విద్యను అభ్యసించారు పవన్ కుమార్ అతి పేద వ్యవసాయ కుటుంబంలో జన్మించి విద్య పరమానంగా పెట్టుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవడం తన కుటుంబ సభ్యులైన వారి పెదనాన్న సత్యనారాయణ పోస్టల్ బిపిఎం వారి పెద్దమ్మ నారాయణమ్మ వారి తల్లిదండ్రులు అర్జున తల్లి లక్ష్మి కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు మండలంలో గల నాయకులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పవన్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

సిఐటీయు నాయకులు ఈర్లి చిరంజీవి




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగు సమ్మెను విజయవంతం చేయాలని నాతవరం మండలంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ తో కలిసి సిఐటీయు నాయకులు చిరంజీవి కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్సును రద్దు చేయాలని పని గంటల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని కనీస వేతనం చట్టం అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్లు నీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటుపరం కాకుండా చూడాలని ఆయన అన్నారు ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులంతా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గండి పోసిమ్మ ఆలయ పవిత్రతకు రక్షణ

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం త్వరలో దర్శనాల పునరుద్ధరణ



**రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పోలవరం బ్యాక్?వాటర్ ప్రభావంతో గత ఆరు నెలలుగా నీట మునిగిన గండి పోసమ్మ ఆలయం పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు ఇకపై పూర్తిస్థాయి చెక్ పెట్టనున్నట్లు ఆలయ చైర్మన్ మలుగుల శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయ పవిత్రతను కాపాడటం, భక్తుల విశ్వాసాన్ని పరిరక్షించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఆలయం నీట మునిగిన పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు బాధ్యతారహితులు ఆలయ పరిసరాలను అనైతిక కార్యకలాపాలకు వేదికగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు ఆలయ ఖ్యాతికి భంగం కలిగించడమే కాకుండా, భక్తుల మనోభావాలను గాయపరుస్తాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, మరో రెండు నుంచి మూడు వారాల్లో ఆలయ తలుపులు తెరిచి భక్తులకు దర్శనాలు పునరుద్ధరించేందుకు అవసరమైన ఏర్పాట్లు వేగవంతంగా చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని కఠిన చర్యలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా ఆలయ పరిసరాల్లో మద్యం అమ్మకాలు, వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించనున్నట్లు ప్రకటించారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గండి పోసిమ్మ ఆలయం మండల స్థాయిలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా విశేష ఖ్యాతి గాంచిన పవిత్ర క్షేత్రమని గుర్తు చేశారు. ఆలయ ప్రతిష్ఠకు మచ్చ తెచ్చేలా ఎవరైనా అనైతిక కార్యకలాపాలకు పాల్పడితే వారి పట్ల ఎలాంటి ఉపేక్ష ఉండదని, వెంటనే చర్యలు తీసుకుంటామని ఆలయ చైర్మన్ మలుగుల శ్రీనివాస్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. భక్తులు నిశ్చింతగా దర్శనాలు చేసుకునేలా ఆలయ పరిసరాలను సురక్షితంగా మార్చడమే తమ ధ్యేయమని తెలిపారు.

## జాతిపిత,మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరణ కోసం ప్రతిజ్ఞ..

సి.పి.ఎం.మండల కన్వీనర్,పి.పక్కిరి సాహెబ్ ఆధ్వర్యంలో...



**నందికొట్కూరు జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** జాతిపిత,మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో పగిడ్యాల మండలంలోని కొత్తముచ్చుమర్రి గ్రామంలోఉపాధి కూలీలతో మహాత్మాగాంధీకి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పాత చట్టం పునరుద్ధీకరణ కోసం ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సి.పి.ఎం మండల కన్వీనర్ పీ.పక్కిరిసాహెబ్ మాట్లాడుతూ కేంద్రంలోని బి.జె.పి ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసేలా వి.జి.రాంజీ పథకాన్ని తీసుకురావడం గ్రామీణ పేదలపై దాడి చేయడమే అన్నారు.పాత చట్టం తక్కువగా వ్యవసాయ కార్మికులు కౌలు,పేద రైతులు,ఇతర గ్రామీణ పేదలకు మేలు చేసిందన్నారు. పాత చట్టంలో కల్పించాల్సిన వంద రోజుల పని అమలు కాని పరిస్థితుల్లో కొత్త చట్టంలో 125 రోజులకు పెంచామని చెప్పడం వంచించడమే అన్నారు.ఒకవేళ పని దినాలు పెంచాలని నిర్ణయమే అయితే పాత చట్టంలోని దాని సవరించవచ్చున్నారు.కేంద్రం నిధుల వాటా 90 నుంచి 60 శాతానికి తగ్గించడం మోసం చేయడం అవుతుందన్నారు. రాష్ట్రాలపై అదనపు భారం ద్వారా పథకం నిర్వహణపై నీలినీడలో కమ్మ కుటుంబాలు ఇలాంటి తరుణంలో పాత చట్టం పరిరక్షణకు గ్రామీణ పేదలు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జి.సుంకన్న,కె.నాగన్న,పి.ప్రభుదాసు, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## వెదురుపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం

ముఖ్యఅతిథి స్పీకర్ అయ్యన్న



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల వెదురుపల్లి గ్రామంలో ఒక్కరోజు ముందు శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల ఆయన పాత్రుడు విచ్చేయుచున్నందున నాతవరం మండలంలో గల తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ కోరారు అలాగే 10 గంటలకు నాతవరం గ్రామంలో ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన భవనం ప్రారంభోత్సవం అనంతరం నాతవరం నుండి తాండవ రహదారికి శంకుస్థాపన కార్యక్రమంలో కూటమి నాయకులందరూ పాల్గొని ఆయన తెలిపారు

# పరిశ్రమలకు అన్ని రకాల అనుమతులు ఆలస్యం లేకుండా మంజూరు చేయాలి: ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్

**అనంతపురం, ( ఏబీ నెట్వర్క్ )జనవరి 30 :** జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహానికి ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు అనుమతుల మంజూరుకు సత్వర చర్యలు తీసుకోవాలని, పరిశ్రమల ఏర్పాటుతో స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి. విష్ణు చరణ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 66వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్టిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ ) సమావేశాన్ని ఇంచార్జి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని, లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. 2025 నవంబర్ లో జరిగిన భాగస్వామ్య సదస్సులోని ఇందన, పర్యాటక, ఆహార సంభందిత విభాగాలలో జిల్లాలో ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకున్న భారీ పరిశ్రమల మీద మరియు వివిధ నిర్మాణ దశలలో వున్న భారీ పరిశ్రమల మీద సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ పరిశ్రమలు త్వరితగతిన ఉత్పత్తిని ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్డిఎంని ఆదేశించారు. ఎఎస్ఎంఈ పార్కుల పనులలో పురోగతి ఉండాలని సూచించారు. జిల్లాలో పెద్ద, మెగా ప్రాజెక్టులైన సోలార్, విండ్ తదితర ప్రాజెక్టులకు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదిక అందజేయాలని, ప్రాధాన్యత ప్రకారం భూ సేకరణ, భూ బదలాయింపు చేపట్టాలన్నారు. ఏపిఐఐసి పారిశ్రామికవాడలలో ఇంకా ఉత్పత్తి ప్రారంభించని యూనిట్లను వెంటనే ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని జెడ్ఎం ఏపిఐఐసిని ఆదేశించారు. ఈఓడిబి కింద వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం ఈనెల 1,217 దరఖాస్తులు అందగా, సింగల్ డెస్క్ విధానం ద్వారా 1,185 పరిశ్రమల కు అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. పెండింగ్ లో వున్న కాలుష్య నియంత్రణ మండలిలోని 22 దరఖాస్తులను మరియు తూనికలు, కొలతల శాఖలో వున్న 7 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పిఎంఈజిపి పథకం ద్వారా అర్హులైన వారి నుండి నాణ్యతగల పథకాలను ఎంపికచేయాలని పరిశ్రమల అధికారిని ఆదేశించారు. విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్డిఎంని ఆదేశించారు. హార్టికల్చర్, పర్యాటక శాఖకి సంబంధించిన ప్రాజెక్టుల ఎంఓయులు వాటి పురోగతిపై, ఎనర్జీ ప్రాజెక్ట్స్, నెడ్ క్యాప్ సంప్రదాయేతర విద్యుత్ ప్రాజెక్టులపై యూనిట్లు స్థాపనకు ముందుకు వచ్చిన వారికి సహకారం, ఫాలో అప్ ఉండాలని, వేగవంతం చేయాలన్నారు. ర్యాంప్, ఉద్యమ్ వర్క్ షాప్ తదితర అంశాలను పరిశ్రమల శాఖ అధికారులు వివరించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వివరిస్తూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కర్నూలు, నంద్యాల, అనంతపురము, సత్యసాయి జిల్లా నాలుగు జిల్లాలకు సంబంధించిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు స్టార్ట్ అప్ కంపెనీలకు టెక్నాలజీ, శిక్షణ, మార్గదర్శనం, ఋణ సదుపాయాలపై సహకారం అందిస్తున్నామని తెలిపారు. హార్టికల్చర్ కి సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు 2.64 ఎకరాల అంశం



పురోగతి ఉండాలని సూచించారు. లక్ష్యాల మేరకు అందిపుచ్చుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, ఏపీఐఐసి జెడ్ఎం నాగకుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, లేబర్ డిసి లక్ష్మీ నరసయ్య, కమర్షియల్ ట్యాక్స్ ఏసిటీవో కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవి, డిపిఓ నాగరాజు నాయుడు, ఎంవిఐ మనోహర్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ అన్సారి హుస్సేన్, ఫ్యాక్టరీస్ చీఫ్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, ఏపీపీసీబీ ఈఈ శశికళ, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ ఎల్డిఎం హేమలత, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ లింగమయ్య, మైన్స్ డిడి ఆదినారాయణ, ప్యాప్సీ ప్రతినిధి రంగారెడ్డి, ఫ్యాప్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి సి.వెంకటేశులు, డిఐఎ ప్రతినిధి రాజశేఖర్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, డిఆర్డిఏ పిడి శైలజ, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, మెప్మా పీడీ విశ్వజ్యోతి, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్ నాయక్, అహుడ ప్లానింగ్ అధికారి ఇషాక్, డిఎస్డివో ప్రతాపరెడ్డి, నెడ్ క్యాప్ ప్రతినిధి కిషోర్ కుమార్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యం : ఎస్ పి జగదీష్ ఐ పి ఎస్

అనంతపురంలో రోడ్డు భద్రతపై వినూత్న అవగాహన...

క్లాక్?టవర్ సెంటర్ లో ఫ్లాష్ మాబ్ తో ప్రజల్లో చైతన్యం

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని ప్రజలకు పాట మరియు నృత్య రూపంలో సులభంగా అర్థమయ్యేలా ఫ్లాష్ మాబ్

**అనంతపురం ( ఏబీ నెట్వర్క్ )జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖూా నేతృత్వంలో రోడ్డు భద్రతపై సందేశం ప్రజల గుండెల్లోకి చేరేలా ఈ కార్యక్రమం నిర్వహణ రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డు సేఫ్టీ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఖూా గ నేతృత్వంలో అనంతపురం క్లాక్ టవర్ సెంటర్ వద్ద ఆకట్టుకునే విధంగా ఫ్లాష్?మాబ్ అవగాహన కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని ప్రజలకు పాట మరియు నృత్య రూపంలో సులభంగా అర్థమయ్యేలా వివరించారు. రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టాలనే లక్ష్యంతో రూపొందించిన "ఓ అక్క జాగ్రత్త... ఓ అన్న జాగ్రత్త" అనే ప్రత్యేక గీతానికి, డిస్కవర్ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో చైతన్య స్కూలు విద్యార్థినులు ఉత్సాహభరితమైన డ్యాన్స్ ప్రదర్శన ఇచ్చి ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నారు. ఫ్లాష్?మాబ్? ను వీక్షించిన ప్రజలు ఆసక్తిగా నిలబడి కార్యక్రమాన్ని తిలకించగా, రోడ్డు భద్రతపై సందేశం నేరుగా ప్రజల గుండెల్లోకి చేరేలా ఈ కార్యక్రమం కొనసాగింది. హెల్మెట్ వినియోగం, సీట్?బెల్ట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనాలు నడపొద్దు, అతివేగం నివారణ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు వంటి అంశాలు పాట రూపంలో ప్రజల్లో అవగాహన కలిగించాయి. ఇంటి నుండీ బయటికి ద్విచక్ర వాహనంపై వెళ్లే సమయంలో ఆ ఇల్లాలు హెల్మెట్ ధరించమని బ్రతిమిలాడినా పెడచెవిన పెట్టి హెల్మెట్ ధరించకుండా వెళ్లిన కొద్ది సమయంలోనే రోడ్డు ప్రమాదంలో ఆ ఇంటి యజమాని మృత్యువాత పడటం... మరో ఇద్దరి చావుకు కారణమైనట్లు పాటలో ప్రదర్శించిన తీరు అక్కడున్న వారిని ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఖూా గారు మాట్లాడుతరోడ్డు ప్రమాదాలు ఒక్క క్షణంలో ఒక కుటుంబాన్ని అంధకారంలోకి నెట్టేస్తాయి. ప్రాణాలు పోయిన తర్వాత పశ్చాత్తాపం పనికిరాదు. ప్రమాదం జరగకముందే జాగ్రత్త అవసరం అని అన్నారు. ప్రతిరోజూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీట్?బెల్ట్ వినియోగం లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనల నిర్లక్ష్యం వంటివే ప్రధాన కారణాలని తెలిపారు. చట్టం భయంతో కాకుండా ప్రాణాల విలువ తెలుసుకుని నిబంధనలు పాటించాలి చట్టం భయంతో కాకుండా ప్రాణాల విలువ తెలుసుకుని స్వచ్ఛందంగా నిబంధనలు పాటించాలి అని ప్రజలకు సూచించారు. హెల్మెట్ ధరించడం శిక్ష కాదు... మీ కుటుంబానికి ఇచ్చే భద్రత. సీట్?బెల్ట్ మీ స్వేచ్ఛను కట్టిపడేసేది కాదు... మీ ప్రాణాలను కాపాడేది అని స్పష్టంగా వివరించారు. యువత రోడ్డు భద్రతకు ఆదర్శంగా నిలవాలని, ఒక్కరి మార్పు సమాజమంతటిపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఫ్లాష్ మాబ్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా సందేశం ప్రజల్లో త్వరగా వ్యాప్తి చెందుతుందని తెలిపారు.

**ఓ అక్క... ఓ అన్న జాగ్రత్త పాటగానే కాకుండా జీవన సూత్రంగా అలవర్చుకోండి**

రోడ్డు భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. తల్లి, తండ్రి, అన్న, అక్క -- ప్రతి ఒక్కరి బాధ్యత. 'ఓ అక్క జాగ్రత్త... ఓ అన్న జాగ్రత్త అనే ఈ సందేశం పాటగా కాకుండా జీవన సూత్రంగా అలవర్చుకోవాలి" అని ఎస్పీ గారు పిలుపునిచ్చారు. చివరగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, తమ ప్రాణాలతో పాటు




ఇతరుల ప్రాణాలను కూడా కాపాడే విధంగా బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కోరారు. ఇదివరకే జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన ఫోర్ వీలర్ ను క్లాక్ టవర్ సెంటర్ లో ఈసందర్భంగా ప్రదర్శనలో ఉంచి చిన్న నిర్లక్ష్యం ఎంత పెద్ద ఉపద్రవాన్ని సృష్టించి ఇటు ప్రాణ నష్టం... అటు ఆర్థిక నష్టం కలిగి యాక్సిడెంట్స్ తో కుటుంబాలు ఎలా చిన్నాభిన్నమవుతాయో జిల్లా ఎస్పీ గారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారి అశ్విని మణిదీప్, అనంతపురం డీఎస్పీ వి. శ్రీనివాసరావు, అనిల్ డిస్కవర్ అనంతపురం, సి.ఐ లు వెంకటేష్ నాయక్, జాకీర్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , ఎస్సైలు రుష్యేంద్రబాబు, రాంభూపాల్ ,లక్ష్మణరావు, రాంనగర్ చైతన్య పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త బంద్ ఫిబ్రవరి12 న జయప్రదం చేయాలి అని కోరుతూ రెండో రోజూ కొనసాగిన జీపు జాతర




ఏ.ఐ.టి.యు.సి నంద్యాల జిల్లా అధ్యక్షులు వి. రఘు రామ్ మూర్తి ఆధ్వర్యంలో...

**నందికొట్కూరు జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12 న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఏ.ఐ.టీ.యూ.సీ నంద్యాల జిల్లా అధ్యక్షులు వి. రఘు రాం మూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం జీపు జాతర కార్యక్రమాన్ని రెండవ రోజు మిడుతూరు మండలంలో నిర్వహించారు. నంద్యాల జిల్లా అధ్యక్షుడు వి. రఘురామ్ మూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం మిడుతూరు మండల పరిధిలోని నాగలూటి, పైపాలెం, కడుమూరు,49 బన్నూరు, దేవనూరు, చింతలపల్లె, మిడుతూరు, వీపనగండ్ల, గ్రామాల్లో జీపు జాతర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య అనంతరం కార్మికుల సంక్షేమం కోసం 29 కార్మిక చట్టాలను ప్రవేశపెట్టడం జరిగిందని,కాగా ప్రస్తుతము అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ప్రవేశపెట్టి,కార్మిక హక్కులను కాలరాసేందుకు కుట్రలు పన్నుతుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఆయా ప్రభుత్వ రంగ సంస్థల్లో 12 గంటల పని విధానాన్ని రద్దుచేసి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని, అదేవిధంగా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు సమాన పనికి సమాన వేతనాన్ని అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి కూలీలకు రెండు వందల రోజుల పని దినాలను కల్పించాలని, అదేవిధంగా ఉపాధి వేతనాన్ని రోజుకు రూ 600 చెల్లించాలన్నారు.స్కీమ్ వర్కర్స్ కి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నెలకు 26 వేల వేతనం మంజూరు చేయాలని, ఈ.ఎస్.ఐ,పి.ఎఫ్,గ్రాట్యూటి, రిటైర్మెంట్ బెనిఫిట్ అందజేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు కార్మికుల సంక్షేమ బోర్డును పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు.కార్మిక కర్షక వర్గాల ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేలా ఉద్యమించాల్సిన ఆవశ్యకతను వివరించారు. డిమాండ్ల సాధనకై ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు రామకృష్ణ,మండల ఏ.ఐ.టీ.యూ.సీ నాయకులు సుభాన్,వాసు,సురేష్,రమణ,ఓబులేష్,తదితరులు పాల్గొన్నారు.

# కొమరవరం గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**రంపచోడవరం, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ పరిధిలోని కొమరవరం గ్రామంలో ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో, ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం పాల్గొని ప్రారంభించారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని డ్రైనేజీలలో యాంటీ లార్వా మందు, బ్లీచింగ్ పౌడర్?ను చల్లించి దోమల నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, పరిసరాల పరిశుభ్రత ఎంత ముఖ్యమో గ్రామస్తులకు వివరించారు. అదే సమయంలో గ్రామ మహిళలు గతంలో తాగునీటి కొరతపై చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో స్పందించిన గ్రామ పాలన, ప్రస్తుతం ఐదు వేల లీటర్ల సామర్థ్యంతో మినీ వాటర్ ట్యాంక్?ను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ఏ సమస్య ఉత్పన్నమైనా వెంటనే స్పందించి పరిష్కరించే దిశగా గ్రామ పాలన కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. తదనంతరం ఈతలపాడు పాఠశాలలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ ఆశయాలను విద్యార్థులకు వివరించి, శాంతి, అహింస మార్గాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా, కొమరవరం గ్రామంలో నరసాపురం పీహెచ్సీ డాక్టర్ సుజిత్



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "స్పర్శ" లెప్రసి అవగాహన కార్యక్రమంలో ప్రజలు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, ముందస్తు చికిత్స ప్రాధాన్యతపై గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అన్నపూర్ణ, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి కామరాజు, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఎంఎల్?హెచ్?పి బుల్లియమ్మ, ఏఎన్?ఎం పద్మసుహాసిని, ఇంచార్జి ఇంజనీరింగ్ అసిస్టెంట్ రోషిణి, ఇంచార్జి మహిళా పోలీస్ కృష్ణవేణి, ఆశ కార్యకర్తలు రాణి, బాపన్నమ్మ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఒకే రోజున పరిశుభ్రత, ఆరోగ్యం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రజల్లో సంతృప్తి వ్యక్తమైంది.





అఖండ భూమి

శనివారం 31-01-2026

# కొత్త చట్టం వద్దు.! పాత చట్టం ముద్దు...! అని గాంధీ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ..!!

ఎం.కర్ణ,జూపాడుబంగ్లా,మండల కన్వీనర్,సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో..



**నందికొట్కూరు జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిర్వహించడం జరిగిందని సి.పి.ఎం మండల కన్వీనర్ ఎం.కర్ణ తెలిపారు. మండలంలోని పారుమంచాల గ్రామ బస్టాండు ఆవరణంలో శుక్రవారం రోజు సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ప్రతిజ్ఞ చేయడం జరిగిందని,ఈ నిరసన కార్యక్రమం ముఖ్య ఉద్దేశం 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకురావడం జరిగిందని,ఈ చట్టం పేదలకు ఎంతో ఉపయోగపడిందని ఈ చట్టం ద్వారా కొంత వలసలు నివారించేందుకు ఉపయోగపడిందని పేదల ఆర్థిక శక్తి పెరుగుదలకు తోడ్పడు అయిందని ఈ చట్టం పేదలకు ఒక వరం లాంటిదని ఈ గ్యారెంటీ చట్టాన్ని కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఈ ఉపాధి చట్టానికి నిధులు తగ్గిస్తూ అనేక ఆంక్షలు విధిస్తూ ఏకంగా మహాత్మా గాంధీ నీ చంపిన వ్యక్తి జి.రామ్.జి పేరుతో పథకముగా మార్చిందని చట్టంలోని అంశాలు వివరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందాం. జి.రామ్. జి.నూతన చట్టాన్ని రద్దు చేయాలి.ప్రతి జాబ్ కార్డు ఉన్న కుటుంబానికి రెండు వందల రోజులు10 దినాలు కనిపించాలి.రోజు వేతనం 700 ఇవ్వాలి జాబు కార్డు లేని వారందరికీ జాబ్ కార్డులు ఇవ్వాలి.? పనిచేసే వారందరికీ పనిముట్లు ఇవ్వాలని ప్రతిజ్ఞ చేశారు.ఇప్పటికే దేశవ్యాప్తంగా సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రక్షించుకుందాం. జి.రామ్. జి.నూతన చట్టాన్ని రద్దు చేయాలని ఇంటింటి కి కరపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని అందుకు పేదలు ఉపాధి శ్రామికులు సి.పి.ఎం నిర్వహించే ఆందోళన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున పాల్గొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగన్న,నాగరాజ్,ఎల్లయ్య, సుందరావు,రాముడు,పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కొత్త చట్టాన్ని రద్దుచేసి...!! పాత చట్టాన్ని పునరుద్ధరించాలి అని ప్రతిజ్ఞ...!!

సి.పి.ఎం.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.. ఎం.నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

**నందికొట్కూరు జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధి ఆత్మకూరు రోడ్డులో ఉన్న గాంధీ విగ్రహం దగ్గర శుక్రవారం సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో సి.నాగన్న అధ్యక్షతన ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎం.నాగేశ్వరావు మాట్లాడుతూ వామపక్ష పార్టీల సహకారంతో వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న 2005 ఉపాధి హామీ చట్టాన్ని నేడు కేంద్రంలోఉన్న బి.జె.పి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని ఉద్దేశంతో దేశానికి పోరాటం చేసి స్వతంత్రాన్ని తెచ్చిన గాంధీని హత్య చేసిన గాడ్సేను పేరు పెట్టి ఉపాధి హామీ చట్టాన్ని హత్య చేశారని వారు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,అగ్ర కులాలకు చెందిన పేదలు పనిచేసుకొని ఇతర ప్రాంతాలకు వలసలు పోకుండా కడుపు నింపుతున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని వారు ఆరోపించారు. వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్గార్ మిషన్ గ్రామీణ పేరుతో కొత్త చట్టాన్ని తెచ్చింది.2005 గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్రం 90 శాతం నిధులు ఇస్తే రాష్ట్రాలు పది శాతం భరించేవి కానీ కొత్త చట్టంలో 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్రాలు భరించాలని సవరణ చేశారు. ఇప్పటికీ అప్పుల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి నిధులు కేటాయిస్తేనే కేంద్రం కూడా నిధులు మంజూరు చేయాలని నిబంధనలు పెట్టారని వారు తెలిపారు. వ్యవసాయ రంగంలో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో యంత్రాల వల్ల పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని కావున ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని,రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు 600 వేతనం ఇవ్వాలని,పనుల దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని, ఉపాధి కూలీలందరికీ పనిముట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.కొత్త చట్టాన్ని రద్దు చేసే వరకు ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఎం ప్రజాసంఘాల




నాయకులు టి.గోపాలకృష్ణ, పకీర్ సాహెబ్, కొంగర వెంకటేశ్వర్లు,సంపంగి.వెంకటేశ్వర్లు, సాజిదాబి, జయరాన్ని, మద్దిలేటి, ఆంజనేయులు,రాజు,గోకారి,ఆటో కార్మికులు సుధాకర్,రమణ, తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాలపై జాతీయ కమిషన్ల ఆదేశాలు

రంపచోడవరం ఘటనపై సమగ్ర విచారణకు నోటీసులు

**రంపచోడవరం, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో నరసాపురం గ్రామం ఏజెన్సీ ప్రాంతంలో మాతా--శిశు మరణాలు ఆందోళనకరంగా మారుతున్న నేపథ్యంలో, రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఘటనపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్లు స్పందించాయి. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వ కార్యదర్శి (కుటుంబ సంక్షేమ శాఖ--అమరావతి), జిల్లా చీఫ్ మెడికల్ ఆఫీసర్ మరియు జిల్లా ఎస్పీకి నోటీసులు జారీ చేసినట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తెలిపారు. రంపచోడవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన కోటం బాపనమ్మ అక్టోబర్ 19న రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రసవం కోసం చేరారు. ముందస్తు జాగ్రత్తగా పది రోజుల ముందే వైద్య పరీక్షలు చేయించుకుని, వెయిటింగ్ హాలులో ఉండగా, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఆమెకు తగిన వైద్యం అందలేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రసవ సమయం వచ్చిన తర్వాత కూడా పూర్తి స్థాయి పరీక్షలు చేయకుండానే, రక్తహీనత ఉన్నప్పటికీ శస్త్రచికిత్స చేపట్టడంతో తీవ్ర రక్తస్రావం జరిగి ఆమె ఆరోగ్యం క్షీణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. పరిస్థితి చేయి దాటడంతో మెరుగైన వైద్యం పేరిట ఆమెను



గుండెలను పిండేసే బాధాకరమైన సంఘటనలు, తల్లి మరణించిన మూడు రోజులకే బిడ్డ కూడా మరణం

రంపచోడవరం ఏరియా ఆసుపత్రి డాక్టర్లు చేసిన తప్పిదాలు రెండు నిండు ప్రాణాలను తీసాయి ఇది ఉమ్మాటికి రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలోని డాక్టర్లు చేసిన హత్య.😭😭😭

రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ అక్టోబర్ 20న ఆమె మృతి చెందింది. అదే సమయంలో పుట్టిన మగ శిశువును కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అక్టోబర్ 23న శిశువు కూడా మృతి చెందాడు. తల్లి మరణించిన మూడు రోజుల్లోనే శిశువు కూడా మృతిచెందడంతో భర్త రాజన్నదొరతో పాటు కుటుంబ సభ్యులు తీవ్ర వేదనకు గురయ్యారు. ఈ ఘటనపై ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్, వైద్య శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని బాధితులు వాపోయారు. అంతేకాకుండా, రంపచోడవరం పోలీస్ స్టేషన్?లో వైద్యులపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసినా స్పందన లేదని తెలిపారు. న్యాయం కోరుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఐటిడిఏ ముట్టడి కార్యక్రమం నిర్వహించగా, బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కుంజా శ్రీను విమర్శించారు. ఈ నేపథ్యంలోనే బాధితుల తరపున జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్?లకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన మూడు జాతీయ కమిషన్లు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు సంబంధిత అధికారులకు నోటీసులు పంపాయని తెలిపారు. బాపనమ్మ మరియు శిశువు మృతికి కారణమైన వైద్యులు, నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఉద్యమం ఆగదని ఆయన స్పష్టం చేశారు. కమిషన్లపై పూర్తి విశ్వాసం ఉందని, అయినప్పటికీ న్యాయం జరగకపోతే నేరుగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# చెంపలేసుకొని చేసిన పాపాన్ని అంగీకరించకుండా నిస్సిగ్గుగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిపై విమర్శలా : ప్రత్తిపాటి

పాలు లేని నెయ్యి.. అభివృద్ధి రహిత రాష్ట్రం.. మోసకారీ సంక్షేమం... హానికారక మద్యం..ఇవే జగన్ ఘనతలు..

జగన్ మీడియా.. వైసీపీనేతలు అవాస్తవాలతో తిరుమల పవిత్రతను పలుచన చేస్తూ కూటమి ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు

హిందువుల మనోభావాలు మంలా జగన్ కల్తీ నెయ్యి పాపానికి ఒడిగట్టారు...

కల్తీనెయ్యి పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకే వైసీపీ ఎదురుదాడి

తెలుగు మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలయ సంప్రోక్షణ, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీమంత్రి.

**చిలకలూరిపేట జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** కల్తీనెయ్యి మహాపాపానికి ఒడిగట్టింది చాలక, నిస్సిగ్గుగా సొంతమీడియా.. వైసీపీనేతలతో జగన్ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా దుష్ప్రచారానికి తెగబడ్డాడని, తన పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకు విచారణాసంస్థలు, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిపై నిందలేస్తూ విషప్రచారం చేయిస్తున్నాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టణంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం తెలుగు మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలయ సంప్రోక్షణ, పూజాకార్యక్రమాల్లో పాల్గొన్న ప్రత్తిపాటి.. దేవాలయ శుద్ధి అనంతరం విలేకరులతో మాట్లాడారు. తర్వాత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య నాయకులు, కూటమినేతలతో బాపూజీ చిత్రపటానికి ప్రత్తిపాటి నివాళులు అర్పించారు.

**వైసీపీ ప్రయత్నాలు.. ఆ పార్టీ క్రిమినల్ రాజకీయాల్లో భాగం**

పరమ పవిత్రమైన కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామితో పెట్టుకున్న వారికి ఎప్పటికీ భవిష్యత్ ఉండదని, అందుకు ప్రత్యక్ష నిదర్శనాలు ఎన్నోఉన్నాయని ప్రత్తిపాటి చెప్పారు. కల్తీనెయ్యి మహాపాపాన్ని ఇతరులపైకి నెట్టే ప్రయత్నం చేయడం వైసీపీ క్రిమినల్ రాజకీయాల్లో భాగమేనన్నారు. సిట్ స్పష్టంగా హానికారక రసాయనాలు, ఇతర విషపూరిత కెమికల్స్ తో తిరుమల లడ్డూలు తయారుచేశారని ఆధారాలతో సహా స్పష్టంగా సుప్రీంకోర్టు కు సమర్పించిన నివేదికపై వైసీపీ వక్రభాష్యాలు చెబుతోందని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. పాలు లేని నెయ్యి.. అభివృద్ధి రహిత రాష్ట్రం.. మోసకారీ సంక్షేమం... హానికారక మద్యం..ఇవే జగన్ ఐదేళ్ల పాలనా ఘనతలన్నారు.

**కూటమిపై ఎదురుదాడి చేస్తున్నారు**

చేసిన తప్పు ఒప్పుకొని లెంపలేసుకోకుండా.. కూటమిప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రిని లక్ష్యంగా చేసుకొని జగన్ విషప్రచారం చేయిస్తున్నాడని ప్రత్తిపాటి తెలిపారు. కల్తీనెయ్యి వినియోగించారని సిట్ విచారణలో తేలినా కూడా వైసీపీ నేతలు తామే పాపం ఎరుగమన్నట్టు నీతివాక్యాలుమాట్లాడటం సిగ్గుచేటన్నారు.



**బాపూజీ త్యాగనిరతి,భారతావని ఎప్పటికీ మరువదు**

పూజ్య బాపూజీ త్యాగనిరతి, అహింసా మార్గాన్ని భారతజాతి ఎప్పటికీ మర్చిపోలేదని, దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన సాగించిన పోరాటం చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటుందని ప్రత్తిపాటి కొనియాడారు. గ్రామస్వరాజ్య సాధనలో భాగంగా ఆయన చేసిన కృషి నిరుపమానమని చెప్పారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని కూటమిప్రభుత్వం ఆచరణసాధ్యం చేస్తోందని, పల్లెల ప్రగతికి నిరంతరం పాటుపడుతోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, కనమర్లపూడి రమేష్, కొత్త కోటేశ్వరరావు, డాక్టర్ సురేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగు మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీకి గండం కూలీల గుండెల్లో ఆందోళన

గాంధీ పేరుతో ముడిపడ్డ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నాలపై కాంగ్రెస్ పోరాటం

**జగ్గంపేటనియోజకవర్గం, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం పేద కుటుంబాలకు ఉపాధి, భరోసా అందిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం భవితవ్యంపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు అనిశ్చితిని సృష్టిస్తున్నాయి. మహాత్మా గాంధీ పేరుతో ప్రజల హృదయాలకు చేరువైన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నాలుగా భావిస్తూ, కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ మహాత్మునికి ఘన నివాళులు అర్పించిన అనంతరం, పేదల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ శ్రేణులు రోడ్డెక్కాయి. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు నాయకత్వంలో పార్టీ శ్రేణులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చడం, అలాగే ఉపాధి కూలీల వేతన భారం విషయంలో కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను వంద శాతం నుంచి అరవై శాతానికి తగ్గించడం వల్ల గ్రామీణ పేదలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం కేవలం ఒక పథకం కాదని, కోట్లాది కుటుంబాల జీవనాధారమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జాతీయ కాంగ్రెస్ కమిటీ సూచనలు, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాలు, కేంద్ర మాజీ మంత్రి ఎం.ఎం. పల్లంరాజు మార్గదర్శకత్వం మేరకు ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల వేతనాన్ని వంద శాతం కేంద్ర ప్రభుత్వమే భరించాలని, మహాత్మా గాంధీ పేరును చట్టం నుంచి వేరు చేయడం సరికాదని కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై గట్టి ఒత్తిడి తీసుకురావాలని కోరారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మరియు అదనపు జిల్లా కార్యనిర్వాహక మేజిస్ట్రేట్?కు కాంగ్రెస్ నాయకులు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు, జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్?చార్జ్ మరోతి శివ గణేష్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దాట్ల గాంధీ రాజు, భారత జాతీయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి రాజు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పూర్తిస్థాయిలో అమలయ్యే వరకు, పేదల హక్కులు పరిరక్షించబడే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి నిరంతర పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జగ్గంపేట బ్లాక్ అధ్యక్షుడు చంద్రమౌళి వెంకటరత్నం (చిన్నారి), రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు పోలిశెట్టి శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ నాయకులు గొంప కొండబాబు యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మొయ్యటి సూర్యప్రకాశ్ రావు, ప్రధాన కార్యదర్శి జోడ చైతన్య కుమార్, దవులూరి ధనకోటి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మేడిశెట్టి నారాయణ కాపు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భార్య వినియోగంతో బాధపడుతున్న సుబ్బారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిర్ల



**ఆలమూరు, జనవరి 30(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం జొన్నాడ గ్రామానికి చెందిన మేడపాటి సుబ్బారెడ్డి భార్య పార్వతి మృతి చెందిన విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి గురువారం సుబ్బారెడ్డిని పరామర్శించి, ఆమె మృతికి సంతాపం తెలియజేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్? చల్లా ప్రభాకర్ రావు, కృష్ణారెడ్డి, జొన్నాడ గ్రామ ఉపసర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన వైసీపీ కార్యకర్తకు పార్టీ నాయకుల పరామర్శ



**రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలం రాయపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త టిల్లపూడి మహేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యారు. ప్రమాదం అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందిన ఆయన, ప్రస్తుతం కోలుకుని ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాజమండ్రిలోని టిల్లపూడి మహేష్ నివాసానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు వెళ్లి ఆయనను పరామర్శించారు. ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే మరియు రంపచోడవరం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాగులపల్లి ధనలక్ష్మి కలిసి మహేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మహేష్ త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తామరపల్లిలో కొండపోడు భూముల సర్వే ప్రారంభం



**రంపచోడవరం, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ పరిధిలోని తామరపల్లి గ్రామంలో కొండపోడు భూముల సమస్యకు పరిష్కార దిశగా కీలక అడుగు పడింది. గతంలో గ్రామస్తులు తమ జీవనాధారంగా సాగు చేస్తున్న కొండపోడు భూములకు సంబంధించి ఎటువంటి అధికారిక పత్రాలు లేవని ప్రాజెక్ట్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో గురువారం నాడు రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖల అధికారులు సంయుక్తంగా భూముల సర్వేను ప్రారంభించారు. ఈ సర్వే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం మాట్లాడుతూ, ఇప్పటివరకు తోటలు పెంచుకొని వ్యవసాయం చేస్తున్నప్పటికీ పట్టాలు లేని రైతులందరూ తప్పనిసరిగా సర్వే చేయించుకోవాలని సూచించారు. సర్వే పూర్తయ్యాక సంబంధిత శాఖల అధికారులు ఉన్నతాధికారులకు నివేదిక పంపుతారని, ఆ తర్వాత గ్రామ సభ నిర్వహించి అర్హులైన రైతులకు పట్టాలు మంజూరు చేసే ప్రక్రియ చేపడతామని వివరించారు. భూముల సర్వే ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, గ్రామస్తులు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్?ఓ సత్యనారాయణ, సర్వేయర్లు లీలా కృష్ణ, ఫారెస్ట్ అధికారులు సుజాత, శుభద్రతో పాటు ఇతర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కొండపోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ సర్వే కీలకంగా మారనుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కిర్లంపూడి శ్రీ సూర్యరామ థియేటర్లో 'జగన్నాథ్' మూవీ విడుదల సందర్బంగా అభిమానుల హంగామా

సూపర్ హిట్ అంటున్న ప్రేక్షకులు

నిర్మాతల్లో ఒకరైన మదినే దుర్గారావుకి పలువురు అభినందనలు



**జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** భరత్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్లో భరత్,మదినే దుర్గారావు,కింగుబాబు రాజు తదితరులు నిర్మించిన జగన్నాథ్ మూవీ కాకినాడ జిల్లా కిర్లంపూడి శ్రీ సూర్య రామ థియేటర్లో విడుదలై పాజిటివ్ టాక్ సొంతం చేసికోంది.సంతోష్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ద్వారా రాయలసీమ భరత్ హీరోగా వెండితెరకు పరిచయం అయ్యారు.నిర్మాతల్లో ఒకరైన మదినే దుర్గారావు ఆధ్వర్యంలో శ్రీ సూర్య రామ థియేటర్ వద్ద జగన్నాథ్ మూవీ విడుదల సందర్భంగా అభిమానులు హంగామా చేశారు.ఈ సందర్భంగా కింగ్ బాబు రాజు మాట్లాడుతూ రాయలసీమ భరత్ ఎంతో కష్టపడి ఈ సినిమా నిర్మించడంతో పాటు అద్భుతంగా నటించారని,సినిమా చాలా బాగుందని,ముఖ్యంగా యువతకు సందేశాత్మక చిత్రమని తెలిపారు.పత్రి రమణ మాట్లాడుతూ మంచి కంటెంట్ తో సినిమాలు తీస్తే ప్రేక్షకులు ఆదరిస్తారని జగన్నాథ్ సినిమా ద్వారా రుజువైందన్నారు. ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకి నచ్చుతుందన్నారు.మా ప్రాంత వాసి అయిన నిర్మాత మదినే దుర్గారావు,హీరో రాయలసీమ భరత్ నాలుగేళ్ల పడ్డ కష్టానికి జగన్నాథ్ సినిమా హిట్ అవ్వడం శుభ పరిణామం అన్నారు.


## ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎం సహా య నిధి చెక్కు పంపిణీ.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కేఈ. శ్యాంబాబు భరోసా.



**పత్తికొండ జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ మండల పరిధిలోని చక్కర్లాల్ల గ్రామానికి చెందిన బోయ లక్ష్మణ అనా రోగ్యరిత్య మరణించడంతో తన భార్య బోయ సరస్వతికి సీఎం ఆర్ఎఫ్ కింద లక్ష రూపాయల చెక్కును శుక్రవారం ప త్తికొండ పట్టణంలోని టీడీపీ క్యాంపు కా ర్యాలయంలో ఎమ్మెల్యే కేఈ,శ్యాం కు మార్ చేతుల మీదుగా చెక్కును అంద జేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ,ప్రజల కష్టసుఖాల్లో భాగస్వా ములై నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన కార్యకర్తల కుటుంబాలకు ప్రభుత్వం ఎ ప్పుడు అండగా ఉంటుందని అన్నారు, పార్టీ క్రియాశీలక కార్యకర్తగా బోయ ల క్ష్మన్న ప్రజల మధ్య నిలిచి సేవలు అం దించారని,ఆయన అకస్మాత్తు మరణం పార్టీకి తీరనిలోటని బాధపడ్డారు. ఆకు టుంబానికి ప్రభుత్వ సహకారం ఉంటుం దని హామీ ఇచ్చారు,రాష్ట్ర ముఖ్యమం త్రి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పాలనకు ఇదే నిదర్శనమని తె లిపారు.రానున్న రోజుల్లో కూడా నియో జకవర్గ ప్రజలకు ప్రభుత్వం అండగా ఉం టుందని భరోసా ఇచ్చారు.ఆనంతరం బాధిత కుటుంబం మాట్లాడుతూ ప్రభు త్వం అందిస్తున్న సహాయానికి హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎ స్ ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు చక్కరా ల్ల.మునినాయుడు,రామానాయుడు, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## డోన్ మండలం మల్లంపల్లి గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించిన కోట్ల...





**డోన్ ప్రతినిధి, గణేష్ జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** డోన్ మండలంలోని మల్లంపల్లె గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్?ను డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నాణ్యమైన రహదారుల నిర్మాణంతో ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా లభించడమే కాకుండా గ్రామాల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

# కోడుమూరు ఎస్సై ఎర్రి స్వామిని సత్కరించిన ధర్మ పురి ఆలయ కమిటీ



**కర్నూలు జిల్లా కోడుమూరు జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** కోడుమూరు న్యూస్ కర్నూలు జిల్లా కోడుమూరు మండలం లో ఉత్తమ పోలీస్ సేవలు అందించినందుకు గాను కోడుమూరు ఎస్సై ఎర్రిస్వామి కి ఉత్తమ సేవ పురస్కరం లభించింది ఈ సందర్భంగా శుక్రవారం కోడుమూరు ధర్మపురీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లు లో ఎస్సై ఎర్రిస్వామి ని శాలువా పూలములతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ. సభ్యులు నల్ల బొలు విజయ భాస్కర్ రెడ్డి కాటేగారీ గోపి జి తూ రి చెప్పుల షాపురవికుమార్ వర్కర్ కృష్ణ జుతూ రి వేణు తదితరులు పాల్గొన్నారు ప్రజలకుమెరుగై నా సేవలు అందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి అనేకసేవలు పురస్కరాలు అందుకోవాలని వారు ఆకా శీ క్షేశీ చారు

# ఐ పోలవరం గ్రామంలో స్వచ్ఛతకు కొత్త దారి

వస్తుమార్పిడితో పొడి చెత్త సేకరణ ప్రజల్లో ఉత్సాహం




**రంపచోడవరం, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో ఐ పోలవరం గ్రామంలో స్వచ్ఛ గ్రామ లక్ష్యంగా పంచాయతీలో శుక్రవారం ఉదయం వినూత్న కార్యక్రమం సాగింది. రంపచోడవరం మండలం ఐ పోలవరం గ్రామంలో జనవరి 30, 2026న ఉదయం 10:30 గంటలకు పొడి చెత్త నిర్వహణలో భాగంగా స్వచ్ఛ రథం వాహనం గ్రామంలోకి ప్రవేశించింది. గ్రామ వీధుల్లోకి వచ్చిన ఈ స్వచ్ఛ రథం ప్రజల దృష్టిని ఆకర్షించి, స్వచ్ఛతపై కొత్త అవగాహనను కల్పించింది. స్వచ్ఛ రథం ద్వారా వస్తుమార్పిడి విధానంలో ప్రజల నుంచి పొడి చెత్తను సేకరించారు. ప్లాస్టిక్, కాగితం, గాజు వంటి పొడి చెత్తను ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులను అందజేశారు. చెత్తను భారంగా కాకుండా, ఉపయోగకరమైన వనరుగా మార్చే ఈ విధానం గ్రామ ప్రజల్లో విశేష స్పందనను పొందింది. ఇంటింటి నుంచి ప్రజలు ముందుకు వచ్చి స్వచ్ఛ రథానికి పొడి చెత్తను అందజేయడంతో గ్రామమంతా స్వచ్ఛత సందేశంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంజం వెంకటలక్ష్మి రామకృష్ణ, రంపచోడవరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి పాల్గొని, స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం ద్వారా గ్రామ పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని వారు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ గిరిబాబు, గ్రామ సెక్రటరీ భారతి, డీపీఆర్సీ సిబ్బంది పాల్గొని ప్రజలకు చెత్త వర్గీకరణపై అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం స్పష్టంగా చూపిందని అధికారులు అభిప్రాయపడ్డారు. స్వచ్ఛ రథం కార్యక్రమంతో ఐ పోలవరం గ్రామం పరిశుభ్రత దిశగా మరో ముందడుగు వేసిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. స్వచ్ఛతే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగితే గ్రామం మరింత ఆదర్శంగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా మహాత్మా గాంధీ 78వ వర్ధంతి

–టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఘన నివాళి



**పత్తికొండ జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా పతికొండ ఎమ్మెల్యే కెఈ. శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు తెలు గుదేశం పార్టీ నాయకులు నలకదొడ్డి టి డిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ ఎస్సీ,ఎస్ టి విజిలెన్స్ కమిటీ మెంబర్ సోమ్లానాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నాలుగు స్తంభాల కూడలి నందు గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి ఘ న నివాళులు అర్పించారు.ఈ సందర్భం గా బత్తిన రాజశేఖర్ మాట్లాడుతూ గాం ధీ వర్ధంతిని భారతదేశం గౌరవంగా జరు పుకుంటోందని1948 జనవరి 30న నా థూరాం గాడ్సే కాల్పులు జరపడంతో మహాత్ముడు ప్రాణాలు కోల్పోయారు అ న్నారు.పూజ్య బాపు ఎల్లప్పుడూ స్వదే శీని నొక్కిచెప్పారు.ఇది అభివృద్ధి చెంది న,స్వావలంబన భారతదేశం కోసం మ న సంకల్పానికి మూలస్తంభం కూడా అ న్నారు.ఆయన వ్యక్తిత్వం,విజయాలు ఎల్లప్పుడూ మన దేశస్థులను విధి మా ర్గాన్ని అనుసరించడానికి ప్రేరేపిస్తాయి' అని పేర్కొన్నారు.గాంధీ వర్ధంతి వేళ భా రత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాల ర్పించిన అమరవీరులందరినీ స్మరించు కుంటారు.మహాత్మా గాంధీ జీవితం అ హింస,సత్యాగ్రహం,స్వదేశీ,సర్వోదయం వంటి సూత్రాలతో నిండినది.హే రామ్' అంటూ ప్రాణాలు విడిచిన ఆ మహాను భావుడి ఆదర్శాలు ఇప్పటికీ ప్రపంచాని కి శాంతి,సమానత్వం మార్గాన్ని చూపు తున్నాయి అన్నారు.ఆయన మార్గమే దేశ భవిష్యత్తుకు శిరోధార్యంగా ఉందని గొప్పగా కొనియాడారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తి న హరి వర్ధన్,శీను,రవి తేజ,టీడీపీ కా ర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహాత్మాగాంధీ సిద్ధాంతాలు నేటికీ ఆచరనీయం



**యర్రగొండపాలెం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప మహాత్మా గాంధీ ప్రవశించిన సత్యం,అహింస సిద్ధాంతాలు నేటికి ఆచరనీయమని బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప అన్నారు. శుక్రవారం స్థానిక బ్రిలియంట్ హైస్కూలు నందు మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ కుల్లాయప్ప ఉపాధ్యాయులతో కలసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. కుల్లాయప్ప మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించుటలో కృషి చేసిన నాయకులలో మహాత్మా గాంధీ అగ్రగణ్యులని ప్రజలు గాంధీని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారని అన్నారు.లి సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము,అహింస అతని ఆయుధాలు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటేనని నమ్మి ముందుకు కదిలిన ధీరోదాత్తుడు గాంధీ అని అన్నారు. మనదేశానికి మహాత్మా గాంధీ అహింసా మార్గంలో సాధించిన స్వాతంత్ర్యశ్రీప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.మహాత్ముని బోధనలు,సిద్ధాంతాలు ఆచరిస్తూ,వారి అడుగుజాడల్లో నడవడమే మనం గాంధీకిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో బ్రిలియంట్ హైస్కూలు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా కస్తూరిబా గాంధీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు




**త్రిపురాంతకం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయము నందు నేడు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖ అధికారులు అయినటువంటి ఎం.ఈ.ఓ 1, ఎం.ఈ.ఓ 2 లు హాజరయ్యారు.. విద్యార్థులను ఉద్దేశించి ఎంతో చక్కని ఉపన్యాసాన్ని తెలియజేశారు జీవితంలో ఎన్నో సాధించాలని తిరిగి మన పాఠశాలకే అతిథులుగా రావాలని ఉన్నత స్థానాలను అధిరోహించాలని అధికారులు తెలియజేశారు.. ఈ వేడుకలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అయినటువంటి శ్రీమతి పి వసుమతి మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు

# పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించిన

సాంఘిక సంక్షేమ శాఖ వసతి వార్డెన్ రొంగల శివ




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం ఎస్సీ కాలనీలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ అనకాపల్లి జిల్లా వారి సౌజన్యంతో పౌర హక్కుల దినోత్సవం వార్డెన్ రొంగల శివ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు సహదేవుడు ఇచ్చేసి ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ షెడ్యూల్ కలములకు చెందిన వారికి గల హక్కుల గురించి వివరించి ప్రతి ఒక్క పౌరుడికి స్వేచ్ఛ స్వతంత్రం కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ధన్యవాదాలు తెలియజేయాలని మన హక్కులను అందరం సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాతవరం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు నాతవరం గ్రామపంచాయతీ కార్యదర్శి శేఖర్ నాతవరం టు ఎంపిటిసి చెక్క ప్రభావతి జోగిరాజు కాలనీ ప్రజలు మహిళలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన శంకర్లపూడిలో ఘనంగా కవల ఆవు దూడలు రామలక్ష్మణుల జన్మదిన వేడుకలు

పాల్గొన్న రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు

టీడీపీ నేత మిరియాల శ్రీను ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

రైతు మిరియాల వెంకటరాజుని సన్మానించి అభినందించిన నాయకులు,రైతులు

రామలక్ష్మణులని కుటుంబ సభ్యులుగా భావించి జన్మదిన వేడుకలు జరపడం అభినందనీయం

సొసైటీ చైర్మన్ వరుపుల రామకృష్ణ,సర్పంచ్ మంతెన వెంకట రమణ,అడ్డాల త్రిమూర్తులు







**ప్రత్తిపాడు, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం చిన శంకర్లపూడిలో మిరియాల వెంకటరాజుకి చెందిన కవల ఆవు దూడలు రామ లక్ష్మణులకు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మిరియాల శ్రీను ఆధ్వర్యంలో రెండవ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బంధువులను,నాయకులను,రైతు లను ఆహ్వానించి వారి సమక్షంలో 10 కేజీల కేక్ కట్ చేసి రామ లక్ష్మణులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులకు వారు విందు భోజనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,లంపకలోవ సొసైటీ చైర్మన్ వరుపుల రామకృష్ణ,ఉత్తరకంచి సర్పంచ్ మంతెన వెంకటరమణ,యువ నాయకులు యర్రాబత్తుల గోవిందు నాయుడు మాట్లాడుతూ కవల ఆవు దూడలను కుటుంబ సభ్యులుగా భావించి జన్మదిన వేడుకలను నిర్వహించిన రైతు వెంకటరాజు కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా రైతు మిరియాల వెంకటరాజు మాట్లాడుతూ మా రామలక్ష్మణులని ఆయురారోగ్యాలతో,నిండు నూరేళ్లు జీవించాలని దీవించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నన్నారు.ఈ జన్మదిన వేడుకల్లో లంపకలోవ సొసైటీ చైర్మన్ వరుపుల రామకృష్ణ,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు,టీడీపీ నాయకులు దాట్ల అప్పన్నబాబు,అడ్డాల త్రిమూర్తులు,జువ్విన తిరుపతిరావు,పోలిశెట్టి శ్రీనివాస్,చక్కపల్లి నవీన్,సుంకర భవాని,కొప్పన నాని,ఏలూరు,టి రాయవరం గ్రామాల సర్పంచులు రొంగల సత్యనారాయణ,తటవర్తి సుబ్బారావు తదితర నాయకులు రైతులు పాల్గొని రామలక్ష్మణులని ఆశీర్వదించారు.

# అనకాపల్లి ఉత్సవాలను ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న ఎంపీ సీఎం రమేష్





**అనకాపల్లి జిల్లా నాతవరం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి ఉత్సవాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాను పర్యాటకంగా పారిశ్రామికంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని కొండకర్ల ఆవను పూర్తిస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని జిల్లా ప్రజలకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వారు అన్నారు ఈ సందర్భంగా కొండకర్ల ఆవాలు పర్యాటక ప్రాంతాలను పరిశీలించి బోటు షికారులు పాల్గొన్నారు ఏటికొప్పాక బొమ్మల తయారీ పెయింటింగ్ వంటి సాంప్రదాయాల కళలపై చిన్నారులకు అవగాహన కల్పించే ఎక్స్ పెరియన్సియల్ టూరిజం కేంద్రాలను ప్రారంభించారు విశాఖ అనకాపల్లి అరకు ఉత్సవాల ద్వారా రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పే అవకాశాలు విస్తరిస్తాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్పు విజయకుమార్ పంచకర్ల రమేష్ బాబు భక్తులు తాతయ్య బాబు పీల గోవింద సత్యనారాయణ మళ్ల సురేంద్ర కోటి బాలాజీ బిజెపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నందీశ్వరస్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** త్రయోదశి రావడంతో నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతోంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 80 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, న్యూఢిల్లీ నుండి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతోంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.

# గోదావరి పుష్కరాలలో భక్తులకు ఏ ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి,సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆలమూరు, జనవరి 30(అఖండ భూమి న్యూస్):** 2027 గోదావరి పుష్కరాలకు కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం వాడపాలెంలో హెడ్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. శ్రీనివాస్,దేవాదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయ్ కుమార్ అధికారులతో పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రముఖమైన దేవాలయాలు ఉన్న నియోజవర్గం కొత్తపేట అని కోనసీమ తిరుమల వాడపల్లి, మందపల్లి, పలివెల, ర్యాలి, వానపల్లి, చింతలూరు మొదలైన ఆలయాలు ఇక్కడ ఉండటంతో కోట్లాదిగా భక్తులు తరలి రానున్నారని అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. దేవాదాయ శాఖ నిధులతో దేవాలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు.అలాగే పుష్కర ఘాట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నూతనంగా నిర్మించాల్సిన ఘాట్లను గుర్తించి త్వరగా పనులు మొదలు పెట్టాలని సూచించారు. సిజిఎఫ్ ఫండ్స్, శ్రీవాణి ట్రస్ట్ ఫండ్స్ ద్వారా నిధులు సేకరించి అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

# రంప యర్రంపాలెంలో స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమం



**గోకవరం, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామంలో "స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమం" విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామ సర్పంచ్ బాధంపూడి హర్షితప్రసాద్ సమక్షంలో, జి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ, "వివక్షతను అంతం చేయడం -- గౌరవాన్ని కాపాడడం" అనే నినాదంతో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు లెప్రసీపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పూర్తి స్థాయిలో సహకరించాలని వైద్యాధికారి డా. తిరన్ కోరారు. లెప్రసీ వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని, సమయానికి గుర్తించి చికిత్స పొందితే ఎలాంటి భయాందోళన అవసరం లేదని వైద్యులు వివరించారు. సమాజంలో లెప్రసీపై ఉన్న అపోహలు, వివక్షతను తొలగించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని లెప్రసీని పూర్తిగా నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సత్యం వెంకటేశ్వరరావు, నరప్రసాద్, జాజుల అవతారం, వైద్య సిబ్బంది ఎం.ఎల్.హెచ్.పీ మాధురి, హెల్త్ అసిస్టెంట్ రమణ, ఆశా కార్యకర్తలు విమల, అచ్చియమ్మ, పాపారత్నం, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జనతా వారధి లో ప్రజా సమస్యల స్వీకరణ

బిజెపి పార్టీ జనతా వారిది కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలను స్వీకరించిన, ఎమ్మెల్సీ సోము వీర్రాజు,



**రాజమహేంద్రవరం; జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి క్వారీ మార్కెట్ సమీపంలో గల బిజెపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారు జనతా వారిది కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలను స్వీకరించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో నాలుగు ముఖ్య పట్టణాలైనా తిరుపతి విజయవాడ రాజమండ్రి విశాఖపట్నంలో ప్రతి శుక్రవారం జరిగే ఈ కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలను స్వీకరించడం వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారి మాట్లాడుతూ అధికారులకు ప్రజలకు మధ్య స్నేహపూర్వక వాతావరణంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు పింఛను, వైద్య సహాయం, స్థానిక ప్రజా అవసరాలకు సంబంధించిన సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి నిడదవోలు రాజానగరం నుండి స్థానిక సమస్యల పరిష్కారం కోసం స్థానిక నాయకులు, ప్రజలు రావడం జరిగింది. రాజమండ్రిలో మోడల్ కాలనీలో వీధి దీపాల సమస్య, వెలుగు బంధలో మురుగు కాల్వల నిర్వహణ లోపం, కనుపూరు సిసి రోడ్లు, వాకతిప్పలో బ్రిడ్జ్ మరియు డ్రైనేజీ సమస్యలు జనతా వారిది కార్యక్రమంలో సేకరించడం జరిగింది. నాయకులు సమస్యపై వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించడంతో సుదూరం నుంచి వచ్చిన బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్, జనతా భారతి కన్వీనర్ కృష్ణంరాజు గారు, కో కన్వీనర్ బండి సత్యప్రసాద్, జిల్లా పదాధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది.

# విమానాశ్రయంలో మంత్రి నారా లోకేష్ ను కలిసిన కాశి నవీన్ కుమార్



**రాజమహేంద్రవరం, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** పలు కార్యక్రమాలకు హాజరుకావడానికి వచ్చిన రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్?ను టీడీపీ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ రాజమహేంద్రవరం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలసి స్వాగతం పలికారు. వార్డు స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు నాయకులు, కార్యకర్తలను సమన్వయంతో కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా సూచించారు.



# రాజకీయ లబ్ధి కోసం కలియుగ దైవం ను కూడా వదలని కూటమి ప్రభుత్వం

చంద్రబాబు, పవన్, లోకేష్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలి ...

సిట్ నివేదికలో తప్పు లేదన్నా నీఛాతి నీచమైన ప్రచారాలు ...

పాత్రికేయుల సమావేశం లో రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ ...






**రాజమహేంద్రవరం; జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ తన కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. జాతి పిత, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భముగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన భరత్, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మరియు పార్టీ శ్రేణులు. భరత్ మాట్లాడుతూ చంద్రబాబు, పవన్, లోకేష్ హిందూ ధర్మాన్ని, వారి మనోభావాలను దెబ్బతీసే విధముగా ఎన్ని తప్పుడు కథనాలు, సుమారు 18 నెలల నుండి చాలా దారుణంగా మాట్లాడుతూ, కలియుగ దైవం అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని నీచ రాజకీయాలలోకి లాగారని, తప్పక దేవ దేవుడు వీళ్లను తప్పక శిక్షిస్తారని అన్నారు. రాష్ట్రంలో 6 కోట్ల ఆంధ్రులు, దేశ వ్యాప్తంగా 100 కోట్లు, ప్రపంచ వ్యాప్తంగా కొన్ని కోట్ల హిందువుల మనోభావాలు దెబ్బతినేలా కూటమి ప్రభుత్వం ప్రవర్తిస్తున్నది అని,470 పేజీల రిపోర్ట్ లో సిట్ నివేదిక లో జంతువుల కొవ్వు కలవలేదని నిర్ధారణ చేశారని, అయినా ఇంకా కూటమి నిరసనలు, సోషల్ మీడియా కథనాలు ఇవన్నీ ప్రజలు చూస్తున్నారని, చంద్రబాబు వయసు పెరిగి మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. కేంద్ర కూటమి లో ఉన్న ఈ ప్రభుత్వం ఇంత నీచమైన హేయమైన కార్యక్రమాలు చేస్తుంటే హిందూ సమాజం, విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్, ఆర్ ఎస్ ఎస్ ఏమిచేస్తున్నట్టు!! హిందూ ధర్మాన్ని అవహేళన అపహాస్యం చేస్తున్నా పట్టదా! అలాగే ఇటీవల అన్నవరం సత్యదేవుని ప్రసాదం కౌంటర్ నందు ఎలుకలు, ఆ వీడియో హల్చల్ చేస్తున్నా ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. చంద్రబాబు, పవన్, లోకేష్ ముగ్గురూ కలసి తిరుమల స్వామి వారికి మొక్కి క్షమాపణలు చెప్పాలని, లేకపోతే ఆ దేవుడే తగిన శిక్ష విధిస్తారని భరత్ తెలిపారు.. పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంత దిగజారుడు రాజకీయాలు చేస్తున్నది అని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధముగా పాలన ఉందని, త్వరలోనే తగిన శిక్ష ఆ దేవుడే విదిస్తారని తెలిపారు..

అఖండ భూమి

శనివారం 31-01-2026

# జాతిపితను అవమానించడమేనా భారతీయ జనతా పార్టీ దేశభక్తి

## చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ

**చిలకలూరిపేట జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచంలోని ప్రతి దేశం,ఆ దేశ పౌరులు జాతి పిత ను, జాతీయ జెండాను, జాతీయ గీతాన్ని గౌరవించి ఆదరించడం సాంప్రదాయ బద్ధంగా జరుగుతుంటే దేశభక్తికి ప్రతీక అయిన మన దేశంలో మాత్రం జాతిపితను అవమానించే రీతిలో భాజపా పాలకులు వ్యవహరించడం జాతికే అవమానమని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలు సన్నకారు, చిన్న కారు రైతులను కష్టాల నుండి గట్టెక్కించాలనే ఉద్దేశంతో శ్రీమతి సోనియా గాంధీ ఆలోచనాత్మకంగా రూపొందించి అమలుపరచిన మహత్తర పథకమే మహాత్మా గాంధీజీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమని ఈ పథకాన్ని బాధ్యతగా భావించవలసిన కేంద్ర ప్రభుత్వం బరువుగా భావించి రాష్ట్ర ప్రభుత్వాల మీద భారం మోపుతూ గ్రామపంచాయతీల ప్రాధాన్యతను తగ్గిస్తూ ఎటువంటి గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే ఏ గ్రామంలో ఏ పని చేయాలి అనేది ఢిల్లీ పెద్దలు నిర్ణయించే విధంగా మార్పులు తీసుకు రావడం దుర్మార్గమని అన్నారు. ఈ మహత్తర పథకాన్ని నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నిర్వీర్యం



చేయడం అత్యంత బాధాకరమని ఆవేదనతో అన్నారు . మహాత్మా గాంధీ పేరు తొలగించి కొత్తగా పెట్టిన పథకం పేరును తప్పుపోకుండా పదిసార్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కానీ భారతీయ జనతా పార్టీ నాయకులు కానీ పలకగలరా అని ప్రశ్నించారు. ఒకసారి గాడ్సే రూపంలో మహాత్మా గాంధీజీ ని పొట్టన పెట్టుకున్న దేశద్రోహులు మరోసారి గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు పట్టెడన్నం పెట్టి ఆకలి తీర్చే పథకం పేరునుండి మహాత్మా గాంధీ పేరు తొలగించడం ద్వారా మరోసారి కాల్చి చంపినట్లు అయిందని ఆవేదనతో అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని యడ్లపాడు మండలంలోని యడ్లపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ కారు చోల హేమ కు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏలాంటి మార్పులు తీసుకురావద్దని జాతిపిత పేరు మార్చవద్దని గ్రామ పంచాయతీలకు సంపూర్ణ అధికారమిచ్చి మహాత్మా గాంధీ కోరుకున్న సంపూర్ణ గ్రామ స్వరాజ్యాన్ని సాధించడానికి అనుకూలంగా చట్టం చేయాలని గ్రామ పంచాయతీ తీర్మానం చేయవలసిందిగా కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకువచ్చిన సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ యడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహారావు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాగి మల్లికార్జునరావు షేక్ బాజీ రెడ్డెం నర్సిరెడ్డి జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి నాగేశ్వరరావు యల్లమంద చిదంబరం యువజన కాంగ్రెస్ నాయకులు ఇంటూరి భవాని వెంకటేష్ కారు చోల స్వప్న కుమార్ గోవిందు ప్రభాకర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు పేరేచర్ల రాఘవ రాజు ఎండి అక్బర్ తాళ్లూరి రామారావు చిలకలూరిపేట నియోజకవర్గ గ్రామీణ ప్రాంత వైద్య విభాగం ఉపాధ్యక్షులు జే.వి రాజు అన్వర్ హుస్సేన్, షేక్ మస్తాన్ షరీఫ్ బీసీ నాయకులు ఉప్పాల వెంకటస్వామి మారెళ్ళ సాంబయ్య షేక్ సైదులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# జనవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహాల కు పూలమాలలు వేసిన.సిపిఐ నాయ కులు



**పత్తికొండ జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో రాష్ట్రవ్యాప్తంగా జ నవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహాల కు పూలమాలలు వేసి అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో శుక్రవారం సామూహిక నిరాహార దీక్ష పత్తికొండ తాలూకా వ్యవసాయ కార్మిక నాయకులు,వై.వెంకట్రామిరెడ్డి అ ధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా కర్నూల్ సిపిఐ మాజీ ఉమ్మడి కార్యదర్శి పి.భీమలింగప్ప వ్య వసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కా ర్యదర్శి కామ్రేడ్ నబి రసూల్ దీక్ష శిబి రాన్ని ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం తీసు కొచ్చిన వి.బి.జి రామ్ జి.కొత్త చట్టం ఉ ప సంహరించుకోవాలని 200 పని దినా లు కల్పించాలని రోజువారి కూలి వేత నం 800 రూపాయలు ఇవ్వాలని డి మాండ్లతో ప్రారంభించడం జరిగిన కేం ద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ మహాత్మా గాంధీ పేరు మార్పు చేసి .వి.బి.జి.రాంజి అనే కొత్త చట్టాన్ని తెచ్చి ఈ రోజు పార్ల మెంట్లో తీవ్ర గందరగోళంకి దారితీసింది ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ వా మపక్షాల నాయకులు ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులు కేరళ తమిళనాడు ప శ్చిమబెంగాల్ తెలంగాణ కర్ణాటక ఈ రాష్ట్రంలో తీవ్ర ఆందోళనకు నరేంద్ర మో డీ బాధ్యుదని తక్షణ ఒంటెద్దు పోకడ తో తెచ్చిన ఈ చట్టం రాష్ట్ర ప్రభుత్వం 40% కేంద్ర ప్రభుత్వం 60 శాతం తీర్మా నం చేయడం జరిగింది వివిధ రాష్ట్రాల్లో ఈ పని మర్చి తర్వాత ఈ పథకం మా ర్చి నెల నుండి ఆకలి చావులు వచ్చి వ లస భారతం అవుతుంది తక్షణం ఉపా ధి హామీ చట్టాన్ని యథా విధంగా పాత విధానమే కొనసాగించడం డిమాండ్ చే శారు ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఆరు గురుదాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు రా జా సాహెబ్ మండల కార్యదర్శి కారు మంచి సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్.రా మాంజనేయులు జిల్లా సమితి సభ్యు లు సురేంద్ర కుమార్.కారన్న ,నిధ్యయ్య గౌడ్ ,నెట్టకంటయ్య మండల సహాయ కార్యదర్శులు కాశి పట్టణ సహాయ కార్య దర్శి ఎం.కే.సుంకన్న,చిన్నముని ప్రజా సంఘాల నాయకులు రామచంద్ర. ఉరు కుంద.నర్సింహ.హనుమన్న ,మాదన్న నాగరాజు శ్రీనివాసులు లతోపాటు తది తరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# తూర్పుగోదావరి పోలీసుల షార్ట్ ఫిల్మ్ పోటీకి అనూహ్య స్పందన

## డ్రగ్స్, గంజాయి విభాగంలో ఆపరేషన్ – 1972 కు మొదటి బహుమతి

**రాజమహేంద్రవరం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, మహిళలు--పిల్లల భద్రత వంటి కీలక అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో తూర్పుగోదావరి జిల్లా పోలీసు శాఖ రాష్ట్రంలోనే తొలిసారిగా నిర్వహించిన షార్ట్ ఫిల్మ్ పోటీ విశేష స్పందనను సొంతం చేసుకుంది. పోలీస్ శాఖ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి యువత, కళాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యులయ్యారు. సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్, ఉమెన్ & చిల్డ్రన్ అనే మూడు విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీలకు మొత్తం 93 షార్ట్ ఫిల్మ్స్ సమర్పించగా, నిపుణుల కమిటీ న్యాయత ఆధారంగా 27 చిత్రాలను ఎంపిక చేసింది. వాటిలో ఫైనల్ దశకు 12 షార్ట్ ఫిల్మ్స్ చేరి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించాయి. యాంటీ డ్రగ్స్ విభాగంలో మత్తు పదార్థాల



వినియోగం వల్ల కుటుంబాలు, యువత జీవితం ఎలా ఛిన్నాభిన్నం అవుతుందో హృదయాన్ని తాకేలా "గౌతమ్ అద్భుత్ ప్రొడక్షన్ పై "జర్నలిస్ట్ సత్య" నిర్మించిన 'ఆపరేషన్--1972' షార్ట్ ఫిల్మ్ కు మొదటి బహుమతి గా రూ.10,000 నగదుతో పాటు మెమెంటో, సర్టిఫికెట్ అందజేశారు. రెండో బహుమతిగా రూ.5,000, మూడో బహుమతిగా రూ.3,000లను విజేతలకు అందించారు. విజేతలకు జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ చేతుల మీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో మార్పు తీసుకొచ్చే శక్తి సృజనాత్మక మాధ్యమాలకు ఉందని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ తరహా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. షార్ట్ ఫిల్మ్ పోటీలో పాల్గొని పోలీస్ శాఖకు చిత్రాలను అందజేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ, వారందరికీ ప్రోత్సాహకంగా మెమెంటో సర్టిఫికెట్లు అందజేశామని తెలిపారు. భవిష్యత్తులో ఈ వీడియోలను అవగాహన కార్యక్రమాలు, ప్రచారాల్లో వినియోగించి ప్రజలను మోటివేట్ చేస్తామని జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఎస్పీలు, పోలీసు అధికారులు, సబ్ ఇన్?స్పెక్టర్లు, విద్యార్థులు, యువత పాల్గొని విజేతలను అభినందించారు.

# రైతులకు న్యాయం చేయడంలో ఇంత తాత్సారమా : ప్రత్తిపాటి

167 ఏ జాతీయ రహదారి నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు ఎప్పటికి న్యాయం చేస్తారు.

బొప్పూడి గ్రామ రైతులు, ప్రజలకు అందాల్సిన పరిహారంపై అధికారుల్ని ప్రశ్నించిన ప్రత్తిపాటి.

సమస్యపై జిల్లా కలెక్టర్.. జాయింట్ కలెక్టర్.. ఎన్.హెచ్.ఏ.ఐ ఈఈలతో మాట్లాడిన ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** 167 ఏ జాతీయ రహదారి నిర్మాణం, విస్తరణ కోసం పొలాలు, భూములు, స్థలాలు ఇచ్చిన బొప్పూడి రైతులకు ఎప్పటికీ న్యాయం చేస్తారని, రైతులకు న్యాయం చేయడంలో జరిగే తాత్సారం, ప్రభుత్వానికి వ్యవస్థలకు చెడ్డపేరు తెస్తుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో కూటమినాయకులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్ ) నిర్వహించారు. ఈ సందర్భంగా బొప్పూడి గ్రామస్తులు ప్రత్తిపాటిని కలిసి తమకు అందాల్సిన పరిహారం త్వరగా అందేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు.

**జేసీ,ఆర్డీవో, తహసీల్దార్, ఎన్.హెచ్.ఏ.ఐ ఈఈలకు ప్రత్తిపాటి ఆదేశం**

సమస్యపై స్పందించిన ప్రత్తిపాటి గ్రామస్తుల సమక్షంలోనే జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లాకు ఫోన్ చేసి మాట్లాడారు.





ఎన్.హెచ్.ఏ.ఐ.కి భూములిచ్చిన రైతుల పరిహారం అంశం జాయింట్ కలెక్టర్, స్థానిక ఆర్డీవోల పరిశీలనలో ఉన్నందున, వారితో మాట్లాడి వీలైనంత త్వరగా రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని ప్రత్తిపాటికి చెప్పారు. కలెక్టర్ చెప్పింది విన్న ప్రత్తిపాటి.. వెంటనే జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, చిలకలూరిపేట తహసీల్దార్, ఎన్.హెచ్.ఏ.ఐ ఈఈ శ్రీనివాసరావుతో వరుసగా ఫోన్లో మాట్లాడారు. సమస్య తీవ్రతను గ్రహించాలని, ఇదివరకు ఎన్నోసార్లు చెప్పడం జరిగిందని, ఇంతకాలం ఆలస్యం చేస్తే రైతుల సమస్య ఎప్పటికి పరిష్కారం అవుతుందని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. కొత్తగా వచ్చిన తనకు సమస్యపై స్పష్టత లేదని, అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించి ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూస్తానని జేసీ ఎమ్మెల్యే ప్రత్తిపాటికి హామీ ఇచ్చారు. అనంతరం ప్రత్తిపాటి .. కలెక్టర్..జేసీలతో మరోసారి మాట్లాడతానని, అధైర్యపడవద్దని బొప్పూడి గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. అనంతరం పట్టణంలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ప్రత్తిపాటి స్వీకరించారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణం.. పింఛన్ల .. ఇతరత్రా అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి, త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు. గురువారం, శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ లో ప్రజల నుంచి మొత్తంగా 50 అర్జీలు వచ్చాయని, వచ్చినవి వచ్చినట్టు సంబంధిత శాఖలకు పంపిస్తామని, వెంటనే అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్నామని కార్యాలయ వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడండి : ప్రత్తిపాటి

రూ.20 లక్షలతో నిర్మించే సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి



**చిలకలూరిపేట జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని 25 వ వార్డులో నిర్మించతలపెట్టిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి ప్రత్తిపాటి స్థానిక కూటమినాయకులతో కలిసి శు క్రవారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.20లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్లు, డ్రైన్లు రోజుల వ్యవధిలోనే పూర్తికావాలని, దగ్గరుండి పనులు పర్యవేక్షించాలని ప్రత్తిపాటి మున్సిపల్ అధికారుల్ని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా సకాలంలో రోడ్లు, డ్రైన్లు పూర్తిచేస్తేనే గుత్తేదారుకు బిల్లులు చెల్లించాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు భక్తుల విరాళం



**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ జనవరి 30:** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి కె. లక్ష్మీఅపర్ణ, హైదరాబాద్ వారు విరాళం రూ. 1,00,005/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# గాంధీ78.వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు



**పుల్లల చెరువు జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్యవైశ్య సంఘం సభ్యులు. ఉప్పల హనుమంతరావు అధ్యక్షతన పుల్లలచెరువు మండల కేంద్రంలో గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గాంధీ 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఆయన స్థాపించిన శాంతియుతమైన మార్గంలో మనందరం ప్రయాణించటం మనందరికి సంక్షేమాన్ని కలుగచేస్తుంది అయనకు ఘనంగా నివాళులర్పించారు. సీనియర్ పాత్రికేయులు గురునాథం. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేడికొండ లక్ష్మీనారాయణ. మాజీ మండల పార్టీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాదు.తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు. ఉప్పల హనుమంతరావు. తెలుగుదేశం పార్టీ పుల్లలచెరువు పట్టణ ఉపాధ్యక్షులు బడిపాటి అంజనేయులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఒమ్మంగిలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో భూసార పరీక్షలు



**ప్రత్తిపాడు, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించి,దానికి అనుగుణంగా పంటలు వేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ఏవో జోకా అమృత తెలిపారు.ప్రత్తిపాడు మండలంలోని ఒమ్మంగి గ్రామంలో ఎస్ఎంఎస్ఎఫ్ పథకంలో భాగంగా భూసార పరీక్ష నమూనాలను గ్రామానికి చెందిన రైతు కొప్పన రాజా పొలంలో సేకరించారు.ప్రత్తిపాడు మండలంలో సేంద్రియ వ్యవసాయం చేసిన రైతు పొలాల్లో 1021 మట్టి నమూనాలు సేకరించాలన్నారు.మట్టి పరీక్షలు చేయించుకునే రైతులు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది ద్వారా చేయించుకోవచ్చునని తెలిపారు.భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల లాభాలు ఏవో జోకా అమృత రైతులకు తెలిపారు.భూసార పరీక్ష చేయించి సమతుల్య పోషక పదార్థాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు.ఎరువులను సమర్థవంతంగానూ పొదుపుగాను వినియోగించవచ్చునని, భూసారాన్ని కాపాడవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ మండలాధికారి నికేశ్ వర్మ,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వంశీ,ఉద్యాన సహాయకురాలు మల్లిక పాల్గొన్నారు.

# కొట్టప్పకొండ మహాశివరాత్రి భక్తుల మొక్కులు ప్రభల సాంప్రదాయం పాటలను ఆవిష్కరించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గం, యడ్లపాడు మండల పరిధిలోని కారుచోల గ్రామానికి చెందిన రాజేంద్ర భరద్వాజ్ (సినీ రైటర్)మహాశివరాత్రి సందర్భంగా మహా పుణ్యక్షేత్రం కోటప్పకొండ లో వేంచేసియున్న త్రికోటేశ్వర స్వామి వారి మహిమలను, భక్తుల మొక్కులను, ప్రభల సాంప్రదాయాన్ని పాటల రూపంలో స్వరపరచిన ఆడియో పాటలను ఆవిష్కరించిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ భక్తి అడుగులతో సాగే ప్రభల యాత్రకు, శివయ్య సన్నిధిలో వేలివిన్నయ్య విధానం రూపొందించి, త్రికోటేశ్వరస్వామి పాటలను భక్తి పారవశ్యంతో స్వరపరచిన సినీ రైటర్ రాజేంద్ర భరద్వాజ్ ని ప్రత్తిపాటి పుల్లారావు సత్కరించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని , తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దుమాల రవి , కందిమళ్ళ సాంబశివరావు , పిల్లి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు...

# పేదల పక్షమున నిలిచిన నాయకులు కృష్ణమూర్తి



**పుల్లల చెరువు జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల కేంద్రం బస్టాండ్ ఆవరణంలో కృష్ణమూర్తి విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాదు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి తనయుడు శశి మాట్లాడుతూ పేదల పక్షమున నిలిచి సేవా భావనతో ముందుకు నడిచి అదే బాటలో మమ్మల్ని కూడా నడిపించిన్నారు. ఇందులో భాగంగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఉప్పల హనుమంతరావు మాట్లాడుతూ నిష్పార్ద, నిబద్ధతకు మారుపేరు అలాగే పేదల పక్షమున పోరాడి పలు కార్యక్రమములను చేసిన ఘనత కృష్ణమూర్తి అని కొనియాడారు మేడికొండ లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు అల్పాహార ఏర్పాటు చేశారు

# గుడి నిర్మాణానికి రెండు లక్షల విరాళాన్ని అందజేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**శ్రీశైలం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా సుండిపెంట గ్రామంలో వైజాగ్ వైజాగ్ క్యాంపు నందు గల శ్రీ శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం గోపురం నిర్మాణం కొరకు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి రెండు లక్షల విరాళాన్ని కమిటీ సభ్యుల సమక్షంలో, మండల టిడిపి సమన్వయకర్త వై.యుగంధర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సమన్వయకర్త ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సిహెచ్. మల్లికార్జున,జి.రమణ,ఎం. శ్రీనివాసులు,డి.గౌరీ,బూత్ కన్వీనర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.,

# నందికొట్కూరు డిగ్రీ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి, విద్యార్థులకు బహుమతులు పంపిణీ




**నందికొట్కూరు జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటీవల విడుదల అయినా రాయలసీమ విశ్వవిద్యాలయం,కర్నూలు యూజీ మూడవ మరియు ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందికొట్కూరుకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఎస్.జి.పి.ఏతో ఉత్తీర్ణులయ్యారని తెలియజేయడానికి సంతోషిస్తున్నామని కళాశాల ఎఫ్.ఏ.సి ప్రిన్సిపాల్ కే. రంగముని ఒక ప్రకటనలో తెలియజేశారు. అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన మా కళాశాల ఆణిముత్యాలు అయిన విద్యార్థిని విద్యార్థులు పి. అష్రఫ్ భాష తృతీయ సంవత్సరం ఐదవ సెమిస్టర్ బిఎస్సి (గ్రేడు :9.2), వి.గౌసియాబేగం తృతీయ సంవత్సరం ఐదవ సెమిస్టర్ బి.ఏ(గ్రేడు : 8.43),టి సోమ్య తృతీయ సంవత్సరం ఐదవ సెమిస్టర్ బీఎస్సీ(గ్రేడు :8.28),జి. జ్యోతిర్మయి తృతీయ సంవత్సరం ఐదవ సెమిస్టర్ బీ.కాం (గ్రేడు:8.18),డి.నిఖిత ద్వితీయ సంవత్సరం మూడవ సెమిస్టర్ బిఎస్సి (గ్రేడు : 7.92) మరియు ఎ. మేఘన ద్వితీయ సంవత్సరం మూడవ సెమిస్టర్ బిఎస్సి (గ్రేడు : 7.72) గ్రేడ్ సాధించి సంచలనం సృష్టించారు. కళాశాల ప్రిన్సిపాల్ కే. రంగముని,వైస్ ప్రిన్సిపాల్ పి.రవి,ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ బి. పరిమళాదేవి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.రఘుపతి రెడ్డి ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.వైస్ ప్రిన్సిపాల్ పి. రవి ఒక్కొక్కరికి ఐదు వేల నగదు బహుమతులు ఇచ్చి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించారు.

# డాక్టర్.అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ పునః ప్రారంభోత్సవం లో అతిధిగా పాల్గొన్న ఏపీ. ఈ.డబ్ల్యు.ఐ.డీ.సీ రాష్ట్ర డైరెక్టర్.. జి. నాగముని



**నందికొట్కూరు జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** ఓర్వకల్ మండలం విమానాశ్రయం పరిధిలో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ పునఃనిర్మాణ ప్రారంభంలో ఏపీ.ఈ.డబ్ల్యు. ఐ.డి.సి రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని అతిథిగా పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి వర్యులు టి.జి భరత్,పాణ్యం శాసన సభ్యురాలు మరియు నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరితారెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఉర్దూ యూనివర్సిటీ పునఃప్రారంభించడం జరిగినది.అని ఈ ఉర్దూ యూనివర్సిటీకి బిల్డింగ్ పూర్తి చేయడానికి తగిన సహాయ, సహకారాలు అందించి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో పూర్తి చేస్తామని వారు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉర్దూ యూనివర్సిటీ కి మంత్రి టి.జి భరత్ కోటి రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి.భరత్ కు పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు.చరిత రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్,రిజిస్టర్ ప్రిన్సిపాల్,వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,టిడిపి మండల కన్వీనర్ నాగిరెడ్డి,ముస్లిం,మైనార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని వైభవంగాస్వర్ణరథోత్సవం





**శ్రీశైలం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది. కాగాఆరుద్రోత్సవంలో వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది. ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అనంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది.గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్నిజరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, తప్పెట చిందులు, మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా రథోత్సవంలో సంప్రదాయ నృత్యం, ఏర్పాటు చేయబడింది. ఈనాటి స్వర్ణరథోత్సవంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతు గుంట రమేష్?నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ధర్మకర్తలమండలి ప్రత్యేక ఆహ్వానితులు,అర్చకస్వాములు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా మణులను గౌరవిస్తే...

సమాజం మిమ్మలను గౌరవిస్తుంది..
డ్రైవింగ్ పట్ల జాగ్రత్తలు అవసరం.
సైబర్ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు..
వెల్దుర్తి ఎస్సై నరేష్ కుమార్



**వెల్దుర్తి జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని ఎస్ బోయినపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ పెద్దలు టిడిపి నాయకులు నర్సింగ్ కాంతారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు యువకులకు వెల్దుర్తి ఎస్ఐ నరేష్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులకు , డ్రైవర్లకు, ఆకతాయిలకు, నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ముందుగా గ్రామ పెద్దలు నర్సింగ్ కాంతారెడ్డి వెల్దుర్తి ఎస్ఐ నరేష్ కుమార్ కి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించడం జరిగింది. అనంతరం గ్రామస్థులకు ఎస్సై నరేష్ కుమార్ మాట్లాడుతూ... వాహనాలను ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా నేటి యువత సైబర్ నేరగా నేరాలకు పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా మహిళల పట్ల, యుక్త వయస్సు ఆడపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే జైలుకు పంపుతానని హెచ్చరించారు. గ్రామంలో రానున్న సర్పంచ్ ఎన్నికలలో అల్లర్లు సృష్టించి నేరాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బందిమడుగుల టి రమేష్ మాదిగ పై పథకం ప్రకారంగా దాడి

సాయంత్రం వాకింగ్ వెళ్లిన వ్యక్తిపై డాక్టర్ తో ఢీ కొట్టిన దుండగులు..
రాడ్లతో కొట్టి పారిపోయిన గుర్తు తెలియని వ్యక్తులు.
ఎమ్మార్పీఎస్ బొందిమడుగుల టి రమేష్ పరిస్థితి విషమం.
కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు.





**తుగ్గలి జనవరి 30 (అఖండ భూమి న్యూస్) :** మండలంలోని బొంది మడుగుల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ టీ రమేష్ మాదిగ పై గుర్తుతెలియని దుండగులు దాడికి పాల్పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది స్థానికులు బంధుమిత్రులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. బొంది మడుగుల రమేష్ మాదిగ పరిస్థితి విషమం శుక్రవారం సాయంకాలం బొందిమడుగుల గ్రామం సమీపంలోని బొంతిరాళ్ల రోడ్డులో ఇంటి నుంచి వాకింగ్ బయలుదేరిన సమయంలో అదే గ్రామానికి చెందిన కొంతమంది ముస్లిం యువకులతో పాటు మరి కొంతమంది కలిసి ఆయన వెనుక నుంచి ట్రాక్టర్ తో ఢీ కొట్టి స్పృహ తప్పిపోయిన ఆయనను రాడ్లతో కొట్టి పారిపోయినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు ప్రస్తుతం ఆయనను మెరుగైన చికిత్స కోసం హుటాహుటిన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షేక్ ఇర్ఫానా బేగం నామినేషన్ దాఖలు

-20వ వార్డు నుండి మద్దతు దారులతో కలిసి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షేక్ ఇర్ఫానా బేగం మున్ను భాయ్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఆర్మూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో బిటి రోడ్లు, సీసీ డ్రైన్ ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ ఫలాలు కొత్త రేషన్ కార్డులు, 100 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఫ్రీ బస్సు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుండడంతో ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆర్మూర్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండాను ఎగరవేసి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. తమకు సహకరిస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, వినయ్ రెడ్డిలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## చర్చి పాస్టర్ రే నిందితుడు

-ఐదు లక్షలు రికవరీ చేసిన సీఐ సత్యనారాయణ గౌడ్..
-అంకాపూర్ ఎక్స్ రోడ్ వద్ద అదుపులోకి తీసుకున్న పోలీసులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆలూరు మండలం మిర్దపల్లీ గ్రామ చర్చిలో పాస్టర్ గా పనిచేసే రంజిత్ ఆర్మూర్ పట్టణంలోని పాత సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఓనర్లు ఇంటికి తాళం వేసి పనుల నిమిత్తం బయటకు వెళ్లారు. అద్దెకు ఉండే పాస్టర్ రంజిత్ ఇదే అదనుగా భావించి గడ్డపారతో తాళం పగలగొట్టి ఐదు లక్షల నగదును, బంగారు ఆభరణాలు అనుకొని రోల్డ్ గోల్డ్ ఆభరణాలను దొంగిలించాడు. బయటికి వెళ్లిన ఇంటి ఓనర్ వచ్చి చూసుకోగా ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడంతో ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు విచారణ చేసి పాస్టర్ రంజిత్ దొంగతనం చేసినట్లు నిర్ధారించి గాలించగా ఏపీ13ఎన్, 9261 కారులో వెళుతుండగా అంకాపూర్ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుండి 5 లక్షల నగదు, రోల్డ్ గోల్డ్ ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పాస్టర్ పై సీఐ సత్యనారాయణ గౌడ్ కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు.

**నిందితుడని నిర్ధారించాకే కేసు నమోదు చేశాం**

అద్దెకు ఉంటున్న ఓనర్ ఇంట్లో పాస్టర్ రంజిత్ 5 లక్షలు నగదు దొంగిలించాడని ఫిర్యాదు రావడంతో విచారణ జరిపి పాస్టర్ ను విచారించాక పాస్టర్ రే నిందితుడని నిర్ధారించి అతని కోసం గాలిస్తుండగా అంకాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద పాస్టర్ ను పట్టుకొని అతని కారులో నుండి 5 లక్షల నగదు, రోల్డ్ గోల్డ్ ఆభరణాలను రికవరీ చేసి అతనిపై కేసు నమోదు కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ సత్యనారాయణ గౌడ్ వివరణ ఇచ్చారు.

## శ్రీశైల దేవస్థానంమహాశివరాత్రి ఏర్పాట్ల పరిశీలన





**శ్రీశైలం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** ఫిబ్రవరి 8 నుంచి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఉత్సవాలకు వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఇందులో భాగంగా ఈరోజు 30.01.2026, దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలా అనిల్?కుమార్, ఉప్పుటూరు సుబ్బలక్ష్మి దేవస్థాన ఇంజనీరింగ్ అధికారులతో కలిసి చంద్రవతి కల్యాణమండపాన్ని, శివదీక్ష భక్తుల క్యూలైన్లను, ఆలయ ప్రాంగణంలోని క్యూలైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రవతి కల్యాణమండప ప్రాంగణంలోని శౌచాలయాల నిర్వహణ పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. ముఖ్యంగా శౌచాలయాలు శుచీశుభ్రతలతో కూడి వుండాలన్నారు. అవసరం మేరకు ఈ కల్యాణమండపం వద్ద మరిన్ని తాత్కాలిక శౌచాలయాలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి అంతరాయం లేకుండా శౌచాలయాలకు నిరంతరం నీటి సరఫరా ఏర్పాటు ఉండాలన్నారు. అదేవిధముగా వీటిలోని విద్యుద్దీపాలు, ఫ్యాన్ల పనితీరును కూడా సరిచూసుకోవాలన్నారు. చంద్రవతి కల్యాణమండపంలో శివదీక్షా భక్తులు వేచివుండే సమయాలలో తగినంత మేరకు మంచినీరు, అల్పాహార ఏర్పాట్లు ఉండాలన్నారు. అనంతరం శివదీక్షా భక్తుల క్యూలైన్లను పరిశీలించారు. శివదీక్షా భక్తుల క్యూలైన్లలో కూడా నిరంతరం మంచినీరు, బిస్కెట్లు మొదలైన వాటిని అందజేస్తుండాలన్నారు. అలాగే క్యూలైన్లలోని అవసరమైన అన్నిచోట్ల కూడా అత్యవసర గేట్లను ఎమర్జెన్సీ ఎగ్జిట్ గేట్స్ఏర్పాటు చేయాలన్నారు. ఆ తరువాత అన్ని ఆలయప్రాంగణంలోని క్యూలైన్లను పరిశీలించారు. అన్ని క్యూలైన్లు కూడా దృఢంగా ఉండాలన్నారు. రద్దీ సమయాలలో క్యూలైన్లలో తొక్కిసలాట లేకుండా ఉండేందుకు గాను తగిన స్థాయిలో సెక్యూరిటి సిబ్బందిని, శివసేవకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ విషయంలో ఇప్పటికే సిద్ధం చేయబడిన ప్రణాళికను అనుసరించి క్యూలైన్లను నిర్వహించాలన్నారు. క్యూకాంప్లెక్స్ మరియు క్యూలైన్లలో నిర్దిష్ట ప్రదేశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన వాటర్ పాయింటులకు నీటిసరఫరా సజావుగా ఉండాలన్నారు. అదేవిధంగా క్యూలైన్ల యందు అవసరం మేరకు మరిన్నీ వాటర్ పాయింట్లను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు వాహనసేవలు జరిగే అక్కమహాదేవి అలంకార మండపాన్ని పరిశీలించారు. అన్నిచోట్ల కూడా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా అన్ని విద్యుత్ తీగలను క్షుణ్ణంగా పరిశీలించాలని అవసరమైనచోట్ల మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి. మురళీబాలకృష్ణ, యం. నరసింహారెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారులు కె. వెంకటేశ్వరరావు, బి.మల్లికార్జునరెడ్డి, నీటిసరఫరా మరియు విద్యుత్ విభాగాల ఇంఛార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి.వి. సుబ్బారెడ్డి, పి.చంద్రశేఖరశాస్త్రి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## చివరి రోజు 122 నామినేషన్ల దాఖలు

-కాంగ్రెస్ 39, బిజెపి 28, బీఆర్ఎస్ 33, బీఎస్పీ2, స్వతంత్రులు 5, గురు
-చివరి అరగంటలో పలువురు కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు..
-కేంద్రాన్ని పరిశీలించిన జనరల్ అబ్జర్వర్-సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల నామినేషన్ కేంద్రంలో చివరి రోజు శుక్రవారం 122 నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ నుంచి 39, బిజెపి నుంచి 29, బిఆర్ఎస్ నుంచి 33, బీఎస్పీ నుంచి2, ఎంఐఎం నుంచి ఒకరు, ఎంబీటీ నుంచి ఒకరు, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి నలుగురు, జనసేన పార్టీ నుంచి ఇద్దరు, స్వతంత్రులు 5 గురు తమ మద్దతు దారులతో కలిసి వచ్చి నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు. నామినేషన్ల దాఖలు చివరి రోజు కావడంతో అన్ని పార్టీల వారు స్వతంత్ర అభ్యర్థులు పెద్ద ఎత్తున బ్యాండు లతో ఊరేగింపుగా నామినేషన్ల కేంద్రానికి తరలివచ్చారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జంబి హనుమాన్ ఆలయం నుంచి బిజెపి అభ్యర్థులతో కలిసి ఓపెన్ టాప్ జీపులో ర్యాలీగా వచ్చారు. చివరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యాయి. నామినేషన్ల కేంద్రాన్ని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి, సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా పరిశీలించారు. కేంద్రంలోని ఆర్వోలకు పలు సూచనలు చేశారు. చివరి రోజు కావడంతో సీఐ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్సై అప్పారావు తో పాటు సబ్ డివిజన్ లోని ఎస్ఐ లతో గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. నామినేషన్ల కేంద్రం వద్ద మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కొంతసేపు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. చివరి క్షణంలో కాంగ్రెస్ తరఫున ఏబి శ్రీనివాస్ చిన్నా సతీమణి శ్రీదేవి, మారుతి రెడ్డి సతీమణి జ్యోతి రెడ్డి, సంజయ్ సింగ్ బబ్లు సతీమణి స్వాతి సింగ్ బబ్లు చైర్మన్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసి అందర్నీ ఆశ్చర్యపరిచారు.







## రైతుల వద్దకే జీవ వనరులు ఉత్పత్తులు

ప్రకృతి వ్యవసాయం రైతులకు అందుబాటులో...

**నంద్యాల ప్రతినిధి జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లాలో కొన్ని సంవత్సరాల క్రితం ప్రకృతి వ్యవసాయానికి కావాల్సిన జీవ వనరులు లభించడం రైతులకు చాలా కష్టంగా ఉండేది. గ్రామాల మధ్య తిరిగి, అరకొర నాణ్యతతో, అధిక ధరలకు ఇంపుట్స్ కొనడం తప్ప మరో మార్గం ఉండేది కాదు. రైతులు "మా గ్రామంలోనే నాణ్యమైన ఇంపుట్స్ దొరికితే ఎంత బాగుంటుందో!" అని రైతులు అనుకునే రోజులు ఇప్పుడు మారిపోయాయి. ఈ నేపథ్యంలోనే గ్రామాల్లోనే జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ద్వారా దీ=జలు ఏర్పడటం రైతుల జీవితాల్లో నిజమైన మార్పుకి నాంది పలికింది. వ్యవసాయ రంగంలో పెట్టుబడులను తగ్గించడానికి, రైతులను సంపన్నులు చేయడానికి, ప్రజల ఆరోగ్యం కాపాడడానికి మరియు వాతావరణంలో అనుకూలమైన మార్పులు తేవడానికి, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు చేపట్టిన ప్రకృతి వ్యవసాయాన్ని నంద్యాల జిల్లాలో విస్తరింపచేయడానికి జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ద్వారా శిక్షణ పొందిన బీ ఆర్ సి యజమానులు కొత్త విధానాలు అవలంబిస్తూ ప్రకృతి వ్యవసాయ విస్తరణకు తోడ్పడుతున్నారు. జిల్లా మరియు డివిజన్ స్థాయిలో శిక్షణ పొందిన బీ.ఆర్. సి యజమానులు, రైతుల పొలాల వద్దకే నేరుగా వెళ్లి వారికి కావలసిన జీవ ఉత్ప్రేరకాలు వివిధ రకాలైన తెగుళ్ళ నివారణకు కషాయాలు పొలం వద్దనే తయారు చేయడం లేదా బిఆర్సి నుంచి అక్కడికే చేర్చడం పై ఒప్పందం చేసుకొని అందుబాటులోకి తెస్తున్నారు. లింగాకర్షక బుట్టలు మరియు పసుపు, తెలుపు పల్లాలు మొదలగు వాటిని పొలంలో పెట్టడానికి వెనుకాడడంలేదు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ద్వారా శిక్షణ పొందిన బీ ఆర్ సి యజమానులు, డోన్?లోని శ్రీ గిడ్డాంజనేయ బి ఆర్ సి , ఆత్మకూరు లోని శ్రీ సుభాష్ పాలేకర్ బి ఆర్ సి , కోవెలకుంట్లలో సదానంద బి ఆర్ సి , ఆళ్ళగడ్డ డివిజన్?లో జిలెల్ల గ్రామంలోని మణికంఠ బి ఆర్ సి, నందికొట్కూరు డివిజన్?లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గో-ఆధారిత బి ఆర్ సి, అలాగే నంద్యాల డివిజన్?లోని అయ్యప్ప బిఆర్సిలు స్థాపించి వివిధ రకాల జీవ వనరులను తయారు చేస్తూ, జిల్లా వ్యాప్తంగా వందల గ్రామాల్లోని వేలాది మంది రైతులకు సమగ్రంగా సేవలందిస్తున్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఈ డి ఆర్ సి లు



స్థాపించబడ్డాక నాణ్యమైన జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నాస్త్రం వంటి కషాయాలు రైతులకు సరసమైన ధరలకు అందుబాటులోకి వచ్చాయి. ఈ బి ఆర్ సి కేంద్రాలు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయానికి కొత్త ఊపిరి పోశాయి. వేలాది మంది రైతులు ఈ బిఆర్సి ల వల్ల లాభపడ్డారు. ఈ మార్పును స్వయంగా గ్రౌండ్ లో చూసిన ముఖ్యులలో జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ రాజకుమారి ఘనియా ముఖ్యులు. ఇటీవల జిలెల్ల గ్రామంలోని కర్రెద్దుల బాల మద్దిలేటి మణికంఠ బి ఆర్ సి కి కలెక్టర్ మేడమ్ చేసిన సందర్శన అక్కడి వాతావరణాన్ని పూర్తిగా మార్చింది. ఇన్పుట్ తయారీ విధానం, నిల్వ విధానం, గ్రామ రైతుల స్పందన అన్నింటిని పరిశీలించి మేడమ్ చాలా హర్షం వ్యక్తం చేశారు. గ్రామ మహిళా సంఘాలు, స్థానిక నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా మేడమ్ రైతులతో నేరుగా మాట్లాడి ప్రకృతి వ్యవసాయ ప్రయోజనాలు వివరించారు. మేడమ్ మాట్లాడుతూ "గ్రామాల్లోనే ఇలాంటి బిఆర్సి లు ఉండటం వల్ల రైతుల ఖర్చులు భారీగా తగ్గుతున్నాయి. రైతు పొలం పచ్చగా ఉండాలి అంటే ఇన్పుట్స్ నమ్మకంగా, అందుబాటులో, సరైన ధరకు రావాలి. నంద్యాల జిల్లాలో ఈ బి ఆర్ సి లు నిజంగా లి'గ్రీన్ ఇంజిన్లు' గా పనిచేస్తున్నాయి. ప్రతి కేంద్రం ఎన్ ఎం ఎఫ్ లక్ష్యాలను నెరవేర్చడంలో అద్భుత పాత్ర పోషిస్తోంది" అని అభినందించారు. అధికారుల సందర్శనలు ఇక్కడితో ఆగలేదు - డీఈవో మురళీకృష్ణ, ఎం ఏ ఓలు, డిపిఎం శ్రీనివాసులు ఆడిటేసినల్ డిపిఎం అబ్దుల్ సలాం, ఎన్ ఎఫ్ ఏ ఎస్ కూడా వరుసగా ఈ కేంద్రాలను సందర్శించారు. ఎక్కడికెళ్లినా రైతుల స్పందన ఒకటే "మా ఊళ్లకు బి ఆర్ సి వచ్చిన తర్వాత ప్రకృతి వ్యవసాయం మాకు దగ్గరైంది...మాకు ధైర్యం వచ్చింది. బీఆర్సి యజమానులు నేరుగా మా పొలం వద్దకే వచ్చి మాకు కషాయాలు అందిస్తున్నారు." ఇప్పుడు ఈ బి ఆర్ సి లు కేవలం జీవ వనరుల కేంద్రాలు మాత్రమే కావు; ఎస్ హెచ్ జి మహిళలకు ఉపాధి, ఆన్?లైన్ విక్రయాల పథకాలు, కోల్డ్ ప్రెసింగ్ యూనిట్లు, రైస్ మిల్లులు, డివిజన్ వైడ్ ప్రచారాలు - ఇవి అన్నీ ప్లాన్ చేసుకుంటూ రైతు సేవలో కొత్త అధ్యాయాన్ని రాస్తున్నాయి. అంతేకాదు, రైతులు ప్రకృతి వ్యవసాయంతో పండించిన ధాన్యం కూడా ఇదే బిఆర్సి యజమానులు రైతుల నుంచి కొనుగోలు చేసి రాష్ట్రవ్యాప్తంగా గిట్టుబాటు ధరలకు విక్రయిస్తున్నారు. తద్వారా చిన్న రైతుకు కూడా స్థిరమైన ఆదాయం కలిగించే మార్కెట్?ను సృష్టిస్తున్నారు. భవిష్యత్?లో డి మార్ట్ లా రైతులకు కావాల్సిన ప్రతీదీ అందించే ప్రకృతి వ్యవసాయ సూపర్ మార్కెట్లు స్థాపించాలని కూడా చాలా మంది బి ఆర్ సి యజమానులు సంకల్పం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఇన్పుట్ కోసం దూరం వెళ్లాల్సిన రైతులు... ఈరోజు "మన గ్రామంలోనే, నాణ్యమైనదే, సరైన ధరకే దొరుకుతోంది" అని సంతోషంగా చెబుతున్నారు.


బీజామృతంతో నారు శుద్ధి చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది..



## "వాసవి క్లబ్ బిబిపేట ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు"



**జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** జనవరి 30 గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ బిబిపేట ఆధ్వర్యంలో బస్టాండు వద్దగల మన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది, తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు బ్రెడ్స్ పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మురికి శ్రీనివాస్, కార్యదర్శి రెడ్డి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి జుర్రీగల శ్రీనివాస్, వైస్ గవర్నర్ బాశెట్టి నాగేశ్వర్, జోన్ చైర్మన్ తుదుపునూరి నాగభూషణం మరియు గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయినాథ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బ యాదగిరి, కార్యదర్శి శ్రీనివాస్, చంద్రశేఖర్, వెంకటేశం, బైరయ్య, రాజశేఖర్,రాజేందర్, బాలచంద్రం, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు


## కుల సంఘాల ఆధ్వర్యంలో దోమకొండలో ఊర పండగ ప్రారంభం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఊర పండగ ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని కుల సంఘాలు ఐక్యతతో శుక్రవారం ప్రారంభమైంది. గ్రామంలో శుక్రవారం ఊరడమ్మ, ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ, కట్ట మైసమ్మ, వందలాది సంవత్సరాల క్రితం పురాతన రాతితో నిర్మించిన బురుజు వద్ద గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలను పూజించారు. చల్లటి అంబలి చేయడం, ముడుపులు కట్టి, గ్రామ దిగ్బంధం చేశారు. అమ్మవార్లకు తరతరాలుగా చేస్తున్న విగ్రహాలు, రత్నాలు, ఏనుగులు, ఆయుధాలు వంటి వినూత్న తరహాలో అమ్మవారిలకు అలంకరణ చేయడం జరుగుతుంది. సాయంత్రం బోనాలు తీయడం, ఆదివారం గ్రామ పొలిమేరలకు వెళ్లి విందులు చేసుకోవడం జరుగుతుంది. శుక్రవారం స్థానిక చాముండేశ్వరి ఆలయం నుండి పోతరాజుల విన్యాసాలతో, డప్పు వాయిద్యాలతో, రంగసానిల నినాదాలతో ఊరంతా మారుమ్రోగింది. ఐదు రోజులపాటు జరిగే ఊర పండగ ఉత్సవాలు ఎప్పుడు లేని విధంగా దోమకొండ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని జరుపుకుంటున్నారు.

## కలెక్టర్కు ఏ ఫామ్ అందజేసిన సిపిఎం, బిఆర్ఎస్ నాయకులు





**భువనగిరి జనవరి 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలలో బిఆర్ఎస్, సిపిఎం పార్టీ తరపున బదిలోకి దిగిన అభ్యర్థులకు సంబంధించిన ఏ ఫారాలను శుక్రవారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ లు జిల్లా కలెక్టర్ కు వేరువేరుగా అందజేశారు....

## దారుణంగా పడిపోయిన గాలి నాణ్యత....



**హైదరాబాద్ జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాలను సైతం హైదరాబాద్ మహానగరం అధిగమించింది. మోస్ట్ పొల్యూటెడ్ పట్టణంగా మారుతున్న హైదరాబాద్. గాలి నాణ్యత సూచిక ప్రకారం నగరంలోని పలు ప్రాంతాలలో పిఎం 2.5, పీఎం 10 కణాలు అనుమతించ తగిన స్థాయి కంటే మూడు నుండి నాలుగు రెట్లు ఎక్కువగా నమోదవుతున్నట్లు తాజాగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వెల్లడించింది. ఇటీవల సికింద్రాబాద్ పరిధిలో గాలి నాణ్యత సూచి అత్యంత ప్రమాదకరంగా 240 కి చేరుకోగా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నివేదిక ప్రకారం నగరంలోని కొన్ని ప్రాంతాలలో కాలుష్య తీవ్రత అత్యంత ప్రమాదకరస్థాయిలో ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పేను ప్రమాదాలు తప్పని వెల్లడించింది...

## 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా భీమనపల్లి లింగమ్మ శేఖర్ నామినేషన్ దాఖలు...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మున్సిపాలిటీ జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా శ్రీమతి భీమనపల్లి లింగమ్మ శేఖర్ తన నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని, తమను గెలిపిస్తే వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అభ్యర్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు..

## తెలుగు టీచర్ నియమించాలని కోరుతూ ధర్నా...!





**ప్రతినిధి కురుపాటి గణేష్ మునుగోడు మండలం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ మునుగోడు మండలం పలివెల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు నెలల నుండి తెలుగు టీచర్ లేకపోవడం వలన ధర్నా చేస్తూ ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి గోపగోని ఉదయ్ కుమార్ మాట్లాడుతూ పలివెల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గత మూడు నెలలుగా తెలుగు టీచర్ లేకపోవడం వలన విద్యార్థులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు అదేవిధంగా డీఈవో బిక్షపతి గారిని పలుమార్లు కలిసి విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్టుగా విద్యార్థులతో చెలగాటమాడుతున్న డివో గారు కనీస స్పందన కూడా కరువైపోయిందని వారన్నారు అదేవిధంగా తెలుగు టీచర్ తొందరగా నియమించాలని అదేవిధంగా విద్యార్థులకు ఎగ్జామ్స్ దగ్గర పడుతుండడంతో ఎవరికి చెప్పుకోలేని దీన స్థితిలో ఉన్నారని తొందరగా స్పందించి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని తెలుగు టీచర్ నియమించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు డిమాండ్ చేశారు మరియు ఎంఈఓ గారిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు మూడు గంటల పాటు హెడ్మాస్టర్ రూమ్లో నిర్బంధం చేసి నిరసన వ్యక్తపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెరుకు సైదులు ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షుడు గోసుకొండ మల్లేష్ సిపిఐ గ్రామ కార్యదర్శి ఆనగంటి నరసింహ గ్రామ పెద్దలు నాయకులు మాధగోని మల్లయ్య దాడి జితేందర్ రెడ్డి కొండూరు మల్లికార్జున్ వరికుప్పల శంకర్ పంతంగి గోపాలు గజ్జల నాగరాజు నాతీ రమేష్ జెట్టి మల్లయ్య గోసుకొండ రవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ఒకటో వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన : వడ్డేపల్లి సుస్మిత భాస్కర్ సాగర్...!



**చండూరు మున్సిపాలిటీ జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** చండూరు మున్సిపాలిటీ 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా శ్రీమతి వడ్డేపల్లి సుష్మిత భాస్కర్ సాగర్ గురువారం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆమె ఒకటో వార్డు అభ్యర్థిగా తనను కౌన్సిలర్ గా గెలిపించగలరని ఓటర్లను కోరారు..

## 6 వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ బి.ఎస్.రావు నామినేషన్ దాఖలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ (ఇందిరా నగర్ కాలనీ) నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రముఖ చెవి,ముక్కు,గొంతు వైద్యులు డాక్టర్ బి.ఎస్.రావు నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఆయనకు మద్దతు తెలిపారు. డాక్టర్ బి.ఎస్.రావు వైద్య రంగంలో అనేక సంవత్సరాల అనుభవం కలిగిన వ్యక్తిగా ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. ముఖ్యంగా పేదలు,మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించడం ద్వారా విశేష ఆదరణ సంపాదించారు. ప్రజాసేవను మరింత విస్తృతంగా కొనసాగించాలనే సంకల్పంతో రాజకీయ రంగంలోకి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఎస్. రావు మాట్లాడుతూ...6వ డివిజన్ పరిధిలో తాగునీరు,పారిశుధ్యం, రహదారులు,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలతో పాటు ఇందిరా నగర్ కాలనీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువ నాయకులు,మహిళా విభాగం ప్రతినిధులు,స్థానిక కార్యకర్తలు పాల్గొని డాక్టర్ బి.ఎస్. రావుకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## రూపాయి పతనంపై దిగుమతిదారుల బెంబేలు...!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** డాలర్‌తో రూపాయి పతనం ఆర్థికవేత్తలతో పాటు ప్రభుత్వాన్నీ కలవర పరుస్తోంది. ప్రస్తుతం డాలర్‌తో రూపాయి మారకం రేటు గతంలో ఎన్నడూ లేని విధంగా ? 92 స్థాయికి పడిపోయింది.డాలర్ తో రూపాయి పతనం ఆర్థికవేత్తలతో పాటు ప్రభుత్వాన్నీ కలవర పరుస్తోంది. డాలర్‌తో రూపాయి మారకం రేటు గతంలో ఎన్నడూ లేని విధంగా ? 92 స్థాయికి పడిపోయింది. మన దేశానికి ప్రధాన దిగుమతులపైన ముడి చమురు, బంగారం, వెండి, వంటనూనెలు, రసాయన ఎరువులు, ఎలెక్ట్రానిక్ వస్తువుల దిగుమతులు మరింత భారం కానున్నాయి. విదేశీ విద్య, విదేశీ ప్రయాణాలపైనా మరింత ఖర్చు చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుదలకు దారితీస్తుందని ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అదనపు కలెక్టర్ కు ఏ ఫామ్ అందజేస్తున్న బీ ఆర్ ఎస్ నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మున్సిపాలిటీ కు సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ ఏ ఫామ్ లను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం జిల్లా అదన కలెక్టర్ కు అందజేశారు. కామారెడ్డి నియోజకవర్గంకు సంబంధించిన కామారెడ్డి మున్సిపాలిటీ కౌన్సిలర్లకు సంబంధించిన బాధ్యతలను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఆర్డర్ కాపీని అదనపు కలెక్టర్కు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపి గౌడ్, జూకంటి మోహన్ రెడ్డి, గూడెం బాల్ రాజ్, బిక్కాజి బలవంత రావులు పాల్గొన్నారు.

## దోపిడీ రహిత సమాజ నిర్మాణమే శ్రీనివాస్ రెడ్డికి మనమిచ్చే ఘన నివాళి

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు మున్నా లక్ష్మి కుమార్ ఉద్ఘాటన
- మొండికుంటలో కొల్లు శ్రీనివాస్ రెడ్డి విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు



**అశ్వాపురం, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో దోపిడీ రహిత సమాజ నిర్మాణమే అమరజీవి కామ్రేడ్ కొల్లు శ్రీనివాసరెడ్డి లక్ష్యంమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు మున్నా లక్ష్మి కుమారి అన్నారు.శుక్రవారం ఉదయం మొండికుంటలోని సిపిఐ కార్యాలయం వద్ద కొల్లు శ్రీనివాస్ రెడ్డి విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించిచారు. అనంతరం సిపిఐ మండల సహాయ కార్యదర్శి కమటం సురేష్ అధ్యక్షతన జరిగిన 11వ వర్ధంతి సభలో వారు ప్రసంగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు బలమైన ప్రజా పోరాటాలకు నిలువుటద్దం నిర్మించి,అనతి కాలలంలో మృత్యువడి చేరారని, శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కవటం వెంకటేశ్వరరావు,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రెడ్డి అరుణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, పిఎసిఎస్ మాజీ ఉపాధ్యక్షులు కమటం సురేష్,కోడి వెంకన్న, కొడాలి వెంకటేశరిరరావు,శిషన్ శ్రీద్రక్షలు,దంతాల జగదీష్,కొల్లు ఆశా కుమారి,తేమిటం సంగు, పగిడిపల్లి సమ్మయ,కరటం అంజయ్య,మంగళశిరిర మౌనిక, మద్రి వెంకటరెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువతను డిజిటల్ వ్యసనం పెను సంక్షోభానికి దారితీస్తోంది

ఆర్థిక సర్వేలో కేంద్రం ఆందోళన...



**ఆలేరు జనవరి 30. (అఖండభూమి న్యూస్):** దేశంలో విద్యార్థులు, యువతలో డిజిటల్ వ్యసనం ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారుతుందని కేంద్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఇది మానసిక సంక్షోభానికి, చదువులు, పని సామర్థ్యం పై ప్రతికూల ప్రభావానికి దారితీస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2025, 26 లో వెల్లడైందని ప్రకటించారు. డిజిటల్ పరికరాల మితిమీరిన వినియోగం వల్ల యువతలో చదువుపై ఏకాగ్రత తగ్గడం, పనితీరు దెబ్బ తినడం, నిద్రలేమి (స్లిప్ డెట్) వంటి సమస్యలు పెరుగుతున్నాయని ఆ సర్వే పేర్కొన్నట్లు తెలిపారు. ముఖ్యంగా 15 నుండి 24 ఏళ్ల వయసు గల వారిలో సోషల్ మీడియా వ్యసనం అధికంగా ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో ఆన్లైన్ గేమ్లకు అలవాటు పడటం వలన ఆందోళన, డిప్రెషన్, ఆత్మాన్యూనత వంటి మానసిక సమస్యలు పెరుగుతున్నాయని సర్వే హెచ్చరించినట్లు చెప్పారు. ఇతరులతో తమను పోల్చుకోవడం, నిరంతరం స్క్రోలింగ్ చేయడం, యువత మానసిక ఆరోగ్యం పై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆ సర్వే వివరించినట్లు తెలిపారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మానసిక ఆరోగ్య సహాయం కోసం ప్రారంభించిన తొలి మానస్ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 32 లక్షల ఫోన్ నెంబర్లు సేకరించినట్లు చెప్పారు. సాంకేతిక వ్యసనానికి చికిత్స అందించేందుకు బెంగళూరులోని నిమ్హాన్స్ లో షట్ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపింది. ఆన్లైన్ గేమింగ్ ను నియంత్రించేందుకు 2025 లో ప్రత్యేక చట్టం అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. డిజిటల్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదని పేర్కొన్న సర్వే, ప్రత్యమ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని సూచించింది. పాఠశాలలో డిజిటల్ వెల్నెస్ పై అవగాహన కల్పించే పార్టీ అంశాన్ని ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా పలువురు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆఫ్లైన్ యూత్ హబ్ ఏర్పాటు చేయాలని సూచించింది. యువత భవిష్యత్తు బలోపేతానికి, శారీరక, మానసిక ఆరోగ్యం పై సమగ్ర దృష్టి అవసరమని ఆర్థిక సర్వే ఈ సందర్భంగా స్పష్టం చేసింది....


## మున్సిపాలిటీలో బీఆర్ఎస్కు 'బిగ్ షాక్'...!

కాంగ్రెస్ గూటికి కోడి వెంకన్న దంపతులు!

రాజన్న చొరవతో కలిసిన 'కోడి బ్రదర్స్'..15 ఏళ్ల వైరానికి శుభం కార్డు

ఆసక్తికరమైన, భావోద్వేగభరితమైన సన్నివేశం





**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మున్సిపాలిటీ జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మున్సిపాలిటీ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది..రాబోయే మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. చండూరులో బలమైన నేతగా సన్ షైన్ విద్యాసంస్థల చైర్మన్ గా గుర్తింపు పొందిన మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, ఆయన సతీమణి, డిసిసిబి మాజీ డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మును గోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోడి వెంకన్న దంపతులను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. చండూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో పార్టీ బలోపేతంలో వీరి చేరిక కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ రాజకీయ చేరికలో ఒక ఆసక్తికరమైన, భావోద్వేగభరితమైన సన్నివేశం చోటుచేసుకుంది. రాజకీయ నాయకుడిగానే కాకుండా.. మనుషుల మధ్య బంధాలను కలిపే వ్యక్తిగా రాజగోపాల్ రెడ్డి తన ప్రత్యేకతను చాటుకున్నారు. గత 15 ఏళ్లుగా కోడి వెంకన్న మరియు వారి సోదరుడి (కోడి బ్రదర్స్) మధ్య తీవ్రమైన కుటుంబ, వ్యక్తిగత విభేదాలు ఉన్నాయి. ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తనదైన రాజకీయ చతురతతో, పెద్దరికం వహించి ఇద్దరినీ కూర్చోబెట్టి మాట్లాడారు..అన్నాదమ్ముల మధ్య ఉన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, వారిద్దరినీ కలిపారు. రాజన్న చొరవతో 15 ఏళ్ల తర్వాత కోడి బ్రదర్స్ ఒక్కటవ్వడం స్థానికంగా చర్చనీయాంశమైంది. కుటుంబాలను కలిపిన నాయకు డిగా రాజగోపాల్ రెడ్డిపై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. చండూరు మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కోడి వెంకన్న దంపతుల నిష్క్రమణ బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ అని విశ్లేషకులు భావిస్తున్నారు. విద్యాసంస్థల అధినేతగా మాజీ కౌన్సిలర్గా ప్రజల్లో మంచి పట్టున్న వెంకన్న కాంగ్రెస్లో చేరడంతో చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా మరియు మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## శాంతి భద్రతల పరిరక్షణకై పటిష్టా చర్యలు...

సీఐ యాలాద్రి....



**ఆలేరు జనవరి 30.(అఖండభూమి న్యూస్):** ప్రస్తుత మున్సిపల్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆలేరు సిఐ యాలాద్రి అఖండభూమి న్యూస్ ప్రతినిధితో చెప్పారు. శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువత ఆన్లైన్, మాదకద్రవ్యాల వినియోగం వలన తమ జీవితాలను పెను ప్రమాదంలోకి నెట్టు వేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలను ఉన్నత అధికారుల సూచనల మేరకు ఇప్పటికే అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు....

## మైక్రోసాఫ్ట్‌కు భారీ షాక్.. గంటల్లోనే రూ.36 లక్షల కోట్ల నష్టం..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ స్టాక్ మార్కెట్‌లో తీవ్ర నష్టాన్ని చవిచూసింది. కంపెనీ వాల్యుయేషన్ ఒక్కరోజులోనే 12 శాతం పడిపోవడంతో 400 బిలియన్ డాలర్లకుపైగా నష్టం వాటిల్లింది. ఇది భారతీయ కరెన్సీలో రూ.36 లక్షల కోట్లకుపైగా ఉండగా, స్టాక్ మార్కెట్ చరిత్రలోనే రెండో అతిపెద్ద ఒక్కరోజు నష్టంగా నమోదైంది. గతేడాది జనవరిలో ఎన్విడియా 593 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసిన విషయం తెలిసిందే.

## నామినేషన్ దాఖలు చేసిన పోరెడ్డి



**ఆలేరు జనవరి 30. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు స్థానానికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోరెడ్డి శ్రీనివాస్ జయ శుక్రవారం నాడు ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రజలు సహకరించి, అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థులకు పరిశ్రమలపై ప్రత్యక్ష అవగాహన

గండీడ్ పీఎం శ్రీ పాఠశాల ఇండస్ట్రియల్ టూర్ విజయవంతం




**గండీడ్. జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** గండీడ్ మండలం కేంద్రంలోని పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిశ్రమలపై ప్రత్యక్ష అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన ఇండస్ట్రియల్ టూర్ విజయవంతంగా ముగిసింది. పాఠశాల విద్యా కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులను పారిశ్రామిక రంగానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ టూర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా దివిటీపల్లి గ్రామ పరిధిలో ఉన్న ప్రతిష్టాత్మక అమర రాజా బ్యాటరీ కంపెనీని విద్యార్థులు సందర్శించారు. అక్కడ బ్యాటరీల తయారీ విధానం, వినియోగించే ముడి పదార్థాలు, నాణ్యత ప్రమాణాలు, భద్రతా చర్యలపై అధికారులు వివరించారు. పరిశ్రమలో జరుగుతున్న ఆధునిక సాంకేతిక విధానాలను ప్రత్యక్షంగా చూసిన విద్యార్థులు ఆసక్తితో అనేక ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అడ్డాకుల సమీపంలో ఉన్న ప్రగతి కాటన్ మిల్లును సందర్శించారు. పత్తి నుంచి దారంగా మారే ప్రక్రియ, యంత్రాల పని తీరు, కార్మికుల భద్రతా చర్యలు, ఉత్పత్తి వ్యవస్థపై అక్కడి సిబ్బంది సమగ్రంగా వివరించారు. ఈ సందర్శన ద్వారా పరిశ్రమల పనితీరు, ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కలిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ ఇండస్ట్రియల్ టూర్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి రుద్రారం జనార్ధన్, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, గంట శ్రీనివాస్, కృష్ణయ్య, తిరుపతయ్య, శివకుమార్, మంజుల, లీలావతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలకు ఇలాంటి విజ్ఞాన యాత్రలు దోహదపడతాయని, పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాయోగిక జ్ఞానం అందించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు కూడా ఈ టూర్ తమకు ఎంతో ఉపయోగపడిందని, పరిశ్రమలపై అవగాహన పెరిగిందని ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రజా యుద్ధ నౌక , ప్రజా గాయకుడు గద్దర్ జయంతి

సాహితీ వేదిక అధ్యక్షులు డాక్టర్ చిలుమూల బాల్ రెడ్డి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** ప్రజా యుద్ధనౌక ,ప్రజా గాయకుడు తెలంగాణ కన్న ముద్దుబిడ్డ గద్దర్ జయంతి సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ లో పుడమి సాహితీ వేదిక అధ్యక్షులు డాక్టర్ చిలుముల బాల్ రెడ్డి అధ్యక్షతన,పాన్ ఇండియన్ అసోసియేషన్ అధ్యక్షులు డా.అద్దంకి రాజా యోనా పాల్గొన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాదారు. గద్దర్ తనయ,తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ జి.వి.వెన్నెల ,గద్దర్,కేంద్ర మాజీ మంత్రివర్యులు డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి, ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రొయ్యూరు, శేషసాయి,కవులు, కళాకారులు ,పురస్కార గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని శుక్రవారం ఇంచార్జి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి సందర్శించి పరిశీలించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో గత బుధవారం నుంచి మూడు రోజులుగా నామినేషన్ల స్వీకరణ జరుగుతున్నదని తెలిపారు. ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల ఉపసంహరణ తేదీ 31వ తేదీ కాగా, తదుపరి ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు అందిన నామినేషన్ల సంఖ్య, నియమించిన ఆపరేటర్ల వివరాలు, అభ్యర్థుల సంఖ్య, ఫీజు, =జూ బృందాల ఏర్పాటు, శిక్షణ తరగతుల నిర్వహణ, వెబ్‌కాస్టింగ్ సదుపాయం, ప్రింటింగ్ ప్రెస్ వివరాలు, బ్యాలెట్ బాక్సుల సరఫరా తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, =జూ వీణ,మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తహసీల్దార్ జితేందర్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగాపూర్ జాతర విధి నిర్వహణ లో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్






**జాడి దిలీప్ కుమార్ జిల్లా ఇంచార్జి ప్రతినిధి రెబ్బెన జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా, రెబ్బెన మండలం, గంగాపూర్ జాతరకు 282 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తో పటిష్ట పోలీసు బందోబస్తు. రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో నిర్వహించనున్న గంగాపూర్ జాతర సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించాలని కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ సూచించారు. ఈ సందర్భంగా గంగాపూర్‌లో పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక డ్యూటీ సమావేశం (బ్రీఫింగ్) నిర్వహించి మాట్లాడారు. జాతరకు భారీగా భక్తులు హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహించాలని ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై నిఘా పెంచాలని అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా సిద్ధంగా ఉండాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్నేహపూర్వకంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని, కేటాయించిన విధులలో సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. గంగాపూర్ జాతరను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ జాతర కు 282 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తో పటిష్ట పోలీస్ బందోబస్తు నియమిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పి వాహీదుద్దీన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, రెబ్బెన సిఐ సంజయ్, ఎస్సై వెంకటకృష్ణ, వాంకిడి సీఐ సత్యనారాయణ, ఆర్. ఐ అంజన్న, తీర్యాని ఎస్. ఐ వెంకటేష్, ఇతర ఎస్సైలు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పీటీ ఉష కుటుంబంలో విషాదం..!

బిభర్త 'శ్రీనివాసన్' ..

కన్నుమూత..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** భారత ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు .. లిపీటీ ఉష కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బిఆమె భర్త ... వి.శ్రీనివాసన్ (68) శుక్రవారం తెల్లవారుజామున .. లికన్నుమూశారు. ఒక్కసారిగా .. కుప్పకూలడంతో ఆయన్ను ఆస్పత్రికి తరలించగా. అప్పటికే లిమరణించినట్టుగా వైద్యులు ధ్రువీకరించారు. బివీరిది .. ప్రేమ పెళ్ళి, సెంట్రల్ ఫోర్స్ లో , ఇన్స్పెక్టర్ గా ... లివి.శ్రీనివాసన్ పనిచేశారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గాంధీజీ వర్ధంతి వేడుకలు

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం

ఆ మహనీయుని సేవలు మరువలేనివి

ప్రిన్సిపల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్



**బెల్లంపల్లి జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీడపీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2ల ఆధ్వర్యంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం సత్యం,అహింస అనే ఆయుధాలతో జీవిత చరమాంకం వరకు పోరాడి దేశానికి స్వాతంత్రం రావడంలో కీలక పాత్ర పోషించిన ఆ మహనీయుని సేవలు మరువలేనివని అన్నారు. మహాత్మా గాంధీ చూపిన బాటలో మనమంతా నడవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్, బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ, విద్యార్థులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయనను స్మరించుకుంటూ కొద్దిసేపు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎంఎ రేష్మా,గజెల్లి మోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు, సూపర్డెంట్ పి.శ్రీనివాస్ బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు...

## గంగాపూర్ జాతర కు పటిష్ట పోలీస్ భారి బందోబస్త్ ఏర్పాట్లు

జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐ.పి.ఎస్..



**జాడి దిలీప్ కుమార్ జిల్లా ఇంచార్జి ప్రతినిధి రెబ్బన జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా, రెబ్బెన మండలం లోని గంగాపూర్ జాతర కోసం,ఆలయ ప్రాంగణం, పార్కింగ్ స్థలాలు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు పరిశీలన, పకడ్బందీ ఏర్పాటు చేయాలనీ పోలీస్ అధికారులకు సూచించిన ఎస్పీ.రెబ్బెన మండలం గంగాపూర్ లో ఈ నెల 31 నుండి రెండు రోజుల పాటు నిర్వహించే శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతరకు పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. గురువారం రోజు గంగాపూర్ జాతర గురించి దేవాలయా ప్రాంగణం, పరిసర ప్రాంతాలను, పార్కింగ్ స్థలాలు సందర్శించి జాతరను సాఫీగా నిర్వహించేందుకు కృషి చేయాలనీ పోలీస్ అధికారులకు ఆదేశించారు. గుంపుల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవలు, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలు, సున్నిత ప్రాంతాలలో తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కమిటీతో పాటు ఇతర శాఖలతో సమన్వయం చేసుకోని, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. పోలీసులకు సహకరించి, సూచనలను పాటించడం ద్వారా జాతర విజయవంతానికి తోడ్పడాలని ప్రజలను కోరారు. ఎస్పీ వెంట రెబ్బెన సీఐ సంజయ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్ ఉన్నారు.

## కబడ్డీ, రంగోలి పోటీల్లో ప్రతిభ చాటిన కురుపాటి వశిష్ట శ్రీ - బహుమతుల ప్రధానం..!




**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలోని స్థానిక మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన క్రీడలు మరియు సాంస్కృతిక పోటీలలో కురుపాటి వశిష్ట శ్రీ విశేష ప్రతిభ కనబరిచారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన కబడ్డీ మరియు రంగోలి (ముగ్గుల పోటీలు) విభాగాలలో విజేతగా నిలిచిన వశిష్ట శ్రీకి ఘనంగా బహుమతుల ప్రధానం జరిగింది..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ పద్మలత, మరియు ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన ల చేతుల మీదుగా వశిష్ట శ్రీ బహుమతులను అందుకున్నారు..ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడలు, కళల్లో రాణించడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, వశిష్ట శ్రీ వంటి విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు వశిష్ట శ్రీని అభినందించారు..

## చండూరు 9వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ అభ్యర్థిగా కలిమికొండ పారిజాత జనార్ధన్ నామినేషన్ దాఖలు...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మున్సిపాలిటీ జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ లోని తొమ్మిదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కలిమికొండ పారిజాత జనార్ధన్ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు..ఈ సందర్భంగా ఆమె 9వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించగలరని ఓటర్ మహాశయులను గెలిపించగలరని కోరారు..

## ఘనంగా మహాత్మా గాంధీ 78వ వర్ధంతి చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఘన నివాళులు



**గండీడ్ . జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి మాట్లాడుతూ గాంధీజీ జీవితం, ఆయన దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. గాంధీజీ అసలు పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని, ఆయన 1869 అక్టోబర్ 2న గుజరాత్ రాష్ట్రంలోని పోరుబందర్ గ్రామంలో కరంచంద్ గాంధీ--పుత్లిబాయి దంపతులకు జన్మించారని తెలిపారు. గాంధీజీ తండ్రి పోరుబందర్ సంస్థానంలో దివాన్‌గా పనిచేశారని, గాంధీజీ ప్రాథమిక విద్య రాజ్‌కోట్‌లో, ఉన్నత విద్య కతియవాడ్ పట్టణంలో పూర్తి చేశారని పేర్కొన్నారు. అనంతరం ఉన్నత చదువుల నిమిత్తం దక్షిణాఫ్రికాకు వెళ్లి అక్కడే తెల్లవారి అణచివేతకు వ్యతిరేకంగా తొలి పోరాటానికి నాంది పలికారని వివరించారు. 1915 జనవరి 9న భారతదేశానికి తిరిగి వచ్చిన గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని శాంతి, అహింస మార్గంలో నడిపిస్తూ యావత్ భారతదేశాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చారని తెలిపారు. అహింసనే ఆయుధంగా చేసుకొని దేశానికి స్వాతంత్రం సాధించడంలో కీలకపాత్ర పోషించిన మహానుభావుడిగా గాంధీజీ నిలిచారని పేర్కొన్నారు. 1948 జనవరి 30న నాథూరామ్ గాడ్సే చేతిలో గాంధీజీ హత్యకు గురైనప్పటికీ, ఆయన ఆశయాలు నేటికీ ప్రతి భారతీయుడికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, కె. వెంకటయ్యతో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొని గాంధీజీకి ఘన నివాళులర్పించారు.

## అన్ని వార్డులను కైవసం చేసుకోవాలి

ఎమ్మెల్యే పల్లా, పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామల పిలుపు...





**జనగామ జనవరి 30. (అఖండభూమి న్యూస్):** ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో జనగామ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కౌన్సిలర్ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకోవాలని జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి, జనగామ మున్సిపాలిటీ ఎన్నికల కోఆర్డినేటర్ క్యామ మల్లేశంలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు జనగామ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా, వార్డుల ఇంచార్జిలను వారు నియమించిన అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని స్థానాలను కైవసం చేసుకునేందుకు పార్టీ శ్రేణులు సన్నతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల







**యాదగిరిగుట్ట జనవరి 30. (అఖండభూమి న్యూస్):** ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల అభ్యర్థుల నామినేషన్ ర్యాలీ శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. భారీ జన సంద్రోహంతో సాగిన ఈ కార్యక్రమంలో బిర్లా ఐలయ్య పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నడిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల అభివృద్ధి ప్రజా ప్రతినిధుల చేతుల్లోనే ఉందని అన్నారు, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించగలిగేది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లేనని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. మున్సిపాలిటీలలో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణం, తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, మహిళా సంఘాల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయని పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని స్పష్టం చేశారు, అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను భారీ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ నామినేషన్ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని, ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించిందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ జెండాలు, నినాదాలతో పట్టణమంతా మార్మోగగా, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# తల మీదే రక్షణ మీదే,హెల్మెట్ ధారణ - ప్రాణ రక్షణ

సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ఆర్ టి ఏ భద్రాచలం



**భద్రాచలం, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** "తల మీదే రక్షణ మీదే" అనే సత్యాన్ని ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు గుర్తించి, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తన విలువైన ప్రాణాన్ని కాపాడుకోవాలని సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కోరారు.శుక్రవారం నాడు భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య,అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బి రాజశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది కార్యాలయంకు వచ్చిన వారి హెల్మెట్లకు "నన్ను ధరించు- నిన్ను రక్షిస్తా" అనే నినాదం గల రేడియం స్టిక్కర్లను అంటించి,హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు నాణ్యమైన హెల్మెట్‌ను తలకు సరిగ్గా ధరించి, మెడ వద్ద బెల్ట్ క్లిప్‌ను సరైన విధంగా పెట్టుకొని ప్రయాణం చేయాలని సూచించారు. హెల్మెట్‌ను సక్రమంగా ధరిస్తే, రోడ్డు ప్రమాదం జరిగిన సందర్భంలో కూడా తలకు తీవ్రమైన గాయాలు తగలకుండా ప్రాణాలను కాపాడుకోవచ్చని వివరించారు. మనము జీవించి ఉంటేనే మన కుటుంబానికి మనం రక్షణగా నిలబడగలమని, అందువల్ల హెల్మెట్ ధారణను ఒక అలవాటుగా మార్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని తెలిపారు. అలాగే మన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు కూడా హెల్మెట్ ప్రాధాన్యతను వివరించి, వారిని ఈ అలవాటుకు ప్రోత్సహించాలని కోరారు. "తల మీదే -- రక్షణ మీదే,హెల్మెట్ ధారణ -- ప్రాణ రక్షణ" అనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ ఎప్పటికీ మర్చిపోవద్దని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.అదేవిధంగా సెల్‌ఫోన్ ఉపయోగించి డ్రైవింగ్ చేయడం,మద్యం మత్తులో,నిద్ర మత్తులో,అతి వేగంతో వాహనాలు నడపడం ప్రమాదకరమని తెలిపారు.రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి,రోడ్డు ప్రమాదాలను అరికట్టి తమతో పాటు ఇతర రోడ్డు వినియోగదారుల విలువైన ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బి.రాజశేఖరరెడ్డి ఏ.ఎం.వి.ఐ,కానిస్టేబుల్ ఎన్.శివయ్య,సిబ్బంది భీముడుతో పాటు కార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

# చండూరు 10వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా ఐతరాజు మల్లేష్ నామినేషన్ దాఖలు...!


**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా సమస్యల పట్ల నిత్యం పోరాడే ఐతరాజు మల్లేష్ గారు నేడు తన నామినేషన్‌ను దాఖలు చేశారు..

**ప్రజల మనిషిగా గుర్తింపు...!**

ఐతరాజు మల్లేష్ గారు గతంలో ఇదే వార్డు నుండి వార్డు మెంబర్‌గా సేవలందించి ప్రజల మన్ననలు పొందారు. పదవిలో ఉన్నా, లేకున్నా ఎప్పుడూ జనం మధ్యే ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకుడిగా ఆయనకు వార్డు ప్రజల్లో మంచి పేరుంది. వార్డులోని ప్రతి సమస్యపై ఆయనకు పూర్తి అవగాహన ఉండటం, గతంలో చేసిన అభివృద్ధి పనులు ఆయనకు కలిసివచ్చే సూచనలు కనిపిస్తున్నాయి..

**మళ్ళీ అదే వార్డు నుండి పోటీ...!**

గతంలో వార్డు మెంబర్‌గా పనిచేసిన అనుభవంతో, ఈసారి కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. స్థానిక ప్రజలతో ఆయనకున్న విడదీయరాని అనుబంధం, సమస్యల పరిష్కారంలో ఆయన చూపే చొరవ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయన అభ్యర్థిత్వం వైపు మొగ్గు చూపింది. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఐతరాజు మల్లేష్



మాట్లాడుతూ.. "నా వార్డు ప్రజలే నా బలం. గతంలో వార్డు మెంబర్‌గా ఎలాగైతే సేవ చేశానో, కౌన్సిలర్‌గా గెలిపిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని" హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** సమాజంలోని అసమానతలను తొలగించి ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో పనిచేస్తోందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని వీవీ కన్వెన్షన్ హాల్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగవ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చరిత్రలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు జర్నలిస్టుల సహకారం లేకుండా సాధ్యపడలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కూడా జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు అందించే ఉద్దేశంతో జీవో నెంబర్ 252ను సవరించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడమే కాకుండా, అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ మంచిని మంచిగా, చెడును చెడుగా నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకురావాలని సూచించారు. సమాజాన్ని సరైన దిశలో నడిపించే బాధ్యత జర్నలిస్టులపై ఉందని తెలిపారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులను సంజీవ్ ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, మైత్రి యాదయ్య, బీసీ సంఘం



నాయకులు సారంగి లక్ష్మీకాంత్, టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు బండి విజయ్ కుమార్, వాకిటి అశోక్ కుమార్, యాదగిరి, గండిటి నర్సింలు, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు మున్సిపల్ బరిలో జనసేన దూకుడు... భారీ ర్యాలీతో నామినేషన్లు దాఖలు

**మహబూబ్‌నగర్, జనవరి 30 (అఖండ భూమి న్యూస్):** పాలమూరు నగర పాలక--పురపాలక ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీకి సిద్ధమైంది. తెలంగాణలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను బరిలోకి దింపినట్లు జనసేన నాయకులు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం సుమారు 20 మంది జనసేన అభ్యర్థులు భారీ ర్యాలీతో పూల వర్షం మధ్య పవన్ కళ్యాణ్ జెండాలు, గ్లాసు గుర్తులతో ఊరేగింపుగా వచ్చి మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎలక్షన్ ఇన్‌చార్జి బొర్రా వెంకట అప్పారావు మాట్లాడుతూ---ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో ముందుకు సాగిన జోష్‌ను తెలంగాణలోనూ కొనసాగించాలన్నది పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయమని తెలిపారు. జనసేన వ్యూహం సీట్లు గెలవడమే కాకుండా, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే ప్రథమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల ద్వారా పవన్ కళ్యాణ్ ఆశయాలు, పాలమూరుపై ఆయనకున్న అనుబంధాన్ని ప్రజలకు చేరవేయాలనే దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థులు యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదాలతో విజయం సాధించి ప్రజాసేవకు అంకితమవుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి ఓటు అనే ఆయుధాన్ని పోరాడే సైనికులకు అందించాలని, పవన్ కళ్యాణ్, మెగాస్టార్ చిరంజీవి అభిమానులంతా జనసేన అభ్యర్థులను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో పవన్ కళ్యాణ్‌కు ప్రజలు పట్టం కట్టినట్లే




తెలంగాణలోనూ జనసేనను మరింత పటిష్టం చేస్తూ ముందుకు సాగుదామని నాయకులు పిలుపునిచ్చారు. నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు: గండ్ల శ్రీదేవి, గోనెల మంజుల, ఈశ్వర్‌బాయి, లక్ష్మమ్మ, తిమ్మాపురం ఆంజనేయులు, రాంబాబు, గండ్ల శివ, కిషోర్ లాల్, చెన్నారపు రవికుమార్, బండ సుదర్శన్, డి.రవీందర్, ఎస్.బాలరాజు, కనకదుర్గ, నరేష్ కుమార్, వంశీధర్ రెడ్డి, రాము, బంగ్ల శ్రీనివాసులు, గళ్ల రామరాజు, ప్రశాంత్ నాయక్ తదితరులు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే తమ కర్తవ్యమని అభ్యర్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పీఆర్ రాఘవేంద్ర, భరద్వాజ్, శివకుమార్, మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్, నడింపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహపర్వం %- 3

రమాయణం



అక్క పదో తరగతి అయిపోగానే వరంగల్‌లోని పింగళి మహిళా కళాశాలలో ఇంటర్‌లో చేరింది. నాన్న వైపుగానీ అమ్మ వైపుగానీ అప్పటికి మా కజిన్స్‌లో ఎవరూ.. పదో తరగతికి మించి చదవలేదు. మా చదువుల కోసం అమ్మా, నాన్నా.. మరీ ముఖ్యంగా అమ్మ మా బంధువుల నుంచి ఎన్నో మాటలు ఎదుర్కోవాల్సి వచ్చిందట. 'ఆడ పిల్లలకు పై చదువులెందుకు?! చదువుకున్న పిల్లలు మన మాటింటరా?! అత్తగారింట్ల అణిగి మణిగి ఉంటరా?! వయసొచ్చినాక ప్రేమలు దోమలు అనకుండ ఉంటరా?! ఏమోనమ్మా.. నేనైతె మా పిల్లకు చదువు బంజేసి ఇంటి పని, వొంట పని నేర్పిస్తున్న. మొగణికి, పిల్లలకు ఒండి పెట్టుకుంటె చాలు. అయినా, మొగోళ్లకు తెల్వకుంటె ఆడోళ్లన్న చెప్పొద్దా?! మందిండ్లల్ల ఉంచి చదివిచ్చుడు ఏంది?!' ఇలా.. నాన్న తరఫువాళ్లు రకరకాల మాటలు అన్నారని అమ్మ చెబుతుండేది. అప్పటికి ఆ కాలేజీలో హాస్టల్ వసతి లేకనో, అమ్మానాన్నలకు హాస్టల్‌లో ఉంచడం ఇష్టం లేకనో, మరెందుకనో గానీ.. అక్కను మా చిన్నాయన కూతురైన లక్ష్మి అక్కయ్య ఇంట్లో ఉంచారు. ఆ బావ ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేసేవారు. అక్కను ఉంచినందుకు కొంత డబ్బు, కొన్ని బియ్యం ఇచ్చేవారు. ఎటూ మాకు పండినవి, ఇంకేమైనా కావాలంటే తెప్పించి మరీ పంపేవారు. మమ్మల్ని మా ఊరి బడిలో చేర్చడానికి కూడా రాకుండా ఎవర్నో తోడిచ్చి పంపిన నాన్న.. అక్క కోసం మాత్రం ఆ కాలేజికి వెళ్లాడు. "వాండ్ల క్లాసుల మన పిల్లే అందరికంటె చిన్నగ ఉన్నది. ఎప్పుడు, ఎవరింట్ల ఒక్కతి ఉండలేదు. ఎట్లుంటదో ఏందో!" అని అమ్మతో అనడం విన్నాను. అప్పుడు నాన్న కళ్లల్లో నీళ్లు చూశాను. ఆ తరువాత రోజుల్లో నేనూ ఓసారి అక్కతో వాళ్ల కాలేజీ చూడటానికి వెళ్లాను. ఆ పింగళి కాలేజీ ఒక రాజభవనంలా ఉండేది. అప్పటి నిజాం రాజ్యంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన పింగళి వెంకట్రామ రెడ్డి తన తమ్ముళ్లతో కలిసి వరంగల్‌లో మహిళా విద్య కోసం 1965లో తమ స్వంత భవనాన్ని కాలేజీ కోసం ఇచ్చేశారట. అలా కాలేజీకి వాళ్ల పేరు వచ్చింది. ఇప్పుడంతా కలిసిపోయింది గానీ, హనుమకొండను ఆనుకొని ఉన్న వడ్డేపల్లి ఊరిలో ఈ కాలేజీ ఉండేది. మెయిన్ రోడ్‌కు ఉండదు కనుక.. కాలేజీకి కూడా ఆర్టీసీ వాళ్ల స్పెషల్ బస్సులు ఉండేవి. వరంగల్, హనుమకొండల్లో అప్పటికే.. అంటే 1974లోనే లోకల్ బస్సులుండేవి. హైదరాబాద్ తరువాత ఒక్క వరంగల్‌లోనే సిటీ బస్సులు ఉన్నాయని అందరూ చెప్పుకొనేవారు. అక్క వాళ్ల కాలేజీ చాలా అందంగా ఉండేది. తెల్లగా, సినిమాల్లో చూపించే రాజ ప్రాసాదంలా ఉండేది. పెద్ద పెద్ద తరగతి గదులు, పొడవాటి వరండాలు, క్యాంటీను, ఆవరణలో చెట్లు %ా% నాకైతే భలే నచ్చింది. అక్కకు అక్కడ సరోజ, విజయ, సంధ్య, ఉష.. ఇలా ఎందరో కొత్త స్నేహితులయ్యారు. స్కూల్లో అక్క ఫ్రెండ్ అయిన ఇంద్రాణి కూడా అదే కాలేజీలో చేరి మళ్లీ క్లాస్‌మేట్ అయ్యింది. ఆ తరువాత రోజుల్లో ఆ స్నేహం మరింత బలపడి, ఇంద్రాణి, సరోజ, విజయ, సంధ్య.. ఆ నలుగురు ఒక జట్టు, దేహాలు వేరైనా ప్రాణం ఒక్కటే అన్నట్టు ఉండేవారు. అది కుటుంబ స్నేహంగా మారి, గత యాభై ఏళ్లుగా ఇప్పటికీ చెక్కు చెదరకుండా నిలిచి ఉంది. వాళ్లతో నా స్నేహమూ అలాగే కొనసాగుతూ ఉంది. ఇంద్రాణితో నాకు అప్పటికే ఆరేళ్ల అనుబంధం ఉంది గనుకా.. నేనూ తనూ ఎన్నో ముచ్చట్లూ, జోకులూ చెప్పుకునేవాళ్లం గనుకా.. నేను తనను పేరుతోనే పిలిచేదాన్ని. సరోజక్క కొంచెం పెద్దరికంగా ఉండేది గనుక తనను 'అక్కా' అంటాను. వాళ్లు పక్కా ఆంధ్రావాళ్లు. వాళ్ల నాన్న రైల్వేలో ఎక్స్‌ప్రెస్ గార్డు. వాళ్లు కాజీపేటలోని రైల్వే క్వార్టర్స్‌లో ఉండేవారు. సరోజక్క ఎంతో సౌమ్యురాలు, మృదు స్వభావి. చాలా ప్రేమను పంచుతుంది. ఓసారి హనుమకొండకు వెళ్లినప్పుడు అక్కతో కలిసి సరోజక్కవాళ్ల ఇంటికి వెళ్లాను. ఆ రాత్రి అక్కడే పడుకున్నాం. బంధువులు కాకుండా ఎవరైనా కొత్త వాళ్లింట్లో ఉండటం అదే మొదలు. వాళ్ల మాటలన్నీ నాకు ఎంతో విచిత్రంగా అనిపించేవి. పుస్తకాల్లో, సినిమాల్లో వాడే భాష కాకుండా, రోజూ మన చుట్టూ వినిపించే భాష కాకుండా అదేమిటో కొత్తగా అనిపించేది. "నువ్వు అక్కడ పడుకో! సంధ్యా, రమా ఆ పెద్ద మంచం ఎక్కి పడుక్కుంటారు. వాళ్లకి దుప్పట్లూ, దిళ్లూ ఇవ్వు" అనేది వాళ్లమ్మ. మాకేమో పండుకునుడు, చద్దర్లు, మెత్తలు అనడం అలవాటు. మొదటిసారి పూర్తి ఆంధ్రా కుటుంబాన్ని చూసినందుకు ఆశ్చర్యంగా ఉండేది. వాళ్లమ్మ కొంచెం నిశ్శబ్దంగా ఉండేది గానీ.. సరోజక్క, వాళ్ల నాన్న, తమ్ముడు అందరూ ఎక్కువగా.. అంటే నాన్ స్టాప్‌గా మాట్లాడేవారు. వాళ్ల మాటలన్నీ తమాషాగా అనిపించేవి. సరోజక్క వాళ్ల నాన్న చాలా ఆప్యాయంగా ఉండేవాడు. ఆ తరువాత ఎన్నో ఏళ్లపాటు వాళ్లింటికి చాలాసార్లు వెళ్లామంటే.. ఆ ప్రేమ, ఆప్యాయతలే కారణం. అయితే, నాకో విషయం చాలా ఆశ్చర్యం కలిగించేది. సరోజక్క వాళ్ల నాన్న.. "రాజీ.. కాఫీ ఇవ్వు. రాజీ.. మంచి నీళ్లివ్వు. రాజీ.. వేడి నీళ్లు పెట్టు. రాజీ.. నా దువ్వెనెక్కడ?!" అంటూ, ప్రతి దానికీ భార్యని పిలుస్తుండేవాడు. ఆవిడ ఎక్కడ ఉన్నా, ఏం చేస్తున్నా.. "వస్తున్నానండీ.. తెస్తున్నానండీ.." అంటూ ఎంతో భయభక్తులతో , వినయంగా చేస్తున్న పని వదిలేసి ఆయన్ని అటెండ్ అయ్యేది. ఇలా ఎప్పుడూ చూడని నాకు వింతగా ఉండటమే కాదు.. కొన్ని పనులు ఆయన చేసుకోవచ్చుగా అనిపించేది. అయితే సరోజక్క వాళ్ల తమ్ముడు రాజు మాత్రం వాళ్లమ్మకు పనుల్లో సహాయం చేయడం నాకు నచ్చేది. అతను కూడా జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతుండేవాడు. పాటలు పాడుతుండేవాడు. తరువాతి రోజుల్లో వరంగల్ ఆర్ఈసీ (ఇప్పుడు ఎన్ఐటీ)లో ఇంజినీరింగ్ చేసి, ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఎంటెక్ చేసి.. ఆ తరువాత అమెరికా వెళ్లాడు. మేము అందరిలా రాజును ముందు జాగ్రత్తగా 'రాజన్నయ్యా!' అనకుండా.. 'రాజూ' అనే పిలిచేవాళ్లం. అతను కూడా మా అందరితో సరదాగా ఉండేవాడు. ఇక సరోజక్క వయసులో నాలుగైదేళ్లు పెద్దది గానీ, ఎంతో పెద్దదానిలా "ఏం కావాలమ్మా?! ఏం తింటావు?" అంటూ అడుగుతుండేది. బాగా గారాబం చేసేది. తను ఆ కాలనీలోనే కాకుండా ఫ్రెండ్స్‌కీ, తెలిసినవాళ్లకీ తోచినంత సహాయం చేస్తూ, తనకు ఇబ్బంది అయినా పైకి చెప్పకుండా ఉండేది. అందుకే.. సరోజక్కకు మేము 'మదర్ థెరిస్సా' అని నిక్‌నేమ్ పెట్టాం. ఆమె ఇప్పటికీ అలాగే ఉంటున్నది కూడా.

## బుర్లమ్మ ర్లమ్మ డొంకలో కర్టన్ చర్చి తనిఖీ కార్యక్రమం

డిఎస్పి శ్రీనివాసరావు.

ఎస్ ఐ టి అనిల్ కుమార్.



(రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు.చెరుకుపల్లి, జనవరి 30,) మండల పరిధిలోని చెరుకుపల్లి గుల్లపల్లి లో ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించినా..చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా అటువంటి వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని బాపట్ల డిఎస్పి ఏ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని గుల్లపల్లి బూర్లమ్మ డొంకలో కార్డన్ సెర్చ్ తనిఖీ కార్యక్రమాన్ని సిబ్బందితో కలిసి ఆయన నిర్వహించారు. చుండూరు , రేపల్లె సిఐలు, ఆరుగురు ఎస్ఐలు, 55 మంది సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేని 29 మోటార్ సైకిళ్లు ను ఆయన స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా డ్రగ్స్ కార్యక్రమాలు గాని అనుమతి లేకుండా ఆయుధాలు కలిగి ఉండటం గాని చేస్తే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా గుర్తు తెలియని వ్యక్తులు స్థానికంగా ఎవరన్నా ఉంటుందా అని ఆయన సిబ్బందితో తనిఖీలు చేయించారు. భారతీయ చట్టాలు, పౌరులుగా పాటించవలసిన ప్రాదేశిక సూత్రాలను ఆయన స్థానికులకు సిబ్బందితో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చెరుకుపల్లి ఎస్సై టి అనిల్ కుమార్, నిజాంపట్నం, సోడాయపాలెం, నగరం, రేపల్లె ,వేమూరు, పోలీస్ స్టేషన్ల అధికారులు ఆయా పోలీస్ స్టేషన్లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్టు వ్యాధుల నిర్మూలన దినోత్సవం

డాక్టర్ జుబేధ






**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, జనవరి 30,):** మండల పరిధిలోని కావూరు గ్రామంలోకుష్టువ్యాధి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారిని జుబేదా అన్నారు. శుక్రవారం జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా కావూరు , కనగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కుష్టువ్యాధి ఎటువంటి హానికరమైన, ప్రమాదకరమైన వ్యాధి కాదని కేవలం అవగాహన ద్వారా దీనిని సాధ్యమైనంత త్వరగా నిర్మూలించవచ్చునని ఆమె తెలిపారు. మైక్రో బాక్టీరియం లెప్రే అనే చిన్నపాటి వైరస్ కారణంగా ఇది ఇతరులకు వ్యాప్తి చెందుతుందని దీనిని సకాలంలో గుర్తించి తగిన చికిత్స పొందడం ద్వారా పూర్తిగా నిర్మూలించవచ్చునని మరోవైద్యాధికారి సమద్ అన్నారు. దీనిపై గ్రామాల్లోని సిబ్బంది నేటి నుండి జనవరి 13వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రజలందరూ ఈ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని వారు తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఓ వాణిశ్రీ, హెచ్ ఎస్ శ్రీనివాసరావు, హెచ్.పీ రాజకుమారి, హెచ్ ఇ అరుణకుమారి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా గుల్లపల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఈఓపిఆర్డి శ్రీనివాసన్, పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు, ఏఎన్ఎంలు సిహెచ్ పి భవాని , ప్రేమ కుమారి, ఎం ఎల్ హెచ్ పి , సిబ్బంది ,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# బీజేపీకి దారి చూపుతున్న రేవంత్





సువిశాల భారతదేశంలో తెలంగాణ ఒక రాష్ట్రం మాత్రమే. కానీ, దేశాన్ని పాలిస్తున్న ప్రధాని మోదీకి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ దారి చూపుతున్నారు. ఇబ్బంది వచ్చినప్పుడల్లా ఆదుకుంటున్నారు. ఇదేదో వ్యంగ్యంగా చెప్తున్న మాట కాదు, ఇప్పటివరకు దేశంలో జరిగిన వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో ఇబ్బందుల్లో ఉన్న బీజేపీని రేవంతే ఆదుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రెండు ప్రధాన రాష్ట్రాలు కర్ణాటక, తెలంగాణ ప్రభుత్వాల పనితీరు దేశవ్యాప్తంగా బీజేపీకి ప్రచారానికి ఉపయోగపడుతున్నది. ఇంకా చెప్పాలంటే, తెలంగాణ ఇంకాస్త ఎక్కువగానే ఉపయోగపడుతున్నది. తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పాటు 'టీఎస్'ను 'టీజీ'గా మార్చడం, తెలంగాణ తల్లి విగ్రహ మార్పు, తెలంగాణ అస్తిత్వ గుర్తులను చెరిపివేయడం లాంటి చర్యలను దేశవ్యాప్తంగా బీజేపీ బాగానే వాడుకుంటున్నది. ఇప్పటికే ఢిల్లీలోని వీధుల పేర్లను బీజేపీ మార్చేసింది. రాజ్యాంగాన్ని కూడా బీజేపీ మారుస్తుందని కాంగ్రెస్ విమర్శిస్తున్నది. జాతీయ పతాకం.. మూడు రంగుల కాంగ్రెస్ జెండాను పోలి ఉందని, దాన్ని మార్చాలని కాంగ్రెసేతర పక్షాలు గతంలో డిమాండ్ చేశాయి. ఇప్పుడు కూడా మోదీ సర్కార్‌పై ఈగ వాలకుండా ఉండేలా రేవంత్ రెడ్డి చర్యలు కనిపిస్తున్నాయి. తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిలా మార్చిన హస్తం పార్టీ బీజేపీ చేపట్టే మార్పులను ఏమని ప్రశ్నించగలదు? హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రధానంగా తెలంగాణలోని రేవంత్ పాలన గురించే మోదీ ప్రచారం చేశారు. హర్యానాలో ఎగ్జిట్ పోల్స్‌లోనే కాదు, చివరికి ఓట్ల లెక్కింపు ప్రారంభంలో సైతం కాంగ్రెస్ గెలుస్తుందనే అనిపించింది. తీరా బీజేపీ ఘన విజయం సాధించింది. మహారాష్ట్రలోనూ కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తుందని మొదటినుంచీ వినిపించగా.. బీజేపీ కూటమి ఏకపక్షంగా విజయం సాధించింది. ప్రత్యేకించి, కర్ణాటక, తెలంగాణల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాల పాలన మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను బాగా ఇబ్బంది పెట్టింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మీడియా సమక్షంలో వెల్లడించారు. 'మేమేమో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయని ప్రచారం చేస్తుంటే, మీరేమో ఉచిత బస్సు పథకం అమలు చేయలేకపోతున్నాం, సమీక్షిస్తాం అని చెప్తున్నారు. ఇదేం పద్ధతి' అని సొంత పార్టీ పాలకులను బహిరంగంగా నిలదీశారు. మోదీ కూడా సరిగ్గా ఇదే పని చేశారు. మహారాష్ట్రలో ప్రతి సమావేశంలోనూ కర్ణాటక, తెలంగాణ సర్కార్ల వైఫల్యాలను ఎత్తిచూపారు. ప్రత్యేకించి, ఆరు గ్యారెంటీలంటూ తెలంగాణలో అధికారంలోకి వచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విస్తృతంగా ప్రచారం చేశారు. ఒక దశలో మహారాష్ట్ర ఎన్నికలు కాస్త తెలంగాణ ఎన్నికలు అనుకునేట్టుగా మారిపోయాయి. ముఖ్యమంత్రి రేవంత్‌తో పాటు మంత్రులు మహారాష్ట్రలో బైఠాయించి ప్రచారం చేశారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని కోట్ల రూపాయల తెలంగాణ సొమ్మును వెచ్చించి మహారాష్ట్ర పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. అయితే, ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు మినహా ఏదీ అమలుకు నోచుకోలేదని, మహిళలకు నెలకు రూ.2500, పింఛన్ 4 వేలకు పెంపు, రైతుబంధు తదితర హామీలు అమలు కాలేదని బీజేపీ ప్రచారం చేసింది. ఆ ప్రచారం బాగానే ప్రభావం చూపింది. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం. ప్రతిపక్షాలకు ఏమైనా మాట్లాడే అవకాశం ఉంటుంది. కానీ, అధికార పక్షానికి మాత్రం తాము ఇచ్చిన హామీలను నెరవేర్చడం తప్ప విపక్షంపై విమర్శలు చేసే అవకాశం ఉండదు. విమర్శలు చేసినా దాని ప్రభావం తక్కువే. కేంద్రంలో బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉన్నది. నిజానికి, విపక్షాలు చేసే విమర్శలకు సమాధానం చెప్పాల్సిన స్థానంలో బీజేపీ ఉంది. అంతే తప్ప తాను విమర్శించే పరిస్థితిలో లేదు. కానీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో వైఫల్యాలను, అమలుకు నోచుకోని హామీలను బీజేపీ అన్ని రాష్ట్రాల్లో ప్రచారం చేస్తున్నది. మహాత్మాగాంధీ స్థానంలోనే సర్దార్ పటేల్‌ను నిలిపిన బీజేపీకి కాంగ్రెస్ గుర్తులను చెరిపేసి కొత్త గుర్తులను తెరపైకి తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదు. ఏమై నా ఇబ్బందులు, విమర్శలు వస్తే తెలంగాణలో కాంగ్రెస్ మార్చిన గుర్తులు బీజేపీకి ఉపయోగపడతాయి. కేసీఆర్‌పై తీవ్రమైన వ్యతిరేకతతో కాంగ్రెస్ పేర్ల మార్పు కార్యక్రమాన్ని ముందటేసుకున్నది. అంతేతప్ప ఈ మార్పుల వల్ల తెలంగాణకు ఒరిగేదేమిటో ఎవరికీ తెలియదు. తనకు ధైర్యం, భవిష్యత్తుపై ఆశ ఉండాలని దేవుడిని అత్యంత బలవంతుడైన రూపంలో మనిషి రూపొందించుకున్నాడు. అందుకే, తనకు లేనటువంటి బంగారు కిరీటాలు, నాలుగు చేతులను దేవుళ్లకు ఉన్నట్టు భావించాడు. శక్తివంతుడైన దేవుడు తనను కాపాడుతాడనేది మనిషి నమ్మకం. అదే విధంగా భరతమాతను, తెలుగుతల్లిని వివిధ రాష్ట్రాలవాళ్లు తమ మాతలను రూపొందించుకున్నారు. కాంగ్రెస్ వాదన, కాంగ్రెస్ అనుకూల కవుల వాదన ప్రకారం సగటు పేద మహిళలా తెలంగాణ మాత విగ్రహం ఉండాలనుకుంటే.. భారతమాత కూడా పేద మాతగానే ఉండాలి కదా? వాస్తవానికి, భారతమాత కిరీటం, బంగారు ఆభరణాలతోనే ఉంది కదా? ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దేశంలోని 80 శాతం మంది ఇంకా దారిద్ర్యరేఖకు దిగువనే ఉన్నారు. 80 కోట్ల కుటుంబాలకు ఇప్పటికీ కేంద్రం సబ్సిడీ బియ్యం ఇస్తున్నది. కాంగ్రెస్ వాదన ప్రకారం ఇప్పుడున్న భరతమాత స్థానంలో నిరుపేద మహిళను భరతమాతగా ఎంపిక చేసుకోవాలేమో! రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు ఇంకా నాలుగేండ్లు మిగిలి ఉన్నాయి. మహిళలందరినీ కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెప్తున్నారు. ఇప్పుడు మామూలుగా ఉన్న తెలంగాణ తల్లి కొత్త విగ్రహం స్థానంలో నాలుగేండ్ల తర్వాత కోటీశ్వరురాలైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెస్తారా? ఏటా జీడీపీ లెక్కలు వస్తాయి. ఆ లెక్కలను బట్టి తెలంగాణ తల్లి రూపానికి మార్పులు చేస్తారేమో? కొందరు కవులకు కోటి రూపాయలు, హైదరాబాద్‌లో 300 గజాల భూమి నజరానాగా ప్రకటించారు. అయితే, 'ఒకవైపు సాంస్కృతిక విధ్వంసానికి పాల్పడుతూ మరోవైపు నజరానాలా?' అని ప్రముఖ కవి నందిని సిధారెడ్డి ఆ పురస్కారాన్ని తిరస్కరించారు. మరో కవి సుద్దాల అశోక్ తేజ మాత్రం కొత్త విగ్రహంలో తన తల్లి రూపం కనిపించిందని మురిసిపోయారు. ఈ నేపథ్యంలో 'తెలంగాణ ఉద్యమంలో అశోక్ తేజ ఎక్కడ?' అని కొందరు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న రోజుల్లో చంద్రబాబు నివాసంలో సుద్దాల చాలాసార్లు కనిపించారు. టీడీపీ ప్రచారానికి పాటలు రాశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా 'తలుపులు మూసి రాష్ట్రాన్ని విభజిస్తారా?' అని టీడీపీ కోసం ఆయన పాటలు రాశారు. పాటలు రాయడం ఆయన వృత్తి. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వ చర్య తెలంగాణ కవుల మధ్య చిచ్చుపెట్టినట్టు అయింది. నజరానాల వల్ల ప్రభుత్వం ఆశించిన ప్రయోజనం కన్నా వ్యతిరేక ప్రభావమే ఎక్కువ కలుగుతుంది. అక్బర్ రోడ్ వంటి పేర్ల మార్పుతో బీజేపీ ఏ ప్రయోజనమైతే ఆశించిందో అది ఆ పార్టీకి దక్కింది. పేర్ల మార్పుపై కాంగ్రెస్ ఎంత వ్యతిరేకిస్తే బీజేపీకి అంత లాభం అది ఫలితాల్లో కనిపించింది కూడా. కానీ, తెలంగాణలో కాంగ్రెస్ చేస్తున్న ఈ పేర్ల మార్పుతో రేవంత్ రెడ్డి ఇగో సంతృప్తి పడవచ్చు. అంతిమంగా కాంగ్రెస్‌కే నష్టదాయకం. పైగా ఈ అంశం దేశవ్యాప్తంగా అన్ని చిహ్నాల మార్పునకు బీజేపీకి ఉపయోగపడుతుంది. కాంగ్రెస్ వాదన, కాంగ్రెస్ అనుకూల కవుల వాదన ప్రకారం సగటు పేద మహిళలా తెలంగాణ మాత విగ్రహం ఉండాలనుకుంటే.. భరతమాత కూడా పేద మాతగానే ఉండాలి కదా? వాస్తవానికి, భారతమాత కిరీటం, బంగారు ఆభరణాలతోనే ఉంది కదా? ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దేశంలోని 80 శాతం మంది ఇంకా దారిద్ర్యరేఖకు దిగువనే ఉన్నారు. 80 కోట్ల కుటుంబాలకు ఇప్పటికీ కేంద్రం సబ్సిడీ బియ్యం ఇస్తున్నది. కాంగ్రెస్ వాదన ప్రకారం ఇప్పుడున్న భరతమాత స్థానంలో నిరుపేద మహిళను భరతమాతగా ఎంపిక చేసుకోవాలేమో!


# ఎనిమిది సెకండ్లూ మనసు నిలవడం లేదు






తరాలు మారేకొద్దీ మనుషుల ఆలోచనా సరళిలో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఏ కాలంలో అయినా లోకం పోకడే మనిషి మనుగడను ప్రభావితం చేస్తుంటుంది. సినిమాలు, నవలలు ఆ తరంపై మంచి-చెడు ప్రభావాలు చూపించాయి. ఈ తరానికి వచ్చే సరికి సోషల్ మీడియా ఉచ్చు బిగుసుకుంది. ఈ డిజిటల్ వలయాన్ని ఛేదించి జయకేతనం ఎగురవేస్తున్న విజేతలూ ఉన్నారు. 'నెట్'లో చిక్కుకొని బయటికి రాలేకపోతున్న వాళ్లూ ఉన్నారు. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న నయా జమానా ఆలోచనా విధానం ఎలా ఉందంటే.. నేటి యువత రోజులో కనీసం ఆరేడు గంటలు సోషల్ మీడియాకు అంకితమవుతుంది. ఇన్నేసి గంటలు సెల్‌తో కాలక్షేపం చేయడం వల్ల వాళ్లకు ఒనగూరేదేమిటి? అన్నది అంతుచిక్కని ప్రశ్న. వందలో పాతిక మంది ప్రయోజనం పొందితే! ముప్పాతిక మంది ఒత్తిడికి గురవుతున్నారని అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. మల్టీటాస్కింగ్ ఈ జనరేషన్ విజయ సూత్రంగా చెబుతున్నది. అరుదైన ఈ కళను వాళ్ల ప్రయోజనానికి ఉపయోగించుకుంటున్నారు అంటే మనం పప్పులో కాలేసినట్టే! ఈతరం ఎంత తెలివి మీరిందంటే.. వారి తెలివితేటలను వీలైనంత ప్రతికూలంగా ఉపయోగిస్తుండటమే బాధాకరం. ఒకే బ్రౌజింగ్‌లో ఐదేసి ట్యాబ్‌లు ఓపెన్ చేసి.. తీరికలేకుండా వాటితో కాలక్షేపం చేస్తున్నారంటే.. వీళ్ల మల్టీటాస్కింగ్ ఎటు దారితీసేదో అర్థం చేసుకోవచ్చు. చదువుల్లో నేటి పిల్లలు వాళ్ల పెద్దల కన్నా ముందుంటున్నారు. ఆలోచనలను పక్కదారి పట్టించే అంశాలు చుట్టూ ఎన్ని ఉన్నా.. చదువుల్లో మాత్రం కాస్త పద్ధతిగానే ఉంటున్నారని సర్వే సారాంశం. అయితే, చదివేస్తే ఉన్నమతి పోయిందన్న నానుడి వీళ్లకు బాగా నప్పుతుందని కూడా సర్వేకారులు అభిప్రాయపడుతున్నారు. మార్కులు కొల్లగొట్టడంలో, ర్యాంకులు సాధించడంలో ముందుంటున్న జెన్ జీ.. తాము చదివిన అంశాలపై లోతైన అవగాహన కలిగి ఉండటం లేదట. క్యాంపస్ దాటొచ్చాక పట్టాలు చేతపట్టి ఉద్యోగాన్వేషణ చేయడం ఈతరానికి అస్సలు నచ్చని అంశాల్లో ఒకటి. కాలేజీ రోజుల నుంచే వాళ్లు స్వయం ప్రతిపత్తి కోరుకుంటున్నారు. అందుకు తగ్గట్టు రకరకాల స్టార్టప్ ఐడియాలు తమ అమ్ములపొదిలో భద్రపరుచుకుంటున్నారు. ఇలా ఆలోచించేవాళ్లు దాదాపు 72శాతం వరకూ ఉంటున్నారట. తమ స్టార్టప్‌ను స్టార్ట్ చేయడానికి అవసరమైన మూలధనం సమకూర్చుకోవడానికి కొందరు ఉద్యోగాలు చేస్తున్నారు. వాళ్ల ఐడియాను అమలు చేయడానికి సరైన ఇన్వెస్టర్ దొరికే వరకే కొలువులో కుదురుగా ఉంటున్నవారు మరికొందరు. మొత్తంగా ఉద్యోగం జీవిత లక్ష్యం కాదన్న భావనలోనే చాలామంది ఉంటున్నారు. నేటి యంగ్ తరంగ్‌లు సోషల్ మీడియాపై చూపిస్తున్న ఆసక్తి ఇతర అంశాల్లో కనబర్చడం లేదని సర్వేకారులు చెబుతున్నారు. సామాజిక మాధ్యమాలు మినహా మరే ఇతర విషయంపైనా గరిష్ఠంగా ఎనిమిది సెకండ్ల కన్నా ఎక్కువ సేపు దృష్టి నిలపడం లేదట. ఆర్థిక విషయాల్లోనూ నేటి తరం కాస్త ఏమరుపాటుగా వ్యవహరిస్తున్నది. సంపాదన మార్గాలను అన్వేషించకముందే.. ఖర్చు చేసే దారులు కనిపెడుతున్నారట. అయితే, సంపాదనలో ఉన్నవాళ్లు మాత్రం దానిని జాగ్రత్త చేయడంలో బుద్ధిగా వ్యవహరిస్తున్నారట. ఈతరం మొహమాటాలకు తావు ఇవ్వడం లేదు. పదిమందితో కలవడం మంచిదనే భావన చాలామందిలో ఉంది. అయితే, చాలా పరిచయాలు డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగానే పురుడుపోసుకున్నవే కావడం విశేషం. ఎదుటివారిని బుట్టలో వేసుకునేందుకు తమకు లేని తెలివితేటలను ప్రదర్శించడానికి కూడా వీళ్లు వెనుకాడటం లేదట.

## పుట్ట గొడుగులు.. పుట్టెడు మేలు



శీతాకాలంలో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలకు పుట్టగొడుగులు చెక్ పెడతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు గుండె, జీర్ణ సమస్యలు, మధుమేహం వంటి దీర్ఘకాలిక సమస్యల నుంచి పుట్టగొడుగులు కాపాడతాయి. ఈ చలికాలం పుట్టగొడుగులతో రకరకాల పదార్థాలు చేసుకొని, ఆరగించినట్లయితే.. రుచితోపాటు ఆరోగ్యాన్నీ పొందొచ్చు. పుట్టగొడుగుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, బీటా %-% గ్లూకాన్ వంటి పోషకాలు ఎక్కువ. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. చలికాలంలో ఎదురయ్యే ఇన్‌ఫెక్షన్ల నుంచి పోరాడే శక్తినిస్తాయి. ఇందులో ఉండే సెలీనియం లాంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు.. శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ను తగ్గిస్తాయి. వీటిల్లో కేలరీలు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటాయి. ఫలితంగా, గుండె జబ్బుల నివారణలో కీలకంగా పనిచేస్తాయి. మానసిక ఒత్తిడి, కీళ్ల నొప్పులు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక సమస్యల నుంచి పుట్టగొడుగులు గట్టెక్కిస్తాయి. పుట్టగొడుగుల్లో లభించే పాలీశాకరైడ్స్.. శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయని వివిధ పరిశోధనల్లో వెల్లడైంది. ముఖ్యంగా.. రొమ్ము క్యాన్సర్, ప్రొస్టేట్, పెద్దపేగు క్యాన్సర్ నుంచి కాపాడటంలో పుట్టగొడుగులు ముందుంటాయి. సోడియం తక్కువగా ఉండటంతో కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించడంలోనూ ముందుంటాయి. బరువు తగ్గించేందుకు, జీర్ణ సమస్యల నుంచి బయట పడేందుకూ పుట్టగొడుగులు సాయపడుతాయి. పేగుల ఆరోగ్యాన్ని కాపాడి.. జీర్ణ సమస్యల నుంచి విముక్తికల్పిస్తాయి. మష్రూమ్స్‌లో రిబోఫ్లావిన్, నియాసిన్, పాంటోథినిక్ యాసిడ్‌లు, విటమిన్లూ.. ఎక్కువే! ఇవి జీవక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకంగా వ్యవహరిస్తాయి.

## ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అమెజాన్ భారీ విరాళం



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన అమెరికాకు 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి భారీగా విరాళాలు అందుతున్నాయి. ఇప్పటికే మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్.. ట్రంప్‌కు 1 మిలియన్ డాలర్లు అంటే రూ.8.3 కోట్లు విరాళంగా ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలోకి ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ వచ్చి చేరింది. ట్రంప్ ప్రమాణ స్వీకార నిధికి అమెజాన్ 1 మిలియన్ డాలర్లు విరాళం ఇచ్చేందుకు సిద్ధమైంది. అంతేకాదు కంపెనీ తన ప్రైమ్ వీడియో సర్వీస్ లో కార్యక్రమాన్ని కూడా ప్రసారం చేయనున్నట్లు అమెజాన్ ప్రతినిధి గురువారం తెలిపారు. ఇందుకోసం అమెజాన్ మరో 1 మిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే వారం అమెజాన్ వ్యవస్థాపకులు జెఫ్ బెజోస్ ట్రంప్‌తో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.